ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 344 పేజీలు: 10+4 వెల: 6.50

అంతరిక్షంలో చైనా 'త్రీగోర్జెస్' డ్యామ్! 5లో

ఇండియా కూటమి తాత్కాలికం కాదు..శాశ్వతం: ఫరూక్



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

## మృతుల కుటుంబాలకు నేడు పరిహారం అందజేత

### నివేదిక అందితే బాధ్యులపై కఠిన చర్యలు

### క్షమాపణ చెప్పినంతమాత్రాన ప్రాణాలు తిరిగిరావు

### అత్యవసర సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనంకోసం వచ్చి తిరుపతిలో మొన్న జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా >>2

# అమరావతికి సాటిలేదు..

## రూ.50వేల కోట్లతో అభివృద్ధి పనులు

### ఇది స్వయం ఆధారిత ప్రాజెక్టు

### టిడిఆర్ బాండ్ల దోషుల్ని వదలం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి 10 ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పునర్ఘాటించారు. ఆ నగరంతోపాటు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్తులో పట్టణాభివృద్ధి జరిగి మన నగరాలు కూడా అగ్రస్థానంలో ఉండాలి. అనధికారిక నిర్మాణాలు చేపట్టవద్దు. ఇసుకను ఉచితంగా ఇస్తాం. ఎక్కడా ఇసుక అక్రమ రవాణాను అనుమతించం. దీనిపై ఇప్పటికే కలెక్టర్ల, ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చాం. అధికారులు తప్పు చేసినా క్షమించను. అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వ్యవసాయం, పర్యాటకం ఊపందుకోవాలి రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, వ్యవసాయం లాభసాటి కావాలి, పర్యాటకం ఊపందుకోవాలి, సంపద పెరగాలి.. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. శుక్రవారం ఒక స్థిరాస్థి సంస్థ ప్రదర్శనను ఆయన లాంఛనంగా ప్రారంభించి,మాట్లాడారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు నిర్మాణ రంగంపై ఆధారపడ్డాయి. గత ఐదేళ్ల ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కార్మికులకు సరైన ఉపాధి ఉండేది కాదు. మా ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టాం. ఇసుక కొరత లేకుండా చేశాం. ఎవరైనా ఇసుక లభ్యం కాకపోతే.. గట్టిగా అడిగే హక్కు ఈ ప్రభు త్వం ఇచ్చింది. రియల్ఎస్టేట్ రంగం వాటా జీడీపీలో 7.3 శాతం ఉంది. 2047కు 20 శాతం పెరిగి, 5.8 ట్రిలియన్ డ్రాలర్లు ఆర్జి స్తుంది. అన్ని రంగాలు అభివృద్ధి చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. నాగరిక సమాజంలో నిర్మాణం అనేది నిత్యం జరుగు తూనే ఉంటుంది. అమరావతి అభివృద్ధి జరిగి ఉంటే ఈ ప్రాంతం మరింత నిలదొక్కుకుని ఉండేది. కానీ ఐదేళ్ల నిర్వీర్యం చేసి రాష్ట్రంలో నిర్మాణాన్ని నిలదొక్కకోకుండా చేశారు. కూల్చివేతలతో భయభ్రాంతులకు గురిచేయడంతో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది. నిర్మాణ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చాం. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా భూ సమస్యలు వస్తున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రికార్డులు తారుమారు చేసి భూకబ్జాలకు పాల్పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ తెచ్చి ఇష్టానుసారంగా చేయాలని చూశారు.అందుకే అధికారంలోకి వచ్చాక రద్దుచేసి, యాంటీ >>2

## సంక్రాంతికి 1370 ప్రత్యేక బస్సులు

### రద్దీకి అనుగుణంగా బస్సులు పెంచుతాం: ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు

**సచివాలయం, జనవరి 10, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సమయంలో బస్టాండ్‌లో వేచి ఉండే చివరి ప్రయాణికుడిని సైతం సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఏపిఎస్ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అధికారులకు సూచించారు. సంక్రాంతి పండుగని పురస్కరించుకుని ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై విజయవాడ జోన్ ఉన్నతాధికారులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికీ సంతోషాన్ని నింపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి స్వంత ఊర్లకు చేరుకునే ప్రయాణికులకి ఏ విధమైన ఆటంకం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. హైదరాబాదులో ఉండి సంక్రాంతి రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అపరేషన్స్) అప్పలరాజుతో ఫోనులో మాట్లాడి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైవర్లు హైదరాబాద్ నుండి వచ్చే, వెళ్లే దారిలో రోడ్డు డివైడింగ్‌ను గమనించి జాగ్రత్తగా బస్సులను నడపాలన్నారు. ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. సంక్రాంతి రద్దీనీ దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా సిబ్బంది, అధికారులు బస్టాండ్‌లో ప్రత్యేక విధులకి హాజరై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ప్రయాణికుల కోసం కల్పించిన ముందస్తు రిజర్వేషన్ స్థితిని, పరిస్థితిని ఎప్పటికప్పుడూ పరిశీలన చేసుకంటూ, అవసరమైతే బస్సుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విజయవాడ, ఇతర ప్రధాన ముఖ్య బస్ స్టేషన్లలో ప్రయాణికుల రద్దీని తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు. చివరి ప్రయాణికుడిని సైతం వదలకుండా వారి గమ్యస్థానం చేర్చేలా కృషి చేయాలన్నారు. బస్ స్టేషన్ పరిధిలో ఏ ఇతర ప్రవేటు వాహనాలు నిలపకుండా తగినచర్యలు తీసుకోవాలని అధికారులకు >>2



## ఈ నెలలోనే పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం

**విజయవాడ జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టులో భాగంగా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి కసరత్తు ముమ్మరం చేసింది.ఈ డయాఫ్రం వాల్ ఏ తరహా కాంక్రీటు సమ్మేళనాన్ని వినియోగించాలన్న అంశంపై స్వదేశీ విదేశీ నిపుణులతో పాటు వివిధ పరిశోధన సంస్థల ప్రతినిధుల మధ్య లోతైన చర్చ జరిగింది. ఆఫ్రి డిజైన్ కన్సల్టెన్సీ తిరుపతి ఐఐటీ విదేశీ నిపుణులు టీ-16 సమ్మె ళనాన్ని ప్రతిపాదించగా, >>2

## వైద్య సేవలలోకి మరో 8వేలమంది

### ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్



ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి 10,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య సేవరంగంలో పలు కేటగిరీల్లో 7 నుంచి 8 వేల సిబ్బంది నియామకానికి అవకాశాలు ఉన్నట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు,ప్రజారోగ్య పరిరక్షణ కోసం రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాల నిర్వహణ తీరు, వైద్య సిబ్బంది కొరత, సిబ్బంది దృక్పధం, జవాబు దారీతనం విషయాలకు సంబంధించి >>2

## భోగాపురం భూములపై మంత్రుల కమిటీ

**విజయవాడ,జనవరి10.ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు అదనంగా 500 ఎకరాల భూమి కేటాయించాలన్న ప్రతిపాదనపై మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనాశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుకుని ఉన్న 500 ఎకరాల భూమిని అప్పగించాలంటూ జీవీఐఏఎల్ ప్రతిపాదన ఇచ్చారు. అంతర్జాతీయ విమానాశ్రయం పక్కనే సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం ఈ భూమి అవసరం అని జీవీఐఏఎల్ పేర్కొంది. స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా ఉత్తరాంధ్రలో సామాజిక, ఆర్థిక అభివృద్ధి అంశాలను అధ్యయనం చేయాల్సిందిగా మంత్రుల కమిటీకి ప్రభుత్వం సూచించింది.

ఏవియేషన్ రంగంలో హైటెక్ ఉత్పత్తి, అనుబంధ సేవలు, ఏవియేషన్ హబ్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలనూ అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జీఎంఆర్ విశాఖ గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు భూ కేటాయింపు తర్వాత భూమి అభివృద్ధికి సంబంధించి ఆదాయం వచ్చేలా వివిధ అంశాలను పరిశీలించాలని జీఓఎంకు సూచించారు.వీలైనంత త్వరలో అధ్యయనానికి సంబంధించిన నివేదిక సమర్పించాలని మంత్రుల కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. కాగా భోగాపురంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి 2203 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.

ఆ ప్రాంతంలో 2703 ఎకరాల భూమిని కేటాయించాలంటూ జీవీఐఏఎల్ ప్రతిపాదన సమర్పించింది. అదనపు 500 ఎకరాల భూ కేటాయింపునకు సంబంధించి అధ్యయనానికి మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారు. కాగా భోగాపురంలో విమానాశ్రయ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. తొలిదశలో భాగంగా ఎయిర్ స్పేస్, ఎడ్యుకేషన్ జోన్, ఎయిర్ సిటీ, ఇండస్ట్రియల్ జోన్, విడి భాగాల తయారీ పరిశ్రమలు, హెల్త్‌కేర్ జోన్, ఆరోగ్య, ఆతిథ్య రంగాల అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నారు. ప్రతి సంవత్సరం 6.8 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించే లక్ష్యంగా ఎయిర్ పోర్టును తీర్చిదిద్దుతున్నారు. దీనిని అంచెలంచెలుగా 40 లక్షలకు పెంచున్నారు.

# పాడి రైతు అభివృద్ధే ధ్యేయం

### కుమారపురంలో గోకులం ప్రారంభించిన డి.సిఎం పవన్, రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలు ఆరంభం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాడి రైతు అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నిర్మించిన12,500 గోకులాలను పిఠాపురం మండలం కుమార పురంలో శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆ గ్రామంలో యాతం నాగేశ్వరరావు రైతు రూ 1.85 లక్షలతో నిర్మించిన మినీ గోకులాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం 4 గోవులను అందజేశారు. గోమాతను పూజించి, పశుగ్రాసానందించారు. అతి తక్కువ సమయంలో గోకులం నిర్మాణం చేపట్టడం పై అధికారులను ప్రశంసించారు. గోకులంలో అందించే మౌలిక వసతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను ఆయన పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజవర్గ పరిధిలో ఇప్పటివరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆయన పరిశీలించారు.



శుక్రవారం గోకులం ప్రారంభించి గోవుకు మేతను అందిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పౌర సరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజవర్గ జనసేన, టిడిపి, బిజెపి ఇన్చార్జులు మర్రెడ్డి శ్రీనివాస్, ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, కృష్ణంరాజు, జిల్లా ఉన్నతాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి రైతు యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ. 1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు.

మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు. ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాల నిర్మాణం పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా కుమారపురం మినీ గోకులాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్ గోమాతను పూజించి, పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.

# తిరుమలలో 'వైకుంఠ'శోభ

### శ్రీవారిని దర్శించిన పలువురు ప్రముఖులు, ఆగమోక్తంగా తెరచుకున్న వైకంఠద్వారాలు



శుక్రవారం తిరుమల ఆలయం ముందు బ్రహ్మముహూర్తంలో భక్తులు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సందర్భంగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు శుక్రవారం వేకువజామున 1.30గంటలకు తెరచుకున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన శ్రీవారి ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున 2గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరిచారు. ప్రత్యేక పూజలు చేసి ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ చేసిన అర్చకులు తెల్లవారుజామున 3.45గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, కుటుంబసభ్యులు, బోర్డు సభ్యులు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో బాటు ప్రముఖులు వారివారి కుటుంబాలతో కలసి వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ముందుగా నిర్ణయించిన సమయం కంటే 45నిమిషాలు ముందే విఐపిలకు హారతి లేని లఘుదర్శనం కల్పించారు. ప్రముఖులందరూ ఎంతో భక్తిభావంతో పవిత్రంగా వైకుంఠ ద్వారంలో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. వీరందరికీ టిటిడి అధికారులు ఆలయ అధికారులు ఆలయ సంప్రదాయం మేరకు దర్శనాలు చేయించారు. ముక్తి మార్గమైన వైకుంఠద్వార దర్శనాలను టిటిడి అధికారులు ప్రముఖులందరికీ చేయించిన తరువాత ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు, టోకెన్లు పొందిన సామాన్యభక్తులను ఉదయం 8గంటలకు అనుమతించారు. వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్, సత్రా నాయక్ పర్యవేక్షణ చేశారు.



## చెవిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోక్సో కేసులో చెవిరెడ్డి వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. బాలికపైఅత్యాచారం జరిగిందంటు అసత్య ప్రచారం చేశారని ఆరోపణలపై చెవిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ చట్టం, పోక్సో కింద కేసు నమోదు చేశారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిపై గతంలో పోలీసులు పోక్సో కేసు నమోదుచేశారు. తిరుపతి జిల్లాకి చెందిన ఓ బాలికపై అత్యాచారం జరిగిందంటూ వ్యాఖ్యానించడంతో పాటు సోషల్ మీడియాలో ప్రసారం చేశారన్న ఆరోపణలతో చెవిరెడ్డిపై కేసు నమోదైంది. వాస్తవాలు నిర్ధారించుకోకుండా తప్పుడు ప్రచారం చేయడంపై పోలీసులుతీవ్రంగా పరిగణించారు.దీంతో బాలిక తండ్రి ఫిర్యాదు ఆధారంగా పోక్సో కేసు నమోదు చేశారు.

**ఇదీ ఘటన:** బాలిక పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా కొంతమంది దుండగులు తనపై దాడి చేసి మత్తు మందు తాగించారని తల్లిదండ్రులకు చెప్పింది. అయితే బాలిక చెప్పిన దాంట్లో ఎటువంటి నిజంలేదని పోలీసులు తరువాత తేల్చారు. బాలికకు సహచర విద్యార్థితో స్నేహం ఉంది. ముందుగా అనుకున్న ప్రకారం వారిద్దరూ స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే మార్గంలో కలుసుకున్నారు. ఆలస్యం కావడంతో తల్లిదండ్రులు వెతుక్కుంటూ రావడాన్ని గమనించిన బాలిక వెంటనే గాజులతో తనశరీరంపై గాయాలు చేసుకుని, వారికి అబద్ధం చెప్పింది.

బాలుడితో తన స్నేహం బయటపడు తుందనే కారణంతోనే ఇలా కట్టుకథ అల్లింది. దీనిపై వాస్తవాలు నిర్ధారించుకోకుండానే బాలిక చదివే పాఠశాలకు వెళ్లిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆమెపై అత్యాచారం జరిగిందని, బాలికకు అండగా ఉంటామంటూ వ్యాఖ్యలు చేశారు.

అయితే అనంతరం బాలికకు వైద్యపరీక్షలు చేయగా అందులో అత్యాచారం జరగలేదని తేలింది. ఈ విషయాన్ని పోలీసులు తెలిపినా, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసినట్లు తేల్చారు.



తిరుపతి తొక్కిసలాటలో మృతుల బంధువుల రోదనలు

# ఎన్‌హెచ్‌ఆర్‌సి, హైకోర్టులో పిల్

## రెండు కేసులు నమోదుతో అరెస్టులు తప్పవా!?

**తిరుపతి, జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనాలకు రమ్మని లక్షలాదిమంది భక్తులను పిలిచి, సరైన ఏర్పాట్లు, సౌకర్యాల కల్పనలో ఘోరవైఫల్యం చెందిన టిటిడి,పోలీసు,జిల్లాయంత్రాంగం బాధ్యులని తరలివచ్చిన భక్తులు నోటిమాటతో ఫిర్యాదు చేశారు. ఈ విషాద ఘటనలో బాధితులను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పదులసంఖ్యలో బాధితులు తమ గోడు వెల్లడించిన విషయం విదితమే. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం బాధ్యులైన అధికారులను బదిలీ చేయడం సస్పెన్షన్‌కు గురిచేయడం జరిగింది. అయినా ఈ ఘటనపై ప్రజాసంఘాలు,కొందరు నేతలు, వైసిపి నాయకులు పెద్ద రగడ కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తొక్కిసలాట ఘటనపై నారాయణవనం, బాలాయపల్లి తాశీల్దార్లు ఫిర్యాదు మేరకు పోలీసు కేసులు నమోదైన విషయం విదితమే. ఈ కేసులపై సమగ్ర విచారణ చేస్తే అందే నివేదికల ఆధారంగా ఎవరిని అరెస్టు చేస్తారనే విమర్శలు వైసిపి,ప్రజాసంఘాల నుండి పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఢిల్లీకి ఫిర్యాదులు వెళ్ళాయి. టిటిడి నిర్లక్ష్యం కారణంగానే తిరుపతిలో ఈ ఘటన జరిగిందని టిటిడి ఛైర్మన్, ఇఒపై జాతీయ మానవ హక్కుల సంఘానికి .కేంద్ర హోంశాఖకు ఫిర్యాదులు వెళ్ళాయి. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో రాష్ట్రపతికి లేఖరాసినట్లు వంగవీటి నరేంద్ర అనే వ్యక్తి వెల్లడించడం ఇప్పుడు టిటిడి వర్గాల్లో కుదిపేస్తోంది. సిఎం కూడా బాధ్యుడని ఆరోపించడం ఎంతవరకు సమంజనం కానీ ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు వెళ్ళడం, హైకోర్టులో పిల్ వేయడం కూడా ఎక్కడకు దారితీస్తుందనేది కాలం నిర్ణయించనుంది. ఈ ఘటనపై ఐదురోజుల్లో న్యాయవిచారణ జరిపించి, తక్షణమే చర్యలు తీసుకోవా లని, 20 మందిని ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే ఈ ఘటనలో జిల్లా ఎస్పీ, టిటిడి జెఇఒ, సివిఎస్‌ఒలను బదిలీ చేయడం, ఓ డిఎస్పీని, గోశాల డైరెక్టర్‌ను సస్పెన్షన్ చేయడం జరిగింది. అయితే తిరుమలలో విఐపి సంస్కృతిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తిరుపతి ఘటనపై ఆరుగురు మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానినికి 25లక్షలు రూపాయలు, వారి కుటంబంలో ఒక్కరికి కాంట్రాక్టు ఉద్యోగం, తీవ్రంగా గాయపడినవారికి 5లక్షలు రూపాయలు, గాయపడిన వారికి 2లక్షలు రూపాయలు పరిహారంఅందిస్తామని టిటిడి బోర్డు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆరుగురు మృతదేహాలనువారివారి స్వగ్రామాలకు టిటిడి ఖర్చుతోనే తరలించారు. 35మంది క్షతగాత్రులను కూడా మెరుగైన వైద్యం అందించి డిశ్చార్చి చేశారు. ఇదే ఘటనలో నివేదిక రాగానే ఇద్దరు ఉన్నతాధికారులతో బాటు పోలీసులు కూడా బదలీ కానున్నారనేది తిరుపతిలో పెద్ద దుమారం రేపుతోంది.

# ఈ నెలలోనే పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం

>> సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ ప్రతినిధులు మాత్రం టీ-5 సమ్మేళనం వైపు మొగ్గు చూపారు. ఈ సమావేశంలోలుత పోలవరం సీఈ నరిసింహమూర్తి ఎజెండాలోని అంశాలను వివరించారు. విదేశీ నిపుణుల అభిప్రాయాలను ఒక్కరోజులోనే లిఖితపూర్వకంగా మెయిల్ చేయాలని పోలవరం అథారిటీ కోరింది. వాటిని క్రోడీకరించి. సీడబ్ల్యూసీకి పంపనుంది. వారు పరిశీలించి తుది నిర్ణయం వెలువరించిన తర్వాత పనులు ప్రారంభమవుతాయి. డయా ఫ్రంవాల్ నిర్మాణం పనులు చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, డీడబ్ల్యూసీ తన నిర్ణయాన్ని వీలైనంత త్వరగా తెలియజేయాలని రాష్ట్ర ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, పోలవరం సీఈ నరసింహమూర్తి కోరారు. బావర్ కంపెనీ ప్రతినిధులు స్పందిస్తూ, రెండు కాంక్రీటు సమ్మేళనాలు నిర్మాణానికి అనువుగానే ఉన్నాయని పేర్కొన్నారు. విదేశీ నిపుణులు వారు ఎందుకు టీ-16 వైపు మొగ్గు చూపుతున్నారో ఒక్కొక్కరు తమ అభిప్రాయాలు వివరించారు. కేవలం సీఎస్ఎంఆర్ఎస్ నిపుణులు మినహా మిగిలిన వారంతా టీ-16 సమ్మేళనమే మంచిదని అభిప్రాయపడ్డారు. దీంతో పాటు డయాఫ్రం వాల్ ట్రెంచి స్థిరత్వంపై చర్చ సాగింది. మరోపక్క డయాఫ్రం వాల్ నిర్మాణంలో వినియోగించాల్సి కాంక్రీటు సమ్మేళనాలపై తిరుపతి ఐఐటీ నిపుణులు ఇప్పటికే అధ్యయనం చేసి నివేదికలు సమర్పించారు. గతంలో నిర్మించిన డి.వాల్‌లో వాడిన సమ్మేళనంతో పాటు మరో రెండు రకాలపై అధ్యయన ఫలితాలను విదేశీ నిపుణులు చార్లెస్ రిచర్డ్ డొన్నెల్లీ, డగ్లస్ హించ్‌బెర్గర్ బ్రియాన్ పాల్, డి.సిస్కోలకు పంపించారు. కేంద్ర సంస్థలు డీడబ్ల్యూసీ పోలవరం అథారిటీకి కూడా అందించారు. కేంద్ర జలవనరుల పార్లమెంటరీ కమిటీ శనివారం పోలవరం ప్రాజెక్టును సందర్శిం చనుంది. ఛైర్మన్ రాజీవ్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలోని 15 మంది ఎంపీలతో పాటు మరో 27 మంది అధికారులు, సహాయకులు వస్తున్నందున జలవనరుల శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో పీపీఏ సభ్యుల పర్యవేక్షణలో వారంతా శుక్రవారం సాయంత్రానికి రాజమహేంద్రవరానికి చేరుకుంటారు. శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ప్రాజెక్టులో పనులను పరిశీలిస్తారు. విదేశీ నిపుణులు ఆయా దేశాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొ న్నారు. పోలవరం అథారిటీ సభ్య కార్యదర్శి రఘురామ్, చీఫ్ ఇంజినీరు రాజీవ్‌కుమార్ కేంద్ర జలసంఘం డిజైన్ అండ్ రీసెర్చి సభ్యులు, డైరెక్టర్లు, సీఎస్ఎంఆర్ఎస్ సభ్యులు, బావర్ కంపెనీ, ఆఫ్రి డిజైన్ కన్సల్టెన్సీ తిరుపతి ఐఐటీ నిపుణులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు నేడు పరిహారం అందజేత

>> చూస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అన్నారు. తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్లపాలెంకు చెందిన శాంతి (35), మద్దెలపాలెంకు చెందిన రజని(47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబు నాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారిగ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45) కుటుంబసభ్యులకు ,క్షతగాత్రులైన బాధితులకు పరిహారాన్ని శనివారం ఉదయం వారివారి ఇళ్ళకు బోర్డు సభ్యులందరూ వెళ్ళి అందజేస్తామని ప్రకటించారు. బుధవారంరాత్రి తిరుపతిలో మూడుప్రాంతాల్లో భక్తుల తోపులాట,తొక్కిసలాటలో ఆరుగురు చనిపోవడం, 40మందివరకు క్షతగాత్రులు కావడం తెలిసిందే. ఈ విషాద ఘటనపై పరామర్శకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ,మంత్రులు బాధితులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు 25లక్షలు రూపాయలు, వారి కుటంబంలో ఒక్కరికి కాంట్రాక్టు ఉద్యోగం, తీవ్రంగా గాయపడినవారికి 5లక్షలు రూపాయలు, గాయపడిన వారికి 2లక్షలు రూపాయలు పరిహారం అందిస్తామని ప్రకటించారు. సిఎం హామీతో శుక్రవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతనటిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులతో అత్యవసర సమావేశమయ్యారు. దాదాపు అర్థగంటకుపైగా జరిగిన ఈ సమావేశంలో పలుకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వైకుంఠద్వార దర్శనం ఉచిత సర్వదర్శనం టోకెన్ల జారీకి ముందే తొక్కిసలాటలో పలుప్రాంతాలకు చెందిన ఆరుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతికలగాలని వేడుకున్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షలు రూపాయలు పరిహారం, 5 లక్షలు, 2లక్షలు రూపాయలు పరిహారాన్ని ఆయా బాధితుల ఇళ్ళకు వెళ్ళి అందజేయాలని నిర్ణయించారు.మృతుల కుటుంబంలోని పిల్లలకు టిటిడి విద్యాసంస్థల్లో ఉచిత విద్యను కూడా అందించేందుకు పాలకమండలి నిర్ణయించింది. ఇంకా ఈ ఘటనపై పూర్తిస్థాయి నివేదిక అందిన తరువాత బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరినీ ఉపే క్షించబోమని, తప్పిదం జరిగిందని, ఇలాంటివి జరగకుండా కూడా కొన్ని నిర్ణయాలు తీసుకుం టా మన్నారు. బాధితులకు, మృతుల కుటుంబాల సభ్యులకు క్షమాపణలు చెప్పడం తప్పులేదని, క్షమాపణ చెప్పినంతమాత్రాన పోయిన ప్రాణాలు తిరిగిరావని ఛైర్మన్ ఒకింత ఆవేదన చెందారు. టిటిడి బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,సుచిత్ర ఎల్లా ఒక్కొక్కరు 10లక్షలు రూపాయలు ఎంఎస్‌రాజు 3లక్షల రూపాయలు మానవతాదృక్పథంతో వ్యక్తిగతంగా మృతులకుటుంబాలకు ఆర్థిక సహాయం అందిం చేందుకు ముందుకువచ్చారని ఛైర్మన్ నాయుడు తెలిపారు. కాగా ఇప్పటికే ఈ ఘటనలో టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్‌లపై బదిలీ వేటు వేసిన ప్రభుత్వం ఆగమేగాలపై వారిని పదవులనుండి తొలగించింది.

# తిరుపతిలో తొక్కిసలాట మర్నాడే క్షమాపణలు చెప్పా

## సామాజిక మాధ్యమాల్లో కామెంట్స్‌కు స్పందించాల్సిన అసరం లేదు: టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, 40మంది క్షతగాత్రులైన ఘటనజరిగిన రోజే అందరికీ క్షమాపణలు చెప్పానని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు గుర్తుచేశారు. ఈ ఘటనకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రతి కామెంట్స్‌కు స్పందించాల్సి న అవసరం లేదని,ఇదే ఉద్దేశ్యంతోనే తొలుతే క్షమాపణ చెప్పానన్నారు. తిరుపతి ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ క్షమాపణలు చెప్పిన విషయంలో టిటిడి ఛైర్మన్, ఇఒ కూడా చెప్పాలని పేర్కొనడంపై ఆ వ్యాఖ్యలను ఆపాదించడం భావ్యం కాదన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో జరిగిన అత్యవసర బోర్డుసమావేశంలో బోర్డు సభ్యులు కీలకంగా చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగానే సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కామెంట్స్‌పై స్పందించాల్సి న అవసరం లేదని చెప్పారు. నా వ్యాఖ్యలు, ఉద్దేశ్యం పవన్‌కల్యాణ్‌ను ఉద్దేశించి కాదని, మృతుల కుటుంబాలకు క్షమాపణ చెప్పానన్నారు. అసత్యప్రచారాలను ఖండిస్తున్నట్లు నాయుడు తెలిపారు. క్షమాపణలు గురించి ఇలాంటి ప్రచారం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.



శుక్రవారం జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

# రోడ్లపై పెరిగిన సంక్రాంతి 'రష్'

## సొంత ఊళ్లకు తరలి వస్తున్న జనం వాహనాలతో జాతీయ రహదారులపై రద్దీ

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో జాతీయరహదారులన్ని రద్దీతో కల, కల లాడుతున్నాయి. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉన్నా అదోసందడిగా అన్పిస్తోంది. సంక్రాంతి పండుగకు తెలంగాణ,మహారాష్ట్ర,కర్ణాటకప్రాంతాలనుంచి ఆంధ్రాలోని సొంత ఊళ్ళకు వచ్చే వాళ్లతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ, రైల్వే ప్రత్యేక సర్వీసులను నడిపిస్తోంది. ఉద్యోగం, ఉపాధి,వ్యాపా రరీత్యా హైదరాబాద్‌లో ఉండేవారు పండగకు తప్ప కుండా సొంతూళ్లకు వెళ్తుంటారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహ దారి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సంక్రాంతి పండగ సమయంలో ఈ రహదారిపై వాహనాలు ఒకదాని వెనుక ఒకటి వరుస కడతాయి. అయితే, ఈ రహదారిపై ప్రయా ణించే వారు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్- విజయవాడ హైవేపై దారి పొడవునా మరమ్మతు పనులు నడుస్తున్నాయి. ఎల్బీనగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వరకు 6 వరుసల విస్తరణ పనులు చేపడు తున్నారు. అలాగే దండుమల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకు బ్లాక్‌స్పాట్స్‌లో (తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో) అండర్‌పాస్‌లు, సర్వీసు రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. దండుమ ల్కాపురం నుంచి నందిగామ మధ్య తరచూ ప్రమాదాలు జరిగే 17 ప్రాంతాల్లో మరమ్మతు పనులను అధికారులు చేపడుతున్నారు. రోడ్డు విస్తరణ పనులు జరిగే చౌటుప్పల్, చిట్యాల తదితర ప్రాంతాల్లో సర్వీసు రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. కాబట్టి, ఆయా ప్రాంతాల్లో వాహనదారులు నిదానంగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. సొంతూళ్లకు వెళ్లే వారికి పోలీసులు కొన్ని సూచనలు చేస్తున్నారు. వీలైతే కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోండి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచండి. పండక్కి సొంతూళ్లో ఎక్కువ రోజులు ఉండేవారు పేపర్, పాల ప్యాకెట్లు వేయవద్దని వారికి చెప్పండి. నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీ ఇంటిని గమనించమని చెప్పండి. తాళం వేసిన తర్వాత కనపడకుండా డోర్ కర్టెన్ తప్పకుండా వేయాలి. ఇంట్లో బంగారం, డబ్బు, విలువైన వస్తువులు ఉంటే ఆ సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు. అలాగే పండక్కి సొంతూళ్లు వెళ్లిన వారు అక్కడ చెరువులు, కాలువల్లో ఈత కొట్టడం చేయవద్దు. ఎందుకంటే కొత్తగా వెళ్లి వారికి అక్కడ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదు. కాబట్టి, జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# అమరావతికి సాటిలేదు..

>> ల్యాడ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం. టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారు. అవినీతికి పాల్పడ్డవారిని వదలిపెట్టం. అమాయకుల్ని కాపాడతాం. 7 నెలల్లో రాష్ట్రంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి పనులు ప్రారంభిస్తున్నాం. తద్వారా 4 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తాం. ఇది స్వయం ఆధారిత ప్రాజెక్టు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశాం. అది పూర్తయితే గుంటూరు, అమరావతి పట్టణాలు కలిసిపోతాయి. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాం. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తున్నాయి. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చుతాం. వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్‌ను గతంలో గుంటూరులో ఏర్పాటు చేశాం. అది బ్రహ్మాండంగా పని చేస్తోంది. ఇక ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాం ధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అభివృద్ధి, సుపరిపాలన ప్రభుత్వం చేస్తుంది. వాటిని మీరు ముందుకు తీసుకెళ్లాలి. నిర్మాణ రంగంలో మన రాష్ట్రాన్ని మించిన పాలసీ ఉండదు. వీలైనన్ని నిబంధనలు సరళతరం చేశాం. రాబోయే రెండు నెల్లలో డ్యాష్ బోర్డు తెస్తాం. మీరు తెచ్చిన వినతులను త్వరలోనే పరిష్కరిస్తాం. అనుమతులు ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకుంటాం. మీరు కూడా ఎక్కడా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడకుండా ఉండాలి. ఇప్పటిదాకా నిదానించిన నిర్మాణరంగాన్ని నిలబెడుతున్నాం.. ఇంకా మీరే నడవాలి.. పరుగెత్తాలి. గతాన్ని మర్చిపోండి. నిర్మాణ రంగంలోనూ నూతన ఆవిష్కరణలు వచ్చాయి. వాటిని ఉపయోగించుకుంటే రూ.500 సంపాదించేవాళ్లు రూ.1,500 సంపాదించవచ్చు.బిల్డ్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐదేళ్ల విధ్వంస పాలనలో పడకేసిన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందుకే ఈ స్థిరాస్థి సంస్థ ప్రారంభ కార్యక్రమానికి వచ్చా. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మళ్లీ ఊపు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాణం రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చేవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారిస్తాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. 7 నెలల క్రితం వరకూ నిర్వీర్యమైన రాష్ట్రాన్ని చూశాం. అన్ని వ్యవస్థలు పతనమయ్యాయి. నిర్మాణ రంగమైతే గత ఐదేళ్లు అడ్రస్ లేకుండా పోయింది. అందుకే ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చాం.

**ఏపీలో భవన నిర్మాణాల అనుమతులకు నిబంధనలు సులబతరం...ఉత్తర్వులు జారీ:** ఏపీలో భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులు నిబంధనలు సులభతరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ - 2017 ఏపీ ల్యాండ్ డెవలప్‌మెంట్ రూల్స్-2017 లో సవరణలు చేస్తూ వేర్వేరుగా జీవోలు జారీ అయ్యాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో ప్రభుత్వం మార్పులు చేసింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేస్ రంగం పెరిగేలా చేసేందుకు కీలక సంస్కరణలతో ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. లేఅవుట్లలో రోడ్లకు గతంలో ఉన్న 12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదించారు. 500 చ.మీ. పైబడిన స్థలాల్లో నిర్మాణాన్ని సెల్లారుకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ బాండ్ల జారీలో కమిటీలో రెవెన్యూ,సబ్ రిజిస్ట్రార్‌లను తొలగించారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాంక్ నిబంధనల్లో ప్రభుత్వం మార్పులు చేసింది.సంక్రాంతికానుకగా బిల్డర్లు, డెవలపర్లు ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనాల్లో మార్పులు చేస్తూ జీవోలు జారీ అయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు.

# మంటల్లో అమెరికా

## రెండు రాష్ట్రాల్లో మొదలై వ్యాపిస్తున్న కార్చిచ్చు

## లాస్‌ఏంజెల్‌స, కాలిఫోర్నియాలో భారీ నష్టం

## పదికి పెరిగిన మృతులు



కాలిఫోర్నియా కార్చిచ్చులో దగ్ధమవుతున్న వాహనాలు

**లాస్‌ఏంజెల్స్, జనవరి 10:** అమెరికాలోని లాస్ ఏంజెల్స్, కాలిఫోర్నియా రాష్ట్రాల్లో కొనసాగుతున్న కార్చిచ్చుకు భారీనష్టం వాటిల్లుతోంది. పొగ, మంటలు అంతరిక్షంలోని ఉపగ్రహాలకు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. పూర్తిగా కాలి బూడద అయిన గృహాలతో ఈప్రదేశం మరుభూమిని తలపిస్తోంది. తాజాగా మృతుల సంఖ్య పెరిగి పదికి చేరింది లాస్‌ఏంజెల్స్ కౌంటీ మెడికల్ ఎగ్జామినర్ గణాంకాలను వివరిస్తూ మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. మాక్సర్ సంస్థ విడుదలచేసిన శాటిలైట్ చిత్రాల్లో పాలిసాడ్స్ ఫైర్, ఎటన్‌ఫైర్ సృష్టించిన భీభత్సాన్ని కళ్లకు కట్టాయి. దహనమైన ప్రదేశాలను ఫోటోల్లోప్రత్యేకమైన రంగులో కనిపించేటట్లు ఈసంస్థ రూపొందించింది. చెట్లు,చేమలు ఈ చినరతాల్లో ఎరుపురంగులోకనిపించాయి. నలుపురంగులో దగ్ధం అయిన ప్రాంతాలు కనిపిస్తున్నాయి. మంటలకు కాలిపోయిన దగ్ధమైన ప్రాంతాలు కూడా కనిపించాయి. పాలిసాడ్స్, ఎటన్‌ఫైర్‌లు కలిపి మొత్తం 34 వేల ఎకరాలను కాల్చి బూడి దచేసాయి. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ కారణంగానే అపారనష్టం వాటిల్లిందని కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విమర్శించారు. ఒకచిన్నచేపను కాపాడేందుకు దక్షిణ కాలిఫోర్నియాకు నీటిసరఫరాను తగ్గించి తీవ్రనష్టానికి కారణమయ్యారని ట్రంప్ ఆరోపించారు. న్యూసమ్ రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. తాజాగా ఎలాన్ మస్క్ కూడా ట్రంప్ ఆరోపణల్లో వాస్తవం ఉందన్నట్లు పరోక్ష వ్యాఖ్యలుచేసారు. 2019లో కాలిఫోర్నియాలో అటవీనిర్వహణ విషయంలో న్యూసమ్‌ను ట్రంప్ తప్పుపట్టారు. ఆయన తనను కలిసినపుడు అటవీభూముల్లో ఎండిపోయిన ఆకులు వంటివి తొలగించి శుభ్రంచేయించాలని సూచించారు. ఏటా కాలిఫోర్నియాలో కార్చిచ్చులు వ్యాపించడం ఆయన ఫెడరల్ ప్రభుత్వం వద్దకు నిధులకోసం రావడం షరామామూలయిందని విమర్శించారు. ఇక అది ఎంతమాత్రం అనుమతించమని అన్నారు. ఎటిఎం కార్డుసైజులో ఉండే అరుదైన పప్ ఫిష్ అనే చేపను రక్షించేందుకు కొన్నేళ్లనుంచి కాలిఫోర్నియాకు నీటిసరఫరాలో కోతలు విధించారు. ఈ చేప సంరక్షణ కారణంగా దాదాపు లక్షల ఎకరాల్లో రైతుల పంటలు కూడా ప్రభావితం అవుతున్నాయి. హాలీవుడ్‌సైన్‌కు కూడా ప్రమాదం వచ్చినందన్న వార్తలు వచ్చాయికానీ ఫ్యాక్ట్‌చెక్‌సంస్థ ఒకటి అవేమీ నిజం కాదని తేల్చింది. 8వ తేదీ హాలీవుడ్ హిల్స్‌లో మంటలు వచ్చాయి. తొమ్మిదవ తేదీ ఇవి హాలీవుడ్‌సైన్‌సమీపానికి చేరాయి. కానీ వీటిని అగ్నిమాపకశాఖ ఆర్పివేసింది. ప్రస్తుతానికి హాలీవుడ్‌సైన్ సజావుగానే ఉందని ట్రస్ట్‌చైర్మన్ జెఫ్‌జెర్రీనామ్ అన్నారు.

# సంక్రాంతికి 1370 ప్రత్యేక బస్సులు

>> సూచించారు. అవసరమైతే పోలీసు వారి సహకారంతో ప్రవేటు వాహన దారుల దోపిడిని నివారించి ప్రయాణికులకు న్యాయం చేయాలన్నారు. ప్రయాణికుల లగేజిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, బస్ స్టేషన్‌ల వద్ద ఆర్టీసీ కానిస్టేబుళ్లని పెంచి భద్రత పెంచాలన్నారు. డ్రైవర్లు క్రమ శిక్షణతో విధులు నిర్వహించేలా వారికి తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుని వారిని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శీతకాలం సమయంలో పొగ మంచు కారణంగా డ్రైవర్లు రోడ్డుని గమనిస్తూ ప్రమాదాలు జరగకుండా బస్సులని నడిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రయాణికుల రద్దీనీ బట్టి అవపరమైన యెడల అద్దె బస్సులని అదనపు ట్రిప్పులు పెంచి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. రవాణా, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో బస్సులను నడపాలన్నారు. 20వ తేదీ వరకు హైదరా బాద్‌కి 621 బస్సులు, రాజమండ్రికి 235 బస్సులు, విశాఖ పట్నంకు 122, బెంగుళూరుకు 37, చెన్నైకు 27, ఇతర ప్రాంతాలకు 328 బస్సులతో కలిపి మొత్తం 1370 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఏపిఎస్‌ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తెలిపారు.

# వైద్య సేవలలోకి మరో 8వేలమంది

>> శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘమైన సమీక్ష చేసి పలు ఆదేశాలు జారీ చేశారు. పలు కేటగిరీల్లో మంజూరైన పోస్టులు, సిబ్బంది లభ్యతను సమీక్షించి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు 7 నుంచి 8 వేల సిబ్బంది నియామకానికి అవకాశాలున్నందున ఆమేరకు ప్రాధాన్యతల ఆధారంగా తక్షణమే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ఆయా పథకాల అమలుకు సంబంధించి నిరంతరం ప్రజలకు సమాచారాన్ని అందించే బాధ్యత సంబంధిత శాఖాధిపతులదని మంత్రి స్పష్టం చేశారు. సిబ్బంది లభ్యత గురించి మాట్లాడుతూ...వైద్య, ఆరోగ్య శాఖ కింద ప్రధాన విభాగాల్లో మొత్తం 1,01,125 పోస్టులు మంజూరై ఉండగా, ప్రస్తుతం వివిధ కేటగిరీల్లో 26,263 ఖాళీలున్నాయని మంత్రి వెల్లడించారు. ఈమేరకు మొత్తం మంజూరైన సిబ్బందిలో 25.97 శాతం కొరత ఉందన్నారు. ఈ వివరాలు...."జీరో వేకెన్సీ" కింద ఆరోగ్య శాఖలో ఎటువంటి ఖాళీలు లేకుండా సిబ్బందిని నియమించామని గత ప్రభుత్వాధినేతలు చేసుకుంటున్న ప్రచారంలో డొల్లతనాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. డాక్టర్ల కొరత 21.41 శాతం ఉందని, ఇతర పేరా మెడికల్ మరియు సహాయక సిబ్బంది కొరత 26.78 శాతముందని మంత్రి వివరించారు. ప్రభుత్వ బోధానాసుపత్రుల్లో సిబ్బంది కొరత 37.04 శాతం ఉండగా, ప్రాథమిక వైద్య సేవలందించే ఆసుపత్రుల్లో ఇది 28.96 శాతం ఉందని, ప్రాంతీయ మరియు జిల్లా ఆసుపత్రుల్లో 14.51 శాతం కొరత ఉందని, ఆయుర్వేద, హోమియోపతి మరియు యునాని ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత అత్యధికంగా 63.40 శాతముందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం హోమియోపతి, ఆయుర్వేద, యునాని వైద్యాల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. .టి.కృష్ణబాబు ఖాళీగా చూపబడిన మొత్తం పోస్టుల్లో కొన్నింటిని రద్దుచేసి సమకాలీన అవసరాల కోసం కొత్త పోస్టుల్ని కల్పించడం జరిగిందని, మరికొన్ని పోస్టుల్ని పదోన్నతుల ఆధారంగా భర్తీ చేయాల్సి ఉంటుందని వివరించారు. సిబ్బంది కొరతను సమగ్రంగా సమీక్షించి ప్రాధాన్యతల ఆధారంగా ఏడెనిమిది వేల పోస్టుల భర్తీకి ప్రణాళిక రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. తరచుగా మంచి నీరు, కీటక జనిత వ్యాధులు ప్రబలడం, ప్రస్తుత జీవన అలవాట్ల ఆధారంగా భారీ స్థాయిలో మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి అసంక్రమిక( నాన్ కమ్యునకబుల్) వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో శుభ్రత, సరైన జీవన విధానం మరియు ఆహారం విషయాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కల్పించడానికి ప్రభావంతమైన ప్రచార కార్యక్రమాన్ని తక్షణమే రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారుగత ఏడు నెలలుగా వివిధ స్థాయిల్లో వైద్య సిబ్బంది పనితీరును వివరించి కథ నడిస్తే చాలు అన్న వైఖరిని విడనాడి కొత్త ఆలోచనలతో వివిధ పథకాల కింద ప్రజలకందించే వైద్య సేవల నాణ్యతను పెంచి జవాబుదారీతనంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచరించారు. ప్రతి నూతన ప్రభుత్వానికీ లభించే ఆరేడు నెలల హనీమూన్ కాలం ముగిసిందని, ఇకనుండి వైద్య సిబ్బంది పనితీరు, ఫలితాలకు సంబంధించి క్రమానుగతంగా సమీక్షించి ప్రశ్నించాల్సి న సమయం ఆసన్నమయ్యిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం, సంబంధిత మంత్రులు మరియు సిబ్బంది ప్రజలకు జవాబు చెప్పుకోవాలని, ఈ సమిష్టి బాధ్యతను వైద్య సిబ్బంది గుర్తించాలని సూచించారు. వివిధ పథకాల అమలు, ఫలితాల్ని సమీక్షించడానికి వీలుగా నెలవారీ నివేదికల్ని సమర్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. . మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ అసంక్రమిక వ్యాధుల బారిన ప్రజలు పడకుండా ఉండేందుకు సమాజంలోని ప్రతిష్టాత్మకమైన వ్యక్తులు, సంస్థల సేవల్ని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.ఏపీ సచివాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వైద్య,ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ మరియు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ వర్చువల్ గా పాల్గొన్నారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ మరియు ఎపిఎంఎస్ ఐడిసి ఎం.డి డాక్టర్ ఎ.సిరి, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి ఉ.8.22
రోహిణి మ.12.28
వర్జ్యం : సా.5.49-7.21
దు.ఉ.6.48-8.21
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** సహోద్యోగులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. షేర్లు క్రయ విక్రయాలలో అనుకూలం.

**వృషభం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితిలలో అనుకూలమైన మార్పులు గోచరిస్తున్నాయి. సన్నిహిత వర్గం మరింత చేరువ అవుతుంది.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు కలిగించవచ్చు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**సింహం:** పట్టుదలతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. ఆలోచనలు మాత్రం స్థిరంగా ఉండవు.

**కన్య:** కొత్త వస్తువులు, గృహం, స్థలం కొనుగోలు యత్నాలు వాయిదా వేస్తారు. రుణఒత్తిడులు ఉంటాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు తప్పవు. పండితులు, ప్రముఖులను కలుస్తారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు అంతంతమాత్రంగా ఉంటాయి. కీలక నిర్ణయాలపై ఆచితూచి వ్యవహరించండి.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు ఏర్పడినా ముందుకు సాగి అధిగమిస్తారు. శుభకార్యాలు సానుకూలపడతాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా ఋణాలు చేయాల్సి ఉంటుంది. పనులు పూర్తి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు కొంతమేరకు పరిష్కారం కాగలవు. వాహనాల విషయంలో జాగ్రత్త.

**మీనం:** ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గేమ్‌ఛేంజర్ ఘటనలో ఇద్దరు మరణించిన ప్రాంతాన్ని పరిశీలించిన డిసిఎం పవన్



జనవరి 10, ప్రభాతవార్త జిల్లాలో పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కడియం మండలం వేమగిరిలో గేమ్ చేంజర్ సినిమా ముందస్తు విడుదల కార్యక్రమానికి హాజరై తిరిగి ఇంటికి వెళుతుండగా ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని, ఎస్టీ రాజపురంలో కల్వర్టు నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. కాకినాడ జిల్లాకు చెందిన చరణ్, మణికంత ప్రమాదానికి గురై రంగంపేట మండలం కార్గిల్ ఎదురుగా ఎడిబి రోడ్డు మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రమాదం కారణాలను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్, ఎస్పీ విక్రాంత్ పటేల్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎడిబి రహదారి పనులను పరిశీలించి చాలా కాలంగా రహదారి పనులు చేయక పోవడం వలన ప్రమాదాలు జరుగుతు న్నాయని పవన్ కళ్యాణ్ దృష్టికి జిల్లా కలెక్టర్ తీసుకుని వెళ్ళారు. దీనిలో ఎడిబి రోడ్డు రహదారి విస్తరణ పనులు రూట్ మ్యాప్ తో జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీ సామర్లకోట రాజానగరం ప్రధానంగా నాలుగు వరుసల రహదారి అభివృద్ధి 30 కిలో మీటర్ల లలో 16.29 కీ మి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉందని తెలిపారు. దీని కోసం రూ.189 కోట్ల 87 లక్షల ప్రాజెక్ట్ అంచనాతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. 2017 పనులు అనుమతించగా 2018 లో అక్టోబరు నెలలో పనులు చేపట్టారన్నారు. వీటిని 2021ఫిబ్రవరి లో పూర్తి చేయాలని అయితే పూర్తి కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్ట్ పనులను 2025 ఆగష్టు నాటికి పూర్తి చేసేలా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు వారు అనుమతి ఇవ్వడం జరిగిందని, సకాలంలో పనులు పూర్తి చేస్తామని కలెక్టరు ప్రశాంతి వివరించారు. ఇదేవిధంగా రాజానగరం మండలంలో రాజానగరం ట్రంఫెట్, కానవరం గ్రామాలు, రంగంపేట మండలం లో రంగంపేట , వడీసలేరు , కోటపాడు, పెద రాయవరం , ఎస్టీ రాజ పురం గ్రామాల పరిధిలో ప్రతిపాదించిన పనులు చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి వెంట జిల్లా కలెక్టర్ తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న రూట్ మ్యాప్ ప్రకటనలో గ్రామాల వారీగా పనుల పురోగతి వివరించడం జరిగింది. పరిహారం చెల్లింపుల కు చెందిన బిల్లులు అప్లోడ్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ళ ఉదయ్, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, డిఎస్పీ భవ్య కిశోర్, ఏపి రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు తదితరులు ఉన్నారు .



# పాడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### - మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. మద్దిపాడు గ్రామంలో రైతు మద్దా శివరామకృష్ణ నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమం భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాల్వలు, చెక్ డ్యామ్‌లు, పశువుల షెడ్డుల నిర్మాణం పనులను చేపట్టామన్నారు. ఈ క్రమంలో జిల్లాకు 1131 షెడ్డులు మంజూరు అయ్యాయని చెప్పారు. వీటిలో 1040 షెడ్డులు ప్రారంభించామని, 474 షెడ్డులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవి త్వరగా పూర్తి చేస్తామని, అవసరమైన వారికి కొత్త షెడ్డులను కూడా మంజూరు చేస్తామని ప్రకటించారు. రెండు పశువులు ఉన్న ...ు నాలుగు పశువులు ఉన్న ...లు, ఆరు పశువులు ఉన్న ...ల విలువైన మినీ గోకులం షెడ్డులను 90శాతం రాయితీతో మూడు కేటగిరీలుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా కోళ్ళ, గొర్రెలు, మేకల సంఖ్యను బట్టి వాటి పెంపకందార్లకు కూడా 70శాతం రాయితీతో గోకులం షెడ్డులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులను ప్రోత్సహించి వారికి అవసరమైన షెడ్డుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సంక్రాంతి అంటేనే పశువుల పండుగ అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అందుకే సంక్రాంతిలోపే వీటిని అందుబాటులోకి తెచ్చే చర్యలలో భాగంగా ఈనెల 10,11,12వ తేదీలలో పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు చెప్పారు. పాడి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గతంలోనూ రైతులకు సైలేజ్ గడ్డిని అందించిందని ఆయన గుర్తు చేశారు. పశువుల షెడ్డులు నిర్మించుకునే స్థలం లేని వారికి వాటిని నిలిపి ఉంచేలా పశువుల హాస్టళ్లను ఏర్పాటు చేసే విషయాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. స్వయం శక్తితో ఎదిగేవారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం మద్దిపాడు గ్రామంలోని సైడు కాలువలు అవసరమైన వీధులను మంత్రి బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి అడకా స్వాములు, పశుసంవర్ధకశాఖ జేడీ బేబిరాణి, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, డీపీఓ వెంకట నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, తహశీల్దార్ సుజన్ కుమార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటినుండి ఆర్ద్రోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 10, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 11 నుండి అనగా శనివారం నుండి 13వ తేదీ వరకు ఆర్ద్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ వెల్లడించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ శివకామసుందరి నటరాజస్వామివార్ల ఉపాలయంలో ఆర్ద్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ తెలిపారు. 12వ తేదీన లింగోద్భవ కాలంలో రాత్రి 9.30కు మహన్యాసం, అభిషేకాది సేవలు, నిర్వహిస్తామన్నారు. రాత్రి 7గంటలు శ్రీ శివకామసుందరి శ్రీ నటరాజస్వామివార్ల దివ్య కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. రాత్రి 11గంటలకు ఆర్ద్రోత్సవం (అభిషేకం, అన్నాభిషేకం) జరుగుతాయన్నారు. ఈనెల 13న ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం ఉత్సవర్లకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. 12వ తేదీన జరిగే కళ్యాణోత్సవంలో భక్తులు రు.1,116ల టికెట్టు పొంది పాల్గొనవచ్చున్నారు.

- దుర్గమ్మకు నృత్య నీరాజనం:

దుర్గమ్మవారికి శుక్రవారం కామారెడ్డికి చెందిన రంజిత్‌కుమార్, శైలజ ల శిష్యబృందం ఏకదంతాయ, అఖిలాండేశ్వరి, అయిగిరి నందిని నందిత, నవదుర్గానమోస్తుతే, శివాష్టకం, కాలభైరవాష్టకం, ఢమరుకం లను అద్భుతంగా నర్తించి దుర్గమ్మకు నీరాజనం సమర్పించారు. కళాకారులు హాసిని, అశ్విజా, సహస్ర, సహన, చైత్రిక, ఇందుప్రియ, ఐశ్వర్య, సుదీక్ష, హంసిని, లోహిత, భవ్య, నిత్య శాయి, దైవజ్ఞ, శాన్విత, స్వరిక, శ్లోక, హాసిని, రమ్యశ్రీ లు అందించిన నృత్యవైభవాన్ని భక్తులు ఆసాంతం వీక్షించి హర్షధ్వానాలతో అభినందించారు. అనంతరం కళాకారులకు దుర్గమ్మవారి ప్రసాదం, మెమొంటోలను డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు అందించి అభినందించారు.

# నేటి నుంచి సీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గా మధ్య ప్రత్యేక రైళ్లు

### - అదనంగా మరికొన్ని సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జనవరి 10,ప్రభాతవార్త** ప్రస్తుతం సంక్రాంతి పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ రాయలసీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గా-బెంగళూరులతో పాటు మరికొన్ని సంక్రాంతి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11,12వ తేదీల్లో బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరు కుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06520ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11,12,13వ తేదీల్లో గుల్బర్గా నుంచి ఉదయం 9.35గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో యాలహంక, ధర్మవరం,అనంతపురం, గుంత కల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయచూర్, క్రిష్ణ, యాద్గీర్,షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి. అరిసికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07232ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు అరిసికెర నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07233ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12వ తేదీన సాయంత్రం 7.05గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 1గంటకు అరిసికెర చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అరిసికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07234ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు అరిసికెర నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యలో ఈ రైళ్లు లింగంపల్లి, వికారాబాద్, సేడం క్రిష్ణ, రాయచూరు,

మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, అనంత పురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, చిక్‌భ న్వార, తుముకూరు స్టేషన్‌లలో నిలుస్తాయి. వీటితో పాటు విశాఖపట్నం, చర్లపల్లి- విశాఖ పట్నంల మధ్య 16ప్రతే ్యక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు వారు తెలిపారు.



క్షతగాత్రులను గౌరవ ప్రదంగా ఇంటికి పంపుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

## క్షతగాత్రులకు గౌరవ ప్రదంగా శ్రీవారి దర్శనం

### - అటు పిమ్మట సొంత ఇళ్లకు పంపిన కలెక్టర్


### - సిఎం చంద్రబాబు, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన క్షతగాత్రులు

**తిరుపతి హెల్త్, జనవరి 10 ప్రభాతవార్త :** నిన్నటి గురువారం పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు తిరుపతి తొక్కిసలాట ఘటన క్షతగాత్రులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గౌరవ ప్రదంగా శ్రీవారి వైకుంఠ ఏకాదశి దర్శన భాగ్యం కల్పించారు. అటు పిమ్మట వారిని బస్సుల ద్వారా వారి సొంత గ్రామాలకు పంపివేశారు. మిగిలిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి న యం అయి డిశ్చార్జ్ అయిన తర్వాత వారికి కూడా శ్రీవారి దర్శన భాగ్యం కల్పించి, ఇం టికి పంప డం జరుగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షతగాత్రులను వారి స్వగ్రామాలైనా విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కడప, తిరుపూర్, కోయంబత్తూర్‌లకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్యతో స్వయంగా వాహనాల దగ్గరకు వచ్చి బాధితుల బాగోగులను తెలుసుకున్నారు. మొత్తం మీద క్షతగాత్రులకు వైద్య సేవలను ప్రభుత్వమే సమకూరుస్తుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అంతే కాకుండా వారి కుటుంబ సభ్యులు అందరితో మాట్లాడి వారికి ధైర్యంగా ఉండాలని తెలిపారు. బస్సు ఏర్పాటుతో పాటు ఒక రెవెన్యూ అధికారిని పంపుతూ నాలుగు ఇన్నోవా వాహనాలను ఏర్పాటు చేసి క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పంపించారు.

# ఇక భవన నిర్మాణం సులభతరం - నిబంధనలు మారుస్తూ జిఒలు జారీ

### సంక్రాంతి కానుకగా డెవలపర్లు, బిల్డర్లు, రాష్ట్ర ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనలు మార్పులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** భవన నిర్మాణ రంగానికి ఊతమిచ్చే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా చర్యలు తీసుకుంటుందని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. పురపాలకశాఖా మంత్రి పి.నారాయణతో కలిసి ఈ అంశంపై సీఎం చంద్రబాబు కీలక సమీక్షను నిర్వహించారు. చేసింది. ఎన్నికల సమయంలో చేసినట్లు చంద్రబాబు వివరించారు. భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ . ఇళ్లు, రియల్ ఎస్టేట్ రంగానికి ప్రధాన అవరోధంగా మారిన నిబంధనలను సడలించినట్లు తెలిపారు. భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులను మరింత సులభతరం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఏపీ బిల్డింగ్ రూల్స్ 2017, ఏపీ ల్యాండ్ డెవలప్‌మెంట్ రూల్స్ 2017లో సవరణలు చేస్తూ వేరువేరుగా జీవోలు ప్రభుత్వం జారీ చేసింది.



స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు చేశారు లో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశారు. లే అవుట్లలో రోడ్లకు గతంలో ఉన్న 12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ ప్రభుత్వం సవరణ చేసింది. 500 చదరపు మీటర్లు పైబడిన స్థలాల్లో నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ లు తొలగింపు చేశారు. స్టేట్, నేషనల్ హైవేని ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధన తొలగించారు. లకు సెట్ బ్యాక్ నిబంధనల్లో ప్రభుత్వం మార్పులు వీటితో పాటు మరిన్ని నిబంధనలు సరళతరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. రియల్ ఎస్టేట్ అసోసియేషనల ప్రతినిధులతో చర్చించి తుది నిబంధనలు జారీ చేశామన్నారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకుంటుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలు సంస్కరణలు చేసింది. 15 మీటర్ల కంటే ఎత్తైన బిల్డింగ్ లకు సంబంధించి లైసెన్సుడ్ లో పెడితే అనుమతి వచ్చినట్టే అని స్పష్టం చేశారు. ఈ ప్లాన్ లో ఎక్కడ డీవియేషన్లు ఉన్నా సదరు సర్వేయర్ లైసెన్సు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు పెట్టేలా సవరణ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. లేఅవుట్లలో ప్లాన్ అప్రూవల్ కోసం నుంచి నెలల తరబడి వేచి ఉండకూడదు.

# శేషవాహనంపై స్వామి: సింహవాహనంపై దేవేరి దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పండగలకు నిలయమైన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నెల నెలా ఒక్కొక్క ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండగకు ముందు వచ్చే ఆరుద్రనక్షత్రంలో స్వామికి వేడి నీళ్ళ అభిషేకాలు,



ముక్కోటి ఏకాదశి ఎంతో ప్రధానమైనది. ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి శుక్రవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జాము నుంచి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. శుక్రవారం కావటంతో పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, తెలుగురాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో అతిధులు హాజరయ్యారు. అయితే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని చక్కగా ముస్తాబులు చేశారు. విద్యుత్ దీపాలతో కళ్ళు జిగేలు మనిపించే విధంగా తీర్చి దిద్దారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేశారు. బోయిలు స్వామి అమ్మవార్లను మోసుకుంటూ వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ స్వామి వారిని బంగారు శేష వాహనంపై ప్రతిష్టించారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని బంగారు సింహావాహనంపై ప్రతిష్టించి మేళ తాళాలు మంగళవాయిద్యాలతో గ్రామంలో ఊరేగించారు. ఈ ఉత్సవానికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఆలయ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు, దఫేదార్ భద్రయ్య వెంటరాగా గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హోంగార్డులు జీవా, సురేష్‌లు బందోబస్తును పర్యవేక్షించారు. 30వేల మంది దర్శనం: శ్రీకాళహస్తీశ్వరాలయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు అతిధులుమరో వైపు భక్త జనంతో భోళాశంకరుడు వరాలిచ్చాడు. అధికారులు అందిం చిన సమాచారంమేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం ఈ నేపథ్యంలో దేవాదాయశాఖ కొత్తగా విధించిన నిబంధన మేరకు రూ.200, రూ.50 ప్రవేశ టిక్కెట్లును సుమారు 4వేలమంది కొనుగోలు చేసి ప్రవేశించారు. కాగా రాహుకేతుదోషనివారణ పూజలు సుమారు 2500జరిగాయి. ఇక అభిషేకాలు 45, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 16 జరిగినట్లు వివరించారు.

# డా. ప్రభావతి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత




**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపసభాపతి, ఒకప్పటి ఎంపీ కనుమూరు రఘురామ రాజుఉ పోలీసు కస్టడీ టార్చర్ కేసులో ప్రభావతికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ డా. ప్రభావతి ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సీఐడీ కస్టడీలో తనపై టార్చర్ జరిగిందని నగరంపాలెం పోలీసులకు రఘురామ ఫిర్యాదు చేశారు. రఘురామ ఫిర్యాదు మేరకు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. రఘురామకృష్ణరాజును సీఐడీ వేధించిన కేసులో ఏ5గా ప్రభావతి ఉన్నారు. ప్రభావతి ఆ నివేదికను మార్చి.. ఆయనకు ఎటువంటి గాయాలు అవలేదని నివేదిక ఇచ్చారని పోలీసులు అభియోగం మోపారు. ఇదే కేసులో అప్పట్లో ఇన్వెస్టిగేషన్ అధికారిగా ఉన్న విజయ్‌పాల్ బెయిల్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. అలాగే ఈ కేసులోనే అప్పట్లో రఘురామ కృష్ణం రాజు గుండెపై కూర్చుని పిడిగుద్దులు గుద్దారని, హత్యాయత్నానికి పాల్పడ్డారని గుడివాడకు చెందిన కామేపల్లి తులసిబాబును విచారణకు పిలిపించిన ఒంగోలు ఎస్పీ.. ఆపై ఆయనను అరెస్ట్ చేశారు.

ఈ కేసులో దర్యాప్తు అధికారిగా ఒంగోలు ఎస్పీ వ్యవహరిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి రఘురామ.. గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేయగా నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# ఉద్యోగ నోటిఫికేషన్ల పరీక్ష తేదీలు ప్రకటించిన ఎపిపిఎస్సీ

**విజయవాడ జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ?రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షా తేదీలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఇటీవల ఎనిమిది రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ నోటిఫికేషన్లకు సంబంధించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షా తేదీలను తాజాగా ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి నరసింహమూర్తి ప్రకటన జారీ చేశారు. మెత్తం పరీక్షలను ఈ ఏడాది ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఏపీ టౌన్ ప్లానింగ్ కంట్రీ ప్లానింగ్ సర్వీస్ ఉద్యోగాలకు ఏప్రిల్ 28, 29 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. మెడికల్ అండ్ హెల్త్ సబార్డినేట్ సర్వీసుల్లో లైబ్రేరియన్ పోస్టులకు ఏప్రిల్ 27, 28 తారీకుల్లో పరీక్షలు నిర్వహించనున్నారు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ సర్వీసుకు సంబంధించి అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు ఏప్రిల్ 28, 30 తేదీల్లో పరీక్షలు ఉంటాయి. అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబిల్డ్ అండ్ సీనియర్ సిటిజన్స్ సర్వీసుకు ఏప్రిల్ 27, 28 తేదీల్లో, ఏపీ గ్రౌండ్ వాటర్ సర్వీస్ అసిస్టెంట్ కెమిస్ట్ పోస్టుకు ఏప్రిల్ 28, 29 తారీకుల్లో పరీక్షలు ఉండనున్నాయి.

అలాగే ఏపీ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ సర్వీసులో అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ పోస్టుకు ఏప్రిల్ 28న పరీక్షలు నిర్వహించనున్నారు. ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్ సర్వీసుకు సంబంధించి ఏఎస్ఓ పోస్టులకు ఏప్రిల్ 28, 29 తేదీల్లో పరీక్షలు ఉంటాయి. ఏపీ ఫిషరీ సర్వీసులో ఫిసరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ పోస్టుకు ఏప్రిల్ 28, 30 తేదీల్లో పరీక్షలు ఉండనున్నాయి. ఈ మేరకు ఎపీపీఎస్సీ కార్యదర్శి నరసింహమూర్తి ప్రకటన జారీ చేశారు.

# నకిలీ పెన్షనర్లకు చెక్

### కొన్ని చోట్ల మృతుల పేర్లు సైతం తొలగించని వైనం

**విజయవాడ.జనవరి10, ప్రభాతవార్తప్రతినిధి:** లేని జబ్బులను అడ్డుపెట్టుకుని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పెన్షన్‌ను పొందుతున్న పలువురు నకిలీ లబ్ధిదారులకు చెక్ పెట్టింది. పక్షవాతం, రోడ్డు ప్రమాద బాధితులకు చేతులు, కాళ్లు పడిపోవడం, దెబ్బతినడం సహజం. మంచానికే పరిమితమైన వీరికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు పింఛన్ అందిస్తోంది. వీరికి రెండేళ్లకోసారి రీఅసెస్‌మెంట్ చేయాలి. రాష్ట్రంలో ఇలాంటివారు దీర్ఘకాల వ్యాధి నుంచి కోలుకున్నప్పటకీ పింఛన్ ను యథావిధిగా పొందుతున్నారు. కొన్నిచోట్ల చనిపోయిన వారి పేర్లను తొలగించలేదు. 2010 నుంచి మంచానికి పరిమితమైన కేసులూ ఉన్నాయి. ఎక్కువ కాలం మంచంలోనే ఉంటే రోగుల కాళ్ల కండరాలు బలహీన పడతాయని, అదే విధంగా వీపు భాగంలో పుండ్లు పుడతాయని వైద్యులు తెలపారు. ఇలాంటి లక్షణాలను సులువుగా గుర్తించవచ్చని, వైద్యబృందాలు నిర్ధారణ పరీక్షలకు వెళ్లినప్పుడు కొందరు తమ ఇంట్లో నడుస్తూ కన్పించారని అన్నారు. పక్షవాతం, రోడ్డు, ఇతర ప్రమాద బాధితులు మందులతో కొన్నాళ్లకు సాధారణ స్థితికి వస్తారని, వీరికి రీ అసెస్‌మెంట్ చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ˇక్షవాతం, రోడ్డు ప్రమాద బాధితులకు చేతులు, కాళ్లు పడిపోవడం, దెబ్బతినడం సహజం. మంచానికే పరిమితమైన వీరికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు పింఛన్ అందిస్తోంది. వీరికి రెండేళ్లకోసారి రీఅసెస్‌మెంట్ చేయాలి. రాష్ట్రంలో ఇలాంటివారు దీర్ఘకాల వ్యాధి నుంచి కోలుకున్నప్పటకీ పింఛన్ ను యథావిధిగా పొందుతున్నారు. కొన్నిచోట్ల చనిపోయిన వారి పేర్లను తొలగించలేదు. 2010 నుంచి మంచానికి పరిమితమైన కేసులూ ఉన్నాయి. ఎక్కువ కాలం మంచంలోనే ఉంటే రోగుల కాళ్ల కండరాలు బలహీన పడతాయని, అదే విధంగా వీపు భాగంలో పుండ్లు పుడతాయని వైద్యులు తెలపారు. ఇలాంటి లక్షణాలను సులువుగా గుర్తించవచ్చని, వైద్యబృందాలు నిర్ధారణ పరీక్షలకు వెళ్లినప్పుడు కొందరు తమ ఇంట్లో నడుస్తూ కన్పించారని అన్నారు. పక్షవాతం, రోడ్డు, ఇతర ప్రమాద బాధితులు మందులతో కొన్నాళ్లకు సాధారణ స్థితికి వస్తారని, వీరికి రీఅసెస్‌మెంట్ చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు. పక్షవాతం, రోడ్డు ప్రమాద బాధితులకు చేతులు, కాళ్లు పడిపోవడం, దెబ్బతినడం సహజం. మంచానికే పరిమితమైన వీరికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు పింఛన్ అందిస్తోంది. వీరికి రెండేళ్లకోసారి రీ అసెస్‌మెంట్ చేయాలి. రాష్ట్రంలో ఇలాంటివారు దీర్ఘకాల వ్యాధి నుంచి కోలుకున్నప్పటకీ పింఛన్ ను యథావిధిగా పొందుతున్నారు. కొన్నిచోట్ల చనిపోయిన వారి పేర్లను తొలగించలేదు. 2010 నుంచి మంచానికి పరిమితమైన కేసులూ ఉన్నాయి. ఎక్కువ కాలం మంచంలోనే ఉంటే రోగుల కాళ్ల కండరాలు బలహీన పడతాయని, అదే విధంగా వీపు భాగంలో పుండ్లు పుడతాయని వైద్యులు తెలపారు. ఇలాంటి లక్షణాలను సులువుగా గుర్తించవచ్చని, వైద్యబృందాలు నిర్ధారణ పరీక్షలకు వెళ్లినప్పుడు కొందరు తమ ఇంట్లో నడుస్తూ కన్పించారని అన్నారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
**VISAKHAPATNAM**

Tender Notice No: 2/2024-25/SE(MECH)/EE(MECH)/DB-II/GVMC DT:10.01.2025
**Number of Works:** 1, Value of Works: **Rs.191.15 Crores**
Tender Opening Date: **11.01.2025**, Closing Date: **31.01.2025**
Note: Further details at **http://www.tender.apeprocurement.gov.in**
O/o. the EE (Mech) Cell: 9966333342
**Note:** For any other details required in respect of above Tender Notice, please contact E.E (MECH) @ **www.tender.apeprocurement.gov.in** website
Sd/- Commissioner, GVMC, Visakhapatnam

ఇరవయ్యేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించేవారే యువకులు.

-జార్జ్ వాషింగ్టన్

# కోడి పందాలు

సంక్రాంతివేళ కోడి పందాలకు షరా మామూలే! విశేష ప్రాముఖ్యత ఉంది.అది గ్రామీణ సంప్రదాయానికి ఆటపట్టు. తెలుగు రాష్ట్రాలలో కోడి పందాలు గ్రామీణ సంప్రదాయ మనికకరంటే, ఆ సందర్భంగా జరిగే జూదపు వ్యవహారం చట్టవిరుద్ధమని మరొకరంటారు. ఇలా అనే రెండు వర్గాల వాదనలనూ కాదనలేం. అలా అని ఏ విధంగానూ ఆపలేం. సంక్రాంతి బరిలో కోడి పందాలంటే అదో ఉత్సాహం. ఇలా ఊరికే ఉత్సాహాన్ని ఎవరూ ఆపలేమని ఏనాడో నిర్ధారణ అయిపోయింది. దానిఉనికి కోల్పోకుండా తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుతున్న గ్రామీణ ప్రజానీకానికి కృతజ్ఞతలు చెప్పకుండా ఉండలేము. ప్రధానంగా ఒకప్పుడు గోదావరితీర ప్రాంత ప్రజలకుసంక్రాంతి వేళ ఇది ఓ ఆటవిడుపు సంప్రదా యంగా ఉండేది. కాగా ఇప్పుడు దాదాపు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలకూ విస్తరించింది. గత చరిత్ర చూస్తే 'పందెంకోళ్ల' ఆట కట్టించడం ఎవరికీ వీలుకాలేదు. ప్రభుత్వంలో పాలకులెవరున్నా వాటిని తాము ప్రోత్సహించేది లేదని గట్టిగా చెప్పడమో పోలీసువారి ద్వారా హెచ్చరికలు జారీ చేయడమో తప్ప ఏవిధంగానూ కోడిపందాలు జరుగకుండా నిరోధించలేని పరిస్థితి. ఇదొక సంప్రదాయంలాకాక 'జూద' వ్యసనాన్ని ప్రోత్సహించే విధంగా ఉంటుందని అభియోగాలు, అనుమానాలు తలెత్తినప్పుడల్లా ధర్మాసనాల జోక్యమూ తప్పటం లేదు. ఇదంతా షరామామూలే. ఈ యేడాది ఇంతవరకు తెలుగు రాష్ట్రాలలో తమ పందెం బరులను ముస్తాబు చేసుకుంటున్నారు. అసలు సిసలు కోళ్లను 'పందెం'లోకి పంపాలంటే వాటి పోషణ ఆషామాషీకాదు. వాటిని పోషించడమూ, పందానికి తయారు చేయడానికి ఏ కుక్కుటశాస్త్రమూ అక్కర్లేదు. గ్రామీణులకు వెన్నతో పెట్టిన విద్య. తెలుగునాట ఏగ్రామానికి వెళ్లినా, పందెపు కోళ్ల రెక్కల చప్పుడు వినిపిస్తుంది. సంక్రాంతి తిరునాళ్లంతా ఇదే ముచ్చట. పందెగాళ్ల చేతిలో ఆప్యాయంగా ఒదిగిపోయిన కోళ్లను చూస్తే నిజంగానే ముచ్చటేస్తుంది. సంక్రాంతి వేళ హరిదాసుల కీర్తనలు, భోగి మంటల స్వాగతంతోపాటు పందెంకోళ్ల పిలుపులు మనల్ని అలరిస్తుంటాయి. ఆనక అవే కోళ్లు పందెం బరిలోకి దిగి నువ్వా!నేనా అని పోటీపడితే దాని పౌరుషాన్ని చూసి ఎగిరిగంతేయడమే గ్రామీణ రైతులకు ఆనందాన్నిస్తుంది. అదో క్రీడేతప్ప. ఆటవిక వ్యవహారం కాదని గ్రామవాసులు నమ్మబట్టే కోడి పందాలకు ఇప్పటికీ ఆదరణ ఉంది. పందెం బరిలో దిగాక ఎదురొచ్చే కోడిపై ఎత్తుకు ఎగిరి తన్నడం పందెంకోడి నైజం. పందెం కోళ్లుగా డేగ, పచ్చకాకి, సితువా వంటి జాతులను ఇందుకోసం వినియోగిస్తారు. నిజానికి కోడి పందాలు ప్రాచీన కాలం నాటి సంప్రదాయమే. కానీ ఇప్పుడది ఆధునికత సంతరించుకొంది. ఈ క్రీడలో ప్రాణనష్టమేదీ ఉండదు. కానీ పందెంలో పాల్గొన్నవారు కోట్లాది రూపాయలు పందెంకాస్తారు. పందెం సొమ్ము జమ చేయడంలో కూడా వారిలో ఎలాంటి తిరకాసు ఉండదు. 'మాటంటే మాటే'. కానీ కోట్లాది రూపాయలు చేతులు మారే ఈ ఆటలో ఓడిన వారు ఆస్తులు కోల్పోయిన సందర్భాలు తారసపడుతుంటాయి. ఆయేటికాయేడు పందెం నిబంధనలు మారినా పందెం సొమ్ము పెరుగుతుండడమే ఇక్కడ అభ్యంతరకరంగా చెబుతుంటారు. పందెం ఓడిన వాడు కాని, గెలిచినవాడు కాని ఈ ఆటపై ఎలాంటి ఆరోపణలు చేసిన సందర్భాలు లేవనే చెప్పాలి. కనుక ఎవరినీ నిందించలేం. పందెం బరిలున్నచోట మట్కా, జూదాలు, పందాలుపై పందాలు ఉంటాయి. ప్రపంచ దేశాల్లో సైతం అనాది కాలంనాటి ఇలాంటి పోటీలకు అడ్డుకట్ట వేయడం సాధ్యంకాలేదు. గోదావరిజిల్లాల్లో ప్రధానంగా కోనసీమలో కొబ్బరిచెట్ల నడుమ బరులు ఏర్పాటవుతుంటాయి. ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులు కూడా పాల్గొనడం పందాలాడడం ప్రత్యేకత. సంక్రాంతి బరిలోకి తమ కోడి పుంజును దింపాలంటే దాదాపు ఆరు నెలల నుంచే జాతి కోళ్లను మచ్చిక చేసుకొని దానిపై లక్షలాది రూపాయలు పెట్టుబడిపెడ్తారు. వాటిని పందెంకోళ్లుగా మార్చే ప్రక్రియలో పందెగాళ్లు ఎన్నోతిప్పలు పడాల్సి వస్తుంది. సాధారణంగా తీసుకునే ఆహారానికి రెట్టింపు ఆహారాన్ని తినిపించాలి. దీనికే భారీఎత్తున ఖర్చవుతుంది. ఒక్కో కోడికి లక్ష రూపాయలు ఖర్చవుతుంది. కోడి పుంజుల ఎంపికలో యజమానులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్రత్యేక మేతగా జీడిపప్పు, బాదం,పిస్తాలను ఆహారంగా ఇస్తారు. కొత్తగా విదేశీ పుంజులనుకూడా బరిలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతికి యువజన చైతన్యం చేకూర్చే కబాడీ, ఖోఖో వంటి ఆటలకు ప్రాధాన్యముంటుంది. కోడి పందాల్లో కొత్త పోకడలు రాకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లున్నా గుండాట,పేకాట,మూడు ముక్కలాట వంటి ఆటలు దారితప్పకుండా పోలీసు నిఘా ఏర్పాటుతో పందెగాళ్లకు అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. చట్టబద్ధత ఏదీలేకున్నా తెలుగునాట ఆబాలగోపాలం పందెం బరిలకు ఒకసారైనా వెళ్లి వద్దా మన్న ఉత్సుకత ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా మహిళలు కూడా పందెంబరులకు వచ్చి గోదాలోకి దిగుతున్నారు. పందాలు కట్టారంటే ఎవరైనాసరే అక్కడికక్కడే సెటిల్‌మెంట్ జరిగిపోతుంది. కనుక ఎలాంటి గొడవలుండవు. తెలుగురాష్ట్రాలో ఈ యేడాది కోడిపందాలు దాదాపు 400 కోట్ల రూపాయలమేరకు జరుగుతాయని అంచనా. ఈ నేపథ్యంలో అనుమతులు, నిబంధనలు పెడుతూ వాటిని ఆచరించలేని వారి మీద నియంత్రణ చర్యలు తీసుకుంటూ ఆపైన నిబంధనల ఉల్లంఘన పేరిట కేసులు పెట్టే కన్నా పోలీసులు సంయమనం పాటిస్తే మంచిది.

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



రవీంద్రనాథ్ ఠాగూర్

స్నేహంపై ఆధారపడ్డ వ్యాపారం కన్నా వ్యాపారపరంగా ఏర్పడ్డ స్నేహమే మంచిది.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## పునరావృతం కాకూడదు

జనవరి 8న తిరుపతి పుణ్యక్షేత్రంలో తొలిసారిగా టికెట్ టోకెన్ల కోసంభక్తులు పరుగులుపెడుతుండగా సంభవించినతొక్కిసలాటలో ఆరుగురు మరణించడం విచారకరం. వీరు నిజంగా భక్తులా?ముమ్మాటికీ కాదు. భక్తులే అయితే సంపూర్ణ క్రమశిక్షణను పాటిస్తారు. వీరి నిర్లక్ష్యం వల్ల మరణాలుజరిగితే వెంటనే దేవస్థానం వారిని, పోలీసులను, ప్రభుత్వాన్ని ఆడిపోస్తారు. ఎందెందు వెతికినా అందందే గలడనికదా మనవేదాలు,ఇతిహాసాలు, పురాణాలు అంతిమంగా బోధించేవి.అందరికి అన్నీతెలుసు. అయినా మనం మూర్ఖత్వాన్ని వీడం. అదే మన దౌర్బల్యం. పుణ్యతిథులలో దైవదర్శనం చేసుకోవాలనుకోవడంలో తప్పు లేదు.రేపుఘనంగా జరగబోయే మహా కుంభమేళ ప్రశాంతంగా ఏ ప్రమాదాలు జరగకుండా ముగియాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ట్రాఫిక్ సమస్యలను తీర్చాలి

శేరిలింగంపల్లి మండలం,గోపనపల్లితండానుండి వట్టినాగులపల్లి వెళ్లే మార్గంలో ఎన్‌టిఆర్ నగర్ చౌరస్తాలో ప్రతి రోజు ఉదయం 7.0గంనుండి 11గం వరకు ట్రాఫిక్ ఇబ్బంది గా మారింది. ప్రతిరోజు పనికోసం ఎదురుచూసే అడ్డా కూలీలతో ప్రధాన రహదారి నిండిపోయి, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. ఈ మార్గం గుండా ప్రతిరోజు ఉదయం 8 గం నుండి 11గం వరకు ఎందరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులు, ఓఆర్ఆర్ ద్వారా విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు, వివిధ పాఠశాలలు, కళాశాలల బస్సులు, ఇతర అత్యవసర పనులపైవెళ్లేవారు ప్రయాణంచేస్తారు.ఎన్‌టిఆర్‌నగర్‌చౌరస్తా దాటటానికి సుమారు10ని. నుండి15ని. సమయం పడుతున్నది. విషయంలో హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీస్ విభాగం తగిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్‌విఆర్. కృష్ణ ప్రసాద్ , గోపంపల్లి

## సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం

చిన్నారులే ఏజాతికైనా జాతిసంపద. అటువంటి చిన్నారుల కోసం ఆస్ట్రేలియా గట్టి నిర్ణయమే తీసుకుంది. 16 ఏళ్ల లోపుపిల్లలకు సోషల్‌మీడియా నిషేధించాలని సంకల్పించింది. విద్యార్థులు రోజూ గంటలకొద్దీ కాలాన్ని సోషల్ మీడియా వేదికలపై గడుపుతున్నారు. ఈప్రభావం విద్యార్థుల చదువులపైనే కాక ఆరోగ్యంపై కూడా పడుతుంది.

-సి. చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా

## ప్రీ రిలీజ్ ఈవెంట్స్‌ని ఓ.టీ.టీకి ఇస్తే?

ఒక అభిమానికి సినిమాపై అభిమానం కంటే తన జీవితం, తన కుటుంబం ముఖ్యం. ఈ మధ్యన మన తెలుగు సినిమాల ప్రీరిలీజ్ ఈవెంట్లలలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఈవెంట్స్‌కి వెళ్లినప్పుడో లేక వచ్చేటప్పుడో అభిమానులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఆతర్వాత ఆ హీరోగానీ, నిర్మాత గానీ బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వటం పరిపాటిగా జరుగుతుంది. అందుకే ఈ సినిమాల ప్రీ రిలీజ్ ఈవెంట్స్‌ని కూడా టాక్ షోలవలే చీఫ్ గెస్ట్‌లతో ముందే షూట్ చేసి ఓ.టీ.టీల్లో రిలీజ్ చెయ్యండి. దీని ద్వారా నిర్మాతకు ఈవెంట్స్ ఖర్చులు తగ్గి ఓ.టి.టీ ద్వారా నిర్మాత ఆదాయం పొందవచ్చు. పైగా మన సినిమా ఇండస్ట్రీకిచెడ్డపేరు తెస్తున్న ఇలాంటి ప్రమాదాలను కూడా నివారించవచ్చు. కావున తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు, బస్సులు నడపాలి

తెలుగు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సంక్రాంతికి స్కూల్ పిల్లలకి, ఉద్యోగులకు వరుస సెలవురావడంతో పండుగకు పట్టణ ప్రాంతాలనుండి సొంతఊర్లకు ప్రయాణమైనారు.ఇప్పటికే బస్టాండ్, రైల్వే స్టేషన్లు జనాలతో రద్దీగా మారాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా రైలు బస్సులు నడపాలి. పండుగవేళ సురక్షితంగాఇంటికి చేరుకునేలా ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సమాచారాన్ని ప్రభుత్వాలకు అందించి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## ఆడపిల్లలు జాగ్రత్త

నేడు సోషల్ మీడియా విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఫేస్‌బుక్ ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్ వాడకం అధికమైపోయింది. వీటివల్ల కొత్త స్నేహాలు,పరిచయాలు పెరిగిపోయాయి. మొదట్లో నమ్మకం కలిగించేలా ప్రవర్తిస్తూ తరువాత తమ అసలు రూపాన్ని చూపెడుతున్నారు.ముఖ్యంగా అబ్బాయిలు స్నేహం ముసుగులో ఫోటోలు సంపాదించి ఆపై అమ్మాయిలని వేధిస్తున్నారు, బెదిరిస్తున్నారు. కొందరుఅమ్మాయిలు మానసికక్షోభని అనుభవిస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. కన్నవారికి శోకాన్ని మిగులుస్తున్నారు. ముందుజాగ్రత్తతో వ్యవహరించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భక్తులను బలిగొన్న పెద్దల నిర్వాకం!

**తిరుమల దేవునికి విఐపిల పోటు రానురాను పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం.సామాన్య భక్తుల కంటే విఐపిల సేవలోనే తరిస్తున్నారనే విమర్శలు న్నాయి. మరొకపక్క టిక్కెట్ల మీద టిక్కెట్లు పెడుతూ దర్శ నాలను సామాన్యులకు దూరం చేస్తున్నారు. ప్రపంచంలోనే సంపన్నుడైన తిరుమల వెంకన్నకు నిధుల కొరత ఉన్నట్లు అంతా వ్యాపారంగా మార్చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి ఒకే రోజు ఉంటుంది. కానీ పదిరోజులపాటు ముక్కోటి ఏకాదశి పర్వ దినం దర్శనాలు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇది ఏ శాస్త్రంలోఉందో? ఆగమశాస్త్ర పండితులు దీనిని ఎలా అంగీకరించారో, ఆమోదముద్ర వేశారో అర్థంకాదు. శ్రీరంగంలో ముందు పది, వెనుకపది రోజులు ముక్కోటి ఏకాదశి పండుగ ఉన్నా ఆ సంప్రదాయ పద్ధతులు వేరు, తిరుమలలో వేరు.**

దామెర్ల సాయిబాబ

'నీ చేతన్ నాచేతన్ వరమడిగిన కుంతిచేతన్ వాసవి చేతన్, ధరచేతన్, శల్యుడిచేతన్, అరయంగా కర్ణుడీల్గే ఆరుగురిచేతన్" అన్నట్లు తిరుపతి వెంకన్న భక్తుల మరణాలకు కారకులెందరో, కారణాలెన్నెనో ఉన్నాయి. ఎవరి పాత్ర ఎంత? ఎవరెవరి నిర్లక్ష్యం పాలెంత? వంటి సందేహాలతో పాపం తమనెత్తిన పడకుండా నెట్టివేసేందుకు ఎవరి వంతు వారు ప్రయత్నం చేస్తున్నారు. తాము భక్తుల సేవలో తరిస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దల మాటలు, చేష్టలు చూసి ఆదేవదేవుడే విస్తుపోతూ ఉండొచ్చు. పవిత్రమైన తిరుమల వెంకన్న సన్నిధిలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలు, మోసాలు, భక్తులపాట్లు గూర్చి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. తమకు పెద్ద పెద్ద సూట్లు, ఏసి గదులు, సౌకర్యాలు కావాలని భక్తులు కోరుకోవడం లేదు. చెట్లకిందైనా ఉంటాం, ఫుట్‌పాత్‌లమీదైనా ఉంటాం కానీ కన్నులారా ఏడుకొండల స్వామిని దర్శించుకొనే అవకాశం కల్పించండి చాలు అదే పదివేలని అభ్యర్థించే సామాన్య భక్తుల విజ్ఞప్తులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. ప్రస్తుతం తిరుపతి వెంకన్నను ముక్కోటి పర్వదినాన దర్శించుకుందామని వచ్చిన భక్తుల్లో ఆరుగురు చనిపోగా, మరో నలభైమంది వరకుగాయపడ్డారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మరి కొందరు మంత్రులు హుటాహుటిన తిరుపతికి వచ్చి బాధితులను పరామర్శించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, కొందరు అధికారులపై చర్యలు తీసుకోవడం కొంతలో కొంత ఊరట. న్యాయవిచారణకు కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు.న్యాయ విచారణతో ఏదో జరుగుతుందని, బాధ్యులపై చర్యలు తీసుకొని, మళ్లీ ఇటువంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా చూస్తారని నమ్మకం ఎవరికీలేదు. అయితే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధైర్యంగా తప్పు జరిగిందని, క్షమించ మని బహిరంగంగానే ప్రకటించడం ఆయన హుందాతనాన్నే స్పష్టం చేస్తున్నది. అంతేకాదు శుక్రవారం పిఠాపురంలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ జరిగిన సంఘటనకు బాధ్యత వహిస్తూ టిటిడి ఛైర్మన్, ఇఓ, జాయింట్ ఇఓలు, ధర్మకర్తలందరూ క్షమాపణ చెప్పాలని కోరారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం ఇది మొదటిది కాదు. ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా ఎన్నో జరిగాయి, జరుగుతున్నాయి. ఎంతోమంది అమాయ కులు ఇలాగే బలైపోయారు. విజయవాడలో గతంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐదుగురు భక్తులను పరలోకానికి పయనం కట్టించారు.కృష్ణాపుష్కరాల సందర్భంలో వంతెన కూలి ఐదుగురు భక్తులు మరణించగా దానిపై విచారణకు ఆదేశించారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆనాటి పాలకులు హామీఇచ్చారు. ఆ చర్యలేమైనాయో, ఎవరిమీద చర్యలు తీసుకున్నారో కృష్ణమ్మ తల్లికే ఎరుక. ఆ తర్వాత తెలుగుదేశం కాలంలో గోదావరి పుష్కరాల సమయంలో కూడా తొక్కిసలాట జరిగి 27 మందికిపైగా మరణించగా గాయపడ్డారు.ఆనాడు కూడా ఇదేపరిస్థితి. విచారణ,దర్యాప్తు పేరుతో కాలం గడిపి చివరకు ఎవరిమీద చర్యలు తీసుకున్నారో గోదావరి తల్లికి కూడా తెలియకపోవచ్చు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి పటిష్టమైన చర్యలు తీసుకుంటే మళ్లీమళ్లీ సంఘటనలు చోటు చేసుకునేవి కాదు.మొన్న బుధవారంసాయంత్రం ఏడుగంటల నుంచి తోపులాటలు మొదలయ్యాయి. జీవకోన, బైరాగి పట్టెడ, శ్రీనివాసం, అలిపిరి తదితర నాలుగు ప్రాంతాల్లో తొక్కిసలాటలు మొదలయ్యాయని చెప్పవచ్చు.

### ఒక్క మాట

గురువారం ఉదయం నుండి టోకెన్లు ఇస్తామని టిటిడి ప్రకటించడంతో బుధవారం ఉదయం నుండే పెద్దఎత్తునభక్తులు తరలివచ్చారు. సాయంత్రానికే ఆ ప్రదేశాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీనివాసం సముదాయం వద్ద టోకెన్లు తీసుకునేందుకు వేచి ఉన్న భక్తుల్లో సేలంకు చెందిన మల్లిక అనే మహిళ తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆమె ఊపిరాడక అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో క్యూలైన్ నుంచి బయటకు తీసుకువచ్చిన ఆమె భర్త కృష్ణన్ ఆమెను అంబులెన్స్‌లో రూయాఆస్పత్రికి తరలించే సమయంలో ఆమె మార్గమధ్యంలోనే మృతిచెందింది. ఇక ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో బైరాగి పట్టెడలోని రామానాయుడు జెడ్పీఉన్నత పాఠశాలలో మళ్లీ తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఈ తోపులాటలో కింద పడిపోయి అపస్మారక స్థితికిలోకి వెళ్లిన లావణ్యస్వాతిని బయటకు తీసుకువచ్చేక్రమంలో మెయిన్ గేట్‌తీయడంతో ఒక్కసారిగా తీవ్రస్థాయిలో తొక్కిసలాట జరిగింది. వెనుక ఉన్న చిన్నగేటు ద్వారా ఆ మహిళను బయటకు తీసుకువెళ్లి ఉంటే ఈపరిస్థితి వచ్చేది కాదంటున్నారు. కౌంటర్లవద్ద తాగునీరు, పాలు, అల్పాహారం లాంటి ఏర్పాట్లు చేయకపోవడం పెద్ద లోపంగానే చెప్పొచ్చు. ఉదయం నుంచి వారు ఆకలితో అలమటించి నీరసించిపోయినా క్యూలో నుంచి పక్కకు వెళ్లితే వెనుకబడిపోతామనే భయంతో అక్కడినుంచి కదలకపోవడంతో ముఖ్యంగా చంటి పిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు గంటల తరబడి వేచి ఉండడంతో నరకం అనుభవించారనే చెప్పొచ్చు. మహిళలకు కనీసం మొబైల్ టాయిలెట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. టిటిడికి నిధుల కొరతలేదు.దాదాపు పన్నెండువేల మందికిపైగా సిబ్బంది ఉన్నారు. ధర్మకర్తల మండలి ఉంది. ఎవరూ ఈ భక్తులను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ముక్కోటి ఏకాదశి పండుగ ఏదో ఈ ఒక్క ఏడాది వచ్చేది కాదు. ఆకస్మికంగా వచ్చేది కూడా కాదు. ప్రతి సంవత్సరం వస్తున్నదే. అందుకే ఇది ఊహించని పరిణామం కాదు. మొత్తం పదిరోజులపాటు లక్షలాది మంది భక్తులు వస్తారన్నది భక్తులకు తెలియందికాదు. ఏర్పాట్లపై సమీక్షలు సమావేశాలకు కొదవలేదు. ఏకాదశి శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు. ఉత్తరద్వారం ద్వారా ఆ దేవుణ్ని దర్శించుకోవాలన్న తపనతో, ఆర్తితో, భక్తితో ఆకాంక్షతో వచ్చేవారిని ఎన్ని కష్టాలకు గురిచేస్తున్నారో ఒక్కసారి పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. అన్నింటికంటే మించి జరిగిన సంఘటనకు సంబంధించి అధికారుల మధ్య సమన్వయం లేదనేది స్పష్టంగాకనిపిస్తున్నది. టోకెన్ల కేంద్రాలకు భారీ ఎత్తున భక్తులు చేరుకున్న విషయం టిటిడి పెద్దలు తెలుసుకోలేదా? తెలిసినా నిర్లక్ష్యంచేశారా? టిటిడికే ప్రత్యే కంగా విజిలెన్స్ విభాగంఉంది. లెక్కకుమించిన పోలీసు బలగాన్ని మొహరించారు. అయినా ఎందుకు విఫలమయ్యారు. ఇక తిరుమల దేవునికి విఐపిల పోటు రానురాను పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం.సామాన్య భక్తుల కంటే విఐపిల సేవలోనే తరిస్తున్నారనే విమర్శలు న్నాయి. మరొకపక్క టిక్కెట్ల మీద టిక్కెట్లు పెడుతూ దర్శనాలను సామాన్యులకు దూరం చేస్తున్నారు. ప్రపంచంలోనే సంపన్నుడైన తిరుమల వెంకన్నకు నిధుల కొరత ఉన్నట్లు అంతా వ్యాపారంగా మార్చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి ఒకే రోజు ఉంటుంది. కానీ పదిరోజులపాటు ముక్కోటి ఏకాదశి పర్వదినం దర్శనాలు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇది ఏ శాస్త్రంలో ఉందో? ఆగమశాస్త్ర పండితులు దీనిని ఎలాఅంగీకరించారో, ఆమోదముద్ర వేశారో అర్థంకాదు. శ్రీరంగంలో ముందు పది, వెనుకపది రోజులు ముక్కోటి ఏకాదశి పండుగ ఉన్నా ఆ సంప్రదాయ పద్ధతులు వేరు, తిరుమలలో వేరు. దీనికి తోడు టిటిడిలో అందులో గత నాలుగైదు నెలలుగా టిటిడి ఉన్నతాధికారుల మధ్యఉన్న అభిప్రాయ బేధాలతో మూడు గ్రూపులుగా విడిపోయాయనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. మొన్న ముఖ్యమంత్రి సమీక్షాసమా వేశంలో కూడా ఇవి బయటపడ్డట్టు వార్తలు వెలువడ్డాయి. సమన్వయలోపం స్పష్టంగా బయటపడుతున్నది. ముఖ్యంగా ఈవో కొంత మేరకు నీతిమంతుడయిన అధికారిగా పేరున్నా ఇలాంటి సంఘటనలతో ఆయన సమర్థత ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక పోలీస్ విభాగం అవసరానికి మించిన సిబ్బందిని నియమించినా వారితో సమర్థవంతంగా పని చేయించుకోలేకపోయారు. ఫలితంగా ఆరు నిండు ప్రాణాలు బలైపోయాయి. ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి జాగ్రత్తలు అవసరమో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో గతంలో ఎలా చేసారో? అవన్నీ రికార్డు రూపంలో ఉన్నాయి. ఏదిఏమైనా ఈచావులకు తిలాపాపం తలాపిడి కెడు అన్నట్లు పాలకవర్గంతోపాటు పోలీసులు,టిటిడి అధికారులు బాధ్యులు కాకతప్పదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి సందర్భా లకు సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళికలు తయారు చేసి వాటి అమలుకు త్రికరణ శుద్ధిగా, సమన్వయంతో పని చేయాలి. ●

# జైలు వ్యవస్థలో సంస్కరణలు అవసరం



డా.కోలాహలం రామ్ కిశోర్

నేరం అనేది చట్టాలను ఉల్లంఘించి వ్యక్తిగతులు లేదా సమూహాలు చేసే చర్యలు. ఇవి సమాజానికి లేదా ప్రభుత్వానికి హానికరమవుతాయి. చిన్న చట్టల ఉల్లంఘనల నుంచి ఘోర నేరాల వరకు, ప్రతి చర్యకు న్యాయబద్ధమైన పరిష్కారం అవసరం. నేరాల మూల కారణాలను అర్థం చేసుకోవడం,జైలు వ్యవస్థలను విశ్లేషించడం, అలాగే వాటి సంస్కరణలపై దృష్టి పెట్టడం ద్వారా సమాజాన్ని మరింత న్యాయసమ్మతమైనదిగా తీర్చి దిద్దవచ్చు. నేరాలకు పలు కారణాలున్నాయి. ఆర్థిక అసమానతలు, సామాజిక వివక్ష, పేదరికం, కుటుంబ సమస్యలు, మానసిక ఆరోగ్య సమస్యలు నేరాలకు కారణమవుతాయి. అవినీతి, బలహీన పాలన, ఇతర రాజకీయ, వ్యవస్థాపిత సమస్యలు కూడా దీనికి దోహదం చేస్తాయి. సమాజంలోని ఈ కారణాలను సమర్థవంతంగా పరిష్కరించగలిగితే, నేరాలను దాదాపు తగ్గించవచ్చు. భారతదేశంలో జైలు వ్యవస్థలు ప్రత్యేకమైన విధానాన్ని అనుసరిస్తాయి. సెంట్రల్ జైలు, జిల్లా జైలు, ఉపజిల్లా జైలు, ప్రత్యేక జైలు, ఓపెన్ జైలు వంటి వివిధ రకాలుగా విభజించబడిన జైళ్లు ఖైదీల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి. అయితే, జైళ్లలోని భద్రతా వ్యవస్థలు పకడ్బందీగా ఉండటం అనివార్యం. సీసీటీవీలు, బయోమెట్రిక్ సిస్టమ్లు, సాంకేతిక పరికరాల సహకారంతో భద్రత మెరుగవుతుంది. ఖైదీల వర్గీకరణ కూడా నేరాల తీవ్రత, వయస్సు, ఇతర అంశాల ఆధారంగా నిర్వహించబడుతుంది.



హింసాత్మక నేరస్తులు, ఆస్తినేరస్తులు, తెల్లకోటు నేరస్తులు, భయోద్భోధకులుగా వీరిని వర్గాలుగా విభజించవచ్చు. ఈ విభజన జైలు నిర్వహణకు, పునరావాసానికి అనుకూలంగా ఉంటుంది. అయితే, భారతదేశంలోని జైలు పరిస్థితులు చాలావరకు సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఎక్కువ జనసాంద్రత, పునరావాస కార్యక్రమాల లోపం, వైద్య సదుపాయాల కొరత వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తున్నాయి. సిబ్బంది ప్రవర్తనలో అవినీతి, హింస కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఖైదీలు సాధారణంగా వారి జీవన పరిస్థితులు మెరుగుపర్చాలని, అలాగే న్యాయ సహాయం అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నారు.సహఖైదీల ప్రవర్తన కూడా ఖైదీల జీవితంపై ప్రభావాన్ని చూపుతుంది. కొన్నిసార్లు ఇది మానసిక మద్దతు అందించినప్పటికీ, కొన్ని సందర్భాల్లో చెడు అలవాట్లు ఒత్తిడి పెంచుతుంది. ఖైదీల పునరావాసం కోసం, వారి చుట్టూ సానుకూల వాతావరణాన్ని కల్పించడం అత్యవసరం. జైలువ్యవస్థ సంస్కరణల కోసం కొన్ని ముఖ్యమైన సూచనలు ఉన్నాయి. ఆధునికీకరణ ద్వారా వసతులు మెరుగుపరచడం, వైద్య సేవలు, విద్యా అవకాశాలను పెంపొందించడం, సిబ్బందికి మానవ హక్కులపై శిక్షణ ఇవ్వడం, ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర పర్యవేక్షణను ఏర్పాటు చేయడం ముఖ్యమైన మార్గాలు. ఈ చర్యలు జైలు వ్యవస్థను మరింత సౌకర్యవంతం చేస్తాయి. సమాజంలోని నేరాలు, వాటి మూలకారణాలు, జైలు వ్యవస్థల పనితీరుపై సరైన అవగాహన చర్యలు తీసుకుంటే, న్యాయం పునరావాసాన్ని సమతుల్యం చేయడం సాధ్యమవుతుంది. ఈ మార్గంలో వ్యవస్థల పునర్నిర్మాణం సమాజ పురోగతికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ●

# ఆర్థికాభివృద్ధిలో యువ వనరుల పాత్ర



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారిశాతం పెరగడంయువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశానిస్పృహలతో పనిపాటలేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతినిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లే కదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే అయితే శ్రమ ఒకటే సరిపోదు వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకుముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతి యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురికాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతోకాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీససంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడంలేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం,జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలనయువతకు అనుకూలమైన, కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతతో దేశం మెరిసిపోతుంది.ఎందుకనగా ఇంజనీరింగ్ పట్టభద్రుల కూడా సగానికిపైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతోకొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలో



24శాతం, అమెరికాలో 52శాతం, యునైటెడ్ కింగ్డమ్ 68 శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80శాతం, సౌత్ కొరియాలో 96శాతం శ్రామికులకు పూర్తినైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశంలో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులున్నారు. కావున మనదేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచ దేశాలలో ఎక్కువగా యువత ఉన్నదేశంమనది. 360 మిలియన్ల యువశక్తి దేశంలో ఉన్నదని అంచనా.మేక్ ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్‌ప్రకారం రాబోయే 20 సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మికశక్తినాలుగు శాతం తగ్గుతుండగా, మనదేశంలో మాత్రం 32శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభా ఆర్థిక వ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68శాతం జనాభా దేశంలో 15సంవత్సరాల నుండి 64సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశజనాభా 142.8 కోట్లు మందితో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నాం. నేడు మొత్తం జనాభాలో 54 శాతం కంటే ఎక్కువ మంది 25 సంవత్సరాల లోపలవారే. 25శాతం జనాభా 14 సంవత్సరాలలోపు వారు. 18శాతం జనాభా పది సంవత్సరాల నుండి 19 సంవత్సరాల మధ్య వయసు వారు. 26 శాతం జనాభా 10 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల మధ్యవారే. కేవలం ఏడు శాతం జనాభా వారు మాత్రమే 65 సంవత్సరాల పైబడిన వారు. ఈ విధంగా మన జనాభా ఎక్కువ శ్రామిక శక్తిని కలిగి ఉన్నందున దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించ లేనందువలన ఉపాధిరంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాల అభివృద్ధి శిక్షణపొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి.అప్పుడే మన దేశంమూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు. యునెస్కో లెక్కల ప్రకారం మన దేశంలో సైన్స్‌అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్‌కోర్సులు చేస్తున్నవారు ప్రపంచంలోనే ఎక్కువ. సేవల రంగాలకు సంబంధించిన విద్యాసాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్నవారు మనదేశంలో 26 మిలియన్లు దాటారు తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను చేయవచ్చును. అలా చేయకుండా మన ప్రభుత్వం ఈ వస్తువులను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. చైనా ఈ విషయంలో యువతకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ఇలాంటి వస్తు ఉత్పత్తిని విరివిగా తయారు చేసి ప్రపంచ మార్కెట్లో తనదైన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. మన మేకిన్ ఇండియా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మారింది. వాటి ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు పెట్టుబడులుపెడితే మానవ వనరులను ఉపయోగించుకుంటే నిరుద్యోగ సమస్య నిర్మూలించి వివిధ వస్తువులను ఉత్పత్తిని చేయవచ్చును. అప్పుడే యువతకు భవిత ఉంటుంది. జనాభా నిధిని మనం ఇప్పుడైనా దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలి. ●

# భారత్ ఆర్థికవృద్ధి 6.6%

## దక్షిణాసియా వృద్ధి 5.7%
## ఐక్యరాజ్యసమితి ఆర్థిక నివేదిక



**న్యూయార్క్, జనవరి 10:** భారత్ ఆర్థికవ్యవస్థ 2025 ఆర్థిక సంవత్సరంలో 6.6శాతం ఆర్థిక వృద్ధిని నమోదుచేస్తుందని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ప్రైవేటురంగంలో వినియోగ వ్యయం పెరగడం, పెట్టుబడులరాకతో ఆర్థికవృద్ధి ట్రాక్‌లో పడుతుందని సమితి నివేదికలో పొందుపరిచింది. అలాగే దక్షిణాసియాలో ఆర్థికవృద్ధి ఈ ఏడాది పటిష్టమైన పనితీరుతో మరింత ముందుకువెళుతుందన్నారు. ప్రపంచ ఆర్థికపరిస్థితి, ప్రగతి సూచీ 2025పేరిట సమితి విడుదలచేసిన ఆర్థిక నివేదికలో సమీపభవిష్యత్తులో దక్షిణాసియా మరింత ముందుకుపోతుందన్నారు. 2025లో దక్షిణాసియా ఆర్థికవృద్ధి 5.7శాతంగా ఉంటుందని, 2026లో 6శాతంగా ఉంటుందని ప్రకటించింది. భూటాన్,నేపాల్, శ్రీలంకల్లో ఆర్థికరికవరీ కనిపిస్తున్నందున వృద్ధి పెరుగుతుందన్నారు. అదేక్రమంలో భారత్ ఆర్థికవ్యవస్థ2024లో 6.8శాతంగా ఉందని, 2025లో 6.6శాతంగా ఉంటుందని వివరించింది. 2026లో కూడా 6.8శాతం వృద్ధిని సాధించవచ్చని అంచనావేసింది. దక్షిణాసియా ప్రాంతంలో భారత్ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన దేశం అని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రైవేటురంగ వినియోగం, పెట్టుబడులు శరవేగంగా పెరగడంవల్లనే ఆర్థికవృద్ధిపెరుగుతోందని, దీనికితోడు మౌలికవనరుల అభివృద్ధికి వ్యయం కూడా పెరుగుతున్నదని, దీనివల్ల ఉపాధిరంగం మెరుగుపడి రానున్న కాలంలో మరింత వృద్ధి ఉంటుందన్నారు. కొన్ని కేటగిరీల్లో వృద్ధి ఉందని, ఎగుమతుల్లో కూడా పటిష్టంగా వృద్ధి కనిపిస్తోందని అంచనావేసింది. ఫార్మా రంగం, ఎలక్ట్రానిక్స్ రంగాలు భారత్‌లో ఆర్థిక కార్యకలాపాలకు దిక్సూచిగా నిలిచాయన్నారు. ఇక సరఫరాపరంగా ఉత్పత్తిరంగంలో మరింతగా విస్తరణ కొనసాగుతోంది. సేవలరంగం కూడా రికవరీ అవుతున్నందున భారత్ ఆర్థికవృద్ధి మరింత పెరుగుతుందన్నారు. దీనికితోడు గత ఏడాది రుతుపవనాలు కూడా సకాలంలో వచ్చాయి. వేసవి పంటలు కూడా అన్ని మేజర్ పంటలు కూడా మంచి దిగుబడులు సాధించడంతో వృద్ధి మరింత పెరిగిందని ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. ఇక తూర్పు, దక్షిణ ఆసియా దేశాల్లో దేశీయంగా విదేశీ పెట్టుబడులు కొత్త సరఫరాచెయిన్‌లు పెరిగాయి. ప్రత్యేకించి ఇండియా, ఇండోనేసియా, వియత్నాం ప్రాంతాల్లో ఎక్కువ ఉన్నాయి. భారత్‌లో ప్రభుత్వ రంగం కీలకపాత్ర పోషిస్తోంది, భారీస్థాయిలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు ప్రారంభించింది. భౌతికంగాను, డిజిటల్ కనెక్టివిటీ, సామాజిక మౌలికవనరులు, అంటే పారిశుధ్యం మెరుగుదల, మంచినీటిసరఫరాలు వంటివి మెరుగుపడటం వృద్ధికి దోహదంచేసాయి. 2025లో కూడా పటిష్టమైన పెట్టుబడులు వృద్ధి కనిపిస్తుందని అంచనావేసింది. ఇక రిటైల్‌ద్రవ్యోల్బణం భారత్‌లో 2024లో 4.8శాతంగా ఉంది. 2025లో 4.3శాతానికి తగ్గుతుందని అంచనా. రెండునుంచి ఆరుశాతం మధ్యంతర లక్ష్యంతో రిజర్వుబ్యాంకు లక్ష్యాలకు అనుగుణంగానే ఉంటుందని ఐక్యరాజ్యసమితిప్రకటించింది. ఇంధన ధరలు తగ్గడం కూడా ద్రవ్యోల్బణంపై ప్రభావం పడుతుంది. ప్రతికూల వాతావరణాలు కొంతమేర కూరగాయలు, తృణధాన్యాలు, ఇతర గింజ ధాన్యాలపై ప్రభావంచూపించాయి. దీనివల్ల జూన్, సెప్టెంబరునెలల్లో టోకు ధరలసూచీ ద్రవ్యోల్బణం పెరుగుదలకు బీజం పడింది. చైనా, భారత్, మెక్సికో వంటి దేశాలు పెట్టుబడుల్లో వృద్ధిని నమోదుచేస్తే ఆఫ్రికా దేశాలు మాత్రం పరిమిత పెట్టుబడులనే సాధించుకోగలిగాయి. దీనివల్ల ఎక్కువ రుణ చెల్లిపుల భారం కూడా వాటిని సతాయిస్తోంది. ఇక పశ్చిమాసియా దేశాల్లో తక్కువ పెట్టుబడుల వృద్ధి ఉంది. చమురు రాబడులు తగ్గడమే దీనికి కారణం. ఇక ప్రపంచ ఆర్థికవృద్ధి 2025లో 2.8శాతం, 2026లో 2.9శాతంగా ఉంటుందని 2023లో 2.8శాతం మాత్రమే నమోదయిందని ప్రకటించింది. యూరోపియన్ యూనియన్‌లో స్వల్ప రికవరీ ఉంటుందని,చైనా, అమెరికాల్లో మాత్రం భారీ వృద్ధి కనిపిస్తుందని తెలిపింది. ఇక బ్రిటన్‌లో మంచి పనితీరు ఉందని, అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో అంటే ఇండియా ఇండోనేసియా వంటి దేశాల్లోకూడా భారీ వృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. 2024లో చైనాలో అయితే 4.9శాం వృద్ధి ఉంటే 2025లో 4.8 శాతం ఉంటుందని తెలిపింది. ఇక పట్టణాల్లో నిరుద్యోగిత 6.6శాతంగా ఉంది. 2023లో 6.7శాతంగా ఉన్న సంగతి తెలిసిందే.

ఇక మహిళాకార్మిక మార్కెట్ భాగస్వామ్యం దేశంలో లింగవివక్ష కూడా ఎక్కువ తేడాతో ఉన్నట్లు తెలుస్తోంది. వాతావరణ పరిస్థితుల ప్రభావం కూడా దక్షిణాసియాపై ఎక్కువ ఉంది. 2024 మొదటి అర్ధభాగంలో ఈ పరిస్థితి కనిపించింది. బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లో వేసవి వడగాడ్పులు, కరువు, అకాల వర్షాలు కొంతమేరపంట దిగుబడులను అక్కడక్కడా దెబ్బతీసాయి. దీనివల్ల ఆహార ఉత్పత్తుల ధరలు పెరిగాయి.



## ఇండియా కూటమి తాత్కాలికం కాదు..శాశ్వతం
### జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లా

**జమ్ము, జనవరి 10:** విపక్ష పార్టీల ఆధ్వర్యంలో సంఘటితంగా ఏర్పడిన ఇండియా కూటమి కేవలం ఎన్నికలకోసం ఏర్పాటయింది కాదని, విద్వేషానికి వ్యతిరేకంగాను, భారత్‌ను మరింత శక్తివంతంచేసేందుకు ఏర్పాటయిందని మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లోని ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం కేంద్రంతో ఘర్షణ వైఖరితో ఉండబోదని రాష్ట్రసమస్యలు పరిష్కరించుకునేందుకు కేంద్రంతో కలిసి పనిచేస్తుందని ఫరూక్ అన్నారు. కొట్లాటలకు మేం వెళ్లబోమని అది మా వైఖరికూడా కాదని ఎవరైతే కొట్లాటకు దిగాలనుకుంటున్నారో వారు చేసుకోవచ్చని మాజీ సీఎం అన్నారు. పార్టీ లోక్‌సబ ఎంపి ఆగారుల్లా ఒక టివి ఇంటర్వ్యూలో ఒమర్ అబ్దుల్లా జమ్ముకాశ్మీర్‌ప్రజల ఆకాంక్షలనుంచి దూరంగా ఉండకూడదని ఢిల్లీకి ప్రతినిధిగా ఎంతమాత్రం కొనసాగకూడదని చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఇండియాకూటమి శాశ్వత కూటమి అని ప్రతిరోజు, ప్రతి కదలికతోను ముడిపడి ఉంటుందని అన్నారు. ఇండియాబ్లాక్‌లో వస్తున్న అభిప్రాయ బేధాలపైనా స్పందించారు. ఆప్, కాంగ్రెస్ పార్టీలు వేరువేరుగా ఢిల్లీలో పోటీచేయడంపైనా మాట్లాడారు. జమ్ముకాశ్మీర్‌లో ద్వంద్వ పాలన వ్యవస్థ, మహాకుభ్, తిరుపతి తొక్కిసలాట వంటి అన్నింటిపైనా ఫకూర్ స్పందించారు. జమ్ముకాశ్మీర్‌లో నిరుద్యోగంపై ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఈప్రాంతంలో ఇదే పెద్దసమస్య అని అన్నారు. నిరుద్యోగం తీవ్రస్థాయిలో ఉంటే ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్నారు. ఆసుపత్రులు, స్కూల్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయని, మనకు ఉపాధ్యాయులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ఎంతోమంది అవసరమని వీటికి భిన్నంగా అనవసర యుద్ధాలకు దిగడం ఇపుడు శ్రేయస్కరం కాదన్నారు. తననేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ బిజెపితో కొట్లాటకు దిగే దోరణితో లేదని, అయితే కేంద్రం కూడా రాష్ట్రప్రభుత్వానికి మద్దతుగా నిలిచి రాష్ట్ర సమస్యలపై తోడ్పాటునివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా న్యూఢిల్లీ ప్రభావానికి లోనవుతున్నారన్న వ్యాఖ్యలను ఖండించారు. ప్రజలతో ఎన్నుకోబడిన వ్యక్తి ఒమర్ అబ్దుల్లా అని ఎవరి సూచనల మేరకు పనిచేయాల్సిన అవసరం లేదన్నారు. సీఎంగా తన సొంతబాణీతో వెళతారన్నారు. ఎవరికైనా సందేహాలుంటే అలాంటి అపోహలనుంచి బయటికి రావాలన్నారు. పండుగల సమయంలో తొక్కిసలాటలు లేకుండా చర్యలు తీసుకోవాల్సింది అధికార యంత్రాంగం ప్రభుత్వాలేనని ప్రజలకు మరింత భరోసా కల్పించాలని అన్నారు. ప్రార్థనామందిరాలవద్ద ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మహాకుంభ్‌లో కూడా ఎలాంటి అనుచిత సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇండియాకూటమి శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటయిందని, ఎవరికైనా అనుమానాలంటూ వాటిని వదిలేయాలన్నారు.


# ఎన్జీటీ రూ.760 కోట్ల జరిమానాను నిలిపివేసిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, జనవరి 10:** జాతీయ హరిత ట్రిబ్యునల్ రాజస్థాన్‌ప్రభుత్వంపై వేసిన 760 కోట్ల జరిమానాను సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. పర్యావరణ పరిరక్షణలో రాజస్థాన్‌ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలం అయిందని, శుద్ధిచేయని వృధా పదార్థాలను అలాగే వదిలివేసిందని ఎన్జీటీ ఈ భారీ జరిమానా వేసింది. ఈ ఉత్తర్వులపై సుప్రీంను ఆశ్రయించిన రాజస్థాన్‌కు ఊరటలభించింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, కెవి విశ్వనాథన్‌లుఈ పిటిషన్‌ను విచారించారు. అదనపు అడ్వకేట్ జనరల్ శివ్ మంగల్‌శర్మ తన వాదనలు వినిపిస్తూ ఎన్జీటీ 113.10 కోట్ల జరిమానా వేయడంతోపాటు నెలరోజుల్లోపై చెల్లించాలని చెపుతూ షోకాజ్ నోటీసులు ఇచ్చిందని, ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శిలను ప్రాసిక్యూషన్ చేస్తామని బెదిరిస్తోందని వాదించారు. ఈ భారీ జరిమానా ఏకపక్షంగా విధించిందని, రాష్ట్రప్రభుత్వం దాఖలుచేసిన పత్రాలు పరిగణనలోనికి తీసుకోలేదని వాదించింది. పర్యావరణ మార్గదర్శకాలను సవ్యదిశలోనే పాటిస్తున్నప్పటికీ ఎన్జీటీ భారీ జరిమానాలువేయడం సరికాదన్నారు. రాష్ట్రం ఇప్పటికే 4712.98 కోట్ల రూపాయలు మురుగునీటి వృధా శుద్ధికి వినియోగిస్తోందని, 2872.07కోట్లు ఘన వ్యర్థాల శుద్ధికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. 2018 నుంచి కూడా రాష్ట్రం భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు అడ్వకేట్‌జనరల్‌సుప్రీం బెంచ్ దృష్టికి తెచ్చారు. ఈ జరిమానా గత ఏడాది సెప్టెంబరు 17న విధించింది. సంస్థ రాష్ట్రప్రభుత్వం పర్యావరణ హిత చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలం అయిందన్నారు. దీనివల్లప్రజారోగ్యం, వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని వాదించింది. రాష్ట్రప్రభుత్వం సుమారు 6523 టన్నుల ఘనవ్యర్థాలు నిత్యం సేకరిస్తోందని, 63.19 శాతం మాత్రమే శుద్ధిచేస్తోందని ఎన్జీటీ గుర్తించింది. మున్సిపల్ సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ నిబంధనల చట్టాన్ని అతిక్రమించినందున ఎన్జీటీ ఈ భారీ జరిమానా విధించింది.

# ఆర్జేడీ మాజీ మంత్రి ఇల్లు, కార్యాలయాల్లో ఇడి సోదాలు

### ఏకకాలంలో 19 చోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు



**పాట్నా, జనవరి 10:** సహకారబ్యాంకులో రుణాల పంపిణీలో నెలకొన్న అవకతవకలకు సంబంధించి నమోదయిన కేసులో ఈడీ అధికారులు బీహార్‌మాజీ మంత్రి ఆర్జేడి సీనియర్ నాయకుడు అలోక్‌కుమార్‌మెహతాకు సంబంధించి ఇళ్ల కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. ఉజియార్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఆర్జేడి ఎమ్మెల్యేగా గెలిచిన మెహతా ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్‌కు అత్యంత సన్నిహితంగా మెలుగుతూ వచ్చారు. ఒకదశలో ఆయన పేరు రాష్ట్ర యూనిట్‌చీఫ్‌గా కూడా పరిశీలనకు వచ్చింది. ఈనెల 18వ తేదీ ప్రస్తుత అద్యక్షుడు జగదానంద్‌సింగ్ పదవీకాలం పూర్తికావడంతో ఆయన దిగిపో ఉన్నారు. 18వ తేదీ జరిగే ఎగ్జిక్యూటివ్‌కమిటీ సమావేశంలో మెహతాపేరు ప్రకటిస్తారన్న తరుణంలో ఈడీ దాడులు ఆర్జేడీలో కలవరం పుట్టిస్తున్నాయి. పాట్నా, హాజీపూర్‌లలో ఏకకాలంలో తొమ్మిదిచోట్ల దాడులు జరిగాయి ఢిల్లీలో ఒకచోట, కోల్‌కత్తాలో ఐదుచోట్ల ఉత్తరప్రదేశ్‌లో నాలుగుచోట్ల ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. పాట్నాలో ఎమ్మెల్యే నివాసాన్ని ఈడీ అదికారులు చుట్టు ముట్టారు. దాడుల సమయంలో మెహతా ఇంట్లోనే ఉన్నారు. కోర్టు ఉత్తర్వులతో ఈడీ అధికారులు మెహతా ఇంట్లో( పవే శించారని సమాచారం.వైశాలి అర్బన్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ బ్యాంక్‌లో రూ.60 కోట్లమేర జరిగిన రుణాలపంపిణీకి సంబంధిం చిన వ్యవహారంలో ఈ సోదాలు చేసారని అం చనా. మెమతా గతంలో ఈబ్యాంకు ఛైర్మన్‌కమ్‌ప్రమోటర్‌గా పనిచేసారు. 2012 వరకూ బ్యాంకు ఛైర్మన్‌గా కొనసాగిన ఆయన హయాంలో అనేక అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదులపై ఈడీ అధికారులు సోదాలు ప్రారంభించారు. మహువా, మిరాజ్‌నగర్‌లలో ఉన్న కోల్డ్‌స్టోరేజి యూనిట్లలోకూడా ఈడీ అధికారులు దాడులు చేసారు. ఫోర్జరీపత్రాల సాయంతో ఈ రుణాలు పొందార్న ఆరోపణలు న్నాయి. బ్యాంకు ఛైర్మన్, సిఇఒ ప్రమోటర్‌గా మెహతా పాత్ర ఎంతో కీలకమని ఈడీ భావి స్తోంది. ప్రస్తుతం వీరితోపాటు బ్యాంకు ఎండి పాత్రపైనా విచారణ జరుగుతోంది. మాజీ మంత్రి మేనల్లుడు సంజీవ్ మమహెతా ప్రస్తుతం వైశాలి అర్బన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఛైర్మన్‌గా ఉన్నారు. దశాబ్దకాలంగా ఈ కేసు పెండింగ్‌లో ఉంది. వైశాలి జిల్లాలోనే మూడు వేరువేరు ఎఫ్‌ఐఆర్‌లు దాఖలయ్యాయి. రుణపంపిణీలో నిబంధనలు ఉల్లంఘించారని రిజర్వుబ్యాంకు హెచ్చరించింది. ఆర్జేడీ 2015లో అధికారంలోకి వచ్చినతర్వాత ఈ కేసు పక్కకుపోయిందని ఈడీ వాదన. అలోక్‌మెహతా తండ్రి ఆధ్వర్యంలో వైశాలి అర్బన్ డెవలప్‌మెంట్ బ్యాంకును స్థా పించారు. మెహతా తండ్రి తులసీదాస్‌మెహతా వెనుకబడిన తరగతులనుంచి అత్యంత శక్తివంతమైన నాయకునిగా ఉన్నారు. హాజీపూర్, వైశాలిజిల్లాలో గడచిన 35 ఏళ్లగా ఆయనకు ఎంతోపేరుంది. ఆర్‌బిఐ 1996లో ఈ బ్యాంకుకు లైసెన్స్ మంజూరు చేసింది. అలోక్ మెహతా తండ్రి స్థానాన్ని 1995లో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2012వరకూ కొనసాగారు. ఆ తర్వాత తన తండ్రికి బాధ్యతలు అప్పగించి తను దూరంగా ఉంటూ వచ్చారు. 2015లో ఆర్‌బిఐ రుణాలపంపిణీలో బ్యాంకు కార్యకలాపాల పరంగా ఆర్‌బిఐ కొన్ని లోపాలను పసిగట్టింది. ఆనాడు తులసీదాస్ మెహతాపైనా ఆర్‌బిఐ జరిమానా విధించిందని తెలిసింది.

# అక్రమాస్తుల గుట్టు విప్పేందుకు సిల్వర్ నోటీసులు జారీ చేసిన ఇంటర్‌పోల్!

**న్యూఢిల్లీ, జనవరి 10:** నేర సంబంధిత అంశాల్లో ప్రపంచ దేశాలకు వారధిగా ఉన్న అంతర్జాతీయ పోలీస్ సహకార సంస్థ మరో ముందడుగు వేసింది. మొదటిసారిగా సిల్వర్ నోటీసులు జారీ చేసింది. విదేశాల్లో అక్రమంగా కూడబెట్టిన ఆస్తుల వివరాల గుట్టువిప్పేందుకు వీలుగా ఇంటర్‌పోల్ దీనిని తీసుకువచ్చింది. ఈ క్రమంలో ఓ మాఫియా సభ్యుడి ఆస్తులకు సంబంధించి ఇటలీ నుంచి అభ్యర్థన మేరకు తొలిసారిగా వీటిని జారీ చేసినట్లు ఇంటర్‌పోల్ వెల్లడించింది. ఫ్రాన్స్‌లోని లియోన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇంటర్‌పోల్‌లో ప్రస్తుతం 196 సభ్యసభ్య దేశాలున్నాయి. విదేశాలకు పారిపోయిన నేరస్తులు, ఆర్థిక నేరగాళ్లకు సంబంధించి కీలక సమాచారం కోసం ఆయా దేశాల నుంచి వచ్చే విజ్ఞప్తుల మేరకు కొన్ని నోటీసులను జారీ చేస్తుంది. ఇందుకోసం పలు కలర్ కోడ్‌లను వాడుతోన్న ఇంటర్‌పోల్ తాజాగా సిల్వర్‌ను జోడించింది. విదేశాలకు పారిపోయిన వారిని నిర్బంధించాలని కోరేందుకు రెడ్ నోటీసులు ఉపయోగించడం మనకు తెలిసిందే. ఇంటర్‌పోల్‌లో భారత్ కూడా సభ్యదేశమే. దాదాపు 10 మంది ఆర్థిక నేరగాళ్ల మనదేశం నుంచి పారిపోయిన వారి జాబితాలో ఉన్నారు. అయితే విదేశాలకు తరలించిన మొత్తం నల్లధనం ఎంతనే విషయం ఖచ్చితమైన అంచనాలు లేవు. ఈ క్రమంలో నేరస్తులు ఇలా అక్రమంగా సరిహద్దులు దాటించిన సంపదను గుర్తించేందుకు ఈ సిల్వర్ నోటీసులు భారత్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ వ్యవహారంపై అవగాహన ఉన్న ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. నేరస్తుల అక్రమ ఆస్తుల వివరాలకు సంబంధించి సిల్వర్ నోటీసు కోడ్‌తో ఇంటర్‌పోల్ ఇటీవల పైలట్ ప్రాజెక్టు చేపట్టింది.



## ప్రయాగరాజ్‌లో 'మాకి రసోయి'ప్రారంభం!

**మహాకుంభ్‌నగర్, (యుపి), జనవరి 10:** మహాకుంభ్ మేళా ప్రారంభం అవుతున్న సందర్భంగా వచ్చే లక్షలాది యాత్రీకులకు ఎలాంటి ఇబ్బందులులేకుండా యుపిలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగానే అందుభాటు ధరల్లో అత్యుత్తమ నాణ్యతకలిగిన ఆహార పదార్థాలను అందించాలని నిర్ణయించింది. సీఎం యోగి ఆదిత్యనాథ్ తన రెండోరోజు పర్యటనలో భాగంగా అలహాబాద్‌లోని ఎస్ఆర్ఎన్ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన 'మాకీ రసోయి' పేరిట భోజనశాలలను ప్రారంభించారు. కేవలం తొమ్మిది రూపాయలకే ఇక్కడ ఫుల్‌మీల్స్ లభిస్తుంది. నంది సేవాసంస్థాన్ ఆద్వర్యంలో స్వరూప్ రాణినెహ్రూ ఆసుపత్రివద్ద ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలకోసం ఈ సామూహిక కిచెన్‌ను ప్రారంభించినట్లు యుపి ప్రభుత్వం ప్రకటించింది. మహాకుంభ్ జరిగే ప్రయాగరాజ్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడే ఉన్న మాకి రసోయిని ప్రారంభించి ఏర్పాట్లను తనిఖీచేసారు. అక్కడకు వచ్చినవారికి తనే స్వయంగా అందరికి వడ్డించారు. ఆర్థికంగా వెనుకబడినతరగతులవారికోసం నందిసేవా సంస్థాన్ ఈ పథకం ప్రారంభించింది. ఈ కిచెన్‌లలో తొమ్మిదిరూపాయలకే ఫుల్‌మీల్స్ ఇస్తోంది.

పప్పు, నాలుగు రొట్టెలు, కూరలు, అన్నం, సలాడ్, పెరుగు వంటివికూడా ఇస్తోంది. పారిశ్రామిక అభివృద్ధి మంత్రి నందగోపాల్ గుప్తా, సామూహిక కిచెన్ వివరాలను అందించారు. ఎస్ఆర్ఎన్ ఆసుపత్రికి చికిత్సకోసం వచ్చేవారికి ఈమాకీ రసోయి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెపుతున్నారు. మాకి రసోయి పూర్తిగా ఎసీ హంగులతో ఉంది. అత్యాధునిక రెస్టారెంట్‌గా ఏర్పాటయింది. నందిసేవా సంస్థన్ ఈ కిచెన్‌ను రెండువేల చదరపు అడుగుల స్థలంలో ఎస్ఆర్ఎన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసింది. ఒకేసారి 150 మందివరకూ అక్కడ కూర్చుని భోజనాలు చేసే వీలుంటుంది.

# కెవెంటర్స్‌లో రాహుల్ గాంధీ కోల్డ్‌కాఫీ తయారీ



**న్యూఢిల్లీ, జనవరి 10:** ఎఐసిసి నాయకుడు, లోక్‌సభలో ఇండియా కూటమి నేత అయిన రాహుల్‌గాంధీ ఢిల్లీలోనిఒక ప్రముఖ కాఫీషాప్ కెవంటర్స్‌లో కోల్డ్‌కాఫీ తయారుచేసి మీడియాలో వైరల్ అయ్యారు. సంస్థ వ్యవస్థాపకులు, సిబ్బందితో సంభాషించి కొత్త తరం, కొత్త మార్కెట కోసం మీ లెగసీ బ్రాండ్ ఎలాంటటి మార్పులు తెస్తారని అడిగితే కెవెంటర్స్ యువ వ్యవస్థాపకులు కొన్ని విలువైన అంశాలు పంచుకున్నారు. అక్కడున్న అభిమానులతో సెల్ఫీలకు ఫోజులిచ్చిన రాహుల్ తానే స్వయంగా కాఫీ తయారుచేస్తానని కోల్డ్‌కాఫీ తయారు చేసారు. స్టోర్ సిబ్బంది సూచనలతో దాన్ని తయారుచేసి కస్టమర్‌కు అందిస్తున్న విడియో ఒకటి వైరల్ అయింది. కెవెంటర్స్ నిజాయితీగా వ్యాపారం చేస్తున్నారని కితాబునిచ్చారు. తరతరాలుగా మన ఆర్థికవ ృద్ధికి ఊతం ఇస్తున్న ఇలాంటి వారికి మద్దతివ్వాలని రాహుల్ పేర్కొన్నారు. కెవెంటర్స్ సహ వ్యవస్థాపకుడు అమన్ అరోరా, అగస్త్యా దాల్మియాతో వారి వ్యాపారం విస్తరణ ప్రణాళికలపైనా అడిగి తెలుసుకున్నారు. ఇపుడు మేం రెండు,మూడు, నాలుగో శ్రేణి నగరాలపైనా దృష్టిపెట్టామని, విస్తరణ ప్రణాళిక యోచనలో ఉందని రాహుల్‌కు వారు తెలిపారు.

## తుర్కియే నుంచి ట్యాంకుల కొనుగోలుకు బంగ్లా సిద్ధం!



**ఢాకా, జనవరి 10:** తుర్కియే నుంచి ఆయుధాల కొనుగోలుకు బంగ్లాదేశ్ తహతహలాడుతోంది. ఇప్పటికే నిఘా, దాడికి వినియోగించే బేరక్తర్ డ్రోన్లను కొనుగోలు చేసిన ఆ దేశం తాజాగా తుల్పార్ లైట్ ట్యాంక్‌ను తీసుకోవాలని భావిస్తోంది. మొత్తం 26 ట్యాంకుల కొనుగోలుకు రంగం సిద్ధంచేసింది. దీంతో ఢాకా రక్షణ వ్యూహంలో చెప్పుకోదగ్గ మార్పులు చోటుచేసుకొంటున్నాయి. తుర్కియే, ఇటలీకి చెందిన సంస్థలు తుల్పార్ లైట్ ట్యాంక్‌లను అభివృద్ధి చేశాయి. ముఖ్యంగా సవాళ్లతో కూడిన భూములపై వినియోగించేలా దీనిని తయారుచేశారు. బంగ్లాదేశ్‌లోని బురద, వరద ప్రభావిత, పర్వత ప్రాంతాల్లో ఇవి బాగా పనిచేస్తాయి. అత్యాధునిక రక్షణ కవచాలు, వేగంగా ప్రయాణించే లక్షణాలు దీనికున్నాయి. సరిహద్దుల్లో బంగ్లాకు ఇది కొంతమేర ఆధిక్యాన్ని అందిస్తాం. ఇక ట్యాంకుల బరువు రకాన్ని బట్టి 25-45 టన్నుల మధ్యలో ఉంటాయి. నాటో ప్రమాణాలతో నిర్మించిన ఈ ట్యాంక్ మైన్స్, ఐఇడిలను కూడా తట్టుకోగలదు. ముఖ్యంగా సైనికపరమైన మార్పుల కంటే.. ఢాకా వ్యూహాత్మక మార్పులను ఈ నిర్ణయం ప్రతిబింబిస్తోంది. ప్రాంతీయ సవాళ్లను ఎదుర్కొనేలా బంగ్లాదేశ్ సిద్ధమవుతోంది.

# అంతరిక్షంలో చైనా 'త్రీ గోర్జెస్ డ్యామ్'!

### ఆకాశానికి నిచ్చెన వేస్తోన్న డ్రాగన్ దేశం




**బీజింగ్, జనవరి 10:** ప్రపంచంలోనే మరో అతి పెద్ద డ్యామ్‌ను నిర్మించడానికి సిద్ధం అవు తోన్న చైనా ఆ దిశగా అడుగులు వేస్తోంది. సౌరశక్తిని సమర్థవంతంగా వినియోగించుకొనేందుకు ప్రయత్నాలు చేస్తోంది. శాస్త్రవేత్తలు దీనిని 'త్రీ గోర్జెస్ డ్యామ్ ఆఫ్ స్పేస్'గా అభివర్ణిస్తున్నారు. త్రీగోర్జెస్ డ్యామ్ చైనాకు కలికితురాయి. మానవులు సృష్టించిన అతిపెద్ద నీటి నిల్వ చేసే కేంద్రం. ఇప్పుడు అదే రకంగా సౌరశక్తిని ఒడిసి పట్టేలా బీజింగ్ ప్లాన్ చేస్తోంది. ఆ దేశానికి చెందిన ప్రముఖ రాకెట్ సైంటిస్ట్ లాంగ్‌లె హావోను ఉటంకిస్తూ సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ దీనిపై ఓ కథనాన్ని రాసుకొచ్చింది. ఈ సరికొత్త సోలార్ ప్రాజెక్టులో భాగంగా భూమికి 32వేల కిలోమీటర్ల ఎత్తులో భూస్థిర కక్ష్యలో కిలోమీటర్ వెడల్పుతో భారీ సౌరశ్రేణిని ఏర్పాటు చేయనున్నారు. దాంతో భూవాతావరణంలో వచ్చే మార్పులు, రాత్రి పగలుతో సంబంధం లేకుండా నిరంతరం సౌరశక్తిని సేకరించడానికి వీలు కలుగుతుంది. 'ప్రస్తుతం మేం ఈ ప్రాజెక్టుపై పని చేస్తున్నాం. దీనిని భూస్థిర కక్ష్యలోకి తరలించడం అత్యంత కీలకం. ఇదొక అద్భుతమైన ప్రాజెక్టు. ఈ పద్ధతిలో ఒక యేడాదిలో ఉత్ప త్తయ్యే శక్తి భూమి లోపలి నుంచి తవ్వితీసే మొత్తం చమురు నిల్వల నుంచి ఉత్పత్తయ్యే శక్తితో సమానం' అని పేర్కొన్నారు. లాంగ్‌లెహావో ఈ భారీ ప్రాజెక్టును త్రీగోర్జెస్ డ్యామ్‌తో పోల్చారు.

చైనాలోని యాంగ్జే నదిపై ఉన్న త్రోగోర్జెస్ డ్యామ్ ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్‌కేంద్రం. అంతరిక్షం నుంచి సాధారణ కంటికి కనిపించే అతితక్కువ కట్టడాల్లో ఇది కూడా ఒకటి. ఈ డ్యామ్‌లో ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ 22,500 మెగావాట్లు.. అంటే ప్రపంచంలోనే అతిపెద్దవైన మూడు అణువిద్యుత్ కేంద్రాల ఉత్పత్తికి దాదాపు సమానం. ఇందులో నీటినిల్వ బరువుకు భూపరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకన్లు తగ్గిందని గతంలో నాసా వెల్లడించింది.

టిబెట్‌లో భార సరిహద్దుకు సమీపంలో యార్లంగ్ జంగ్బోగా ప్రసిద్ధమైన బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద డ్యామ్ నిర్మాణానికి చైనా ఇటీవల ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే. బ్రహ్మపుత్ర నది భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే ప్రదేశంలో ఈ ప్రాజెక్టు నిర్మించాలని తలపెట్టారు. 137 బిలియన్ డాలర్ల ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం ముందు చైనా అతిభారీ ప్రాజెక్టుగా పేర్కొనే త్రీగోర్జెస్ ప్రాజెక్టు కూడా వెలవెలబోనుంది. ఈ ప్రాజెక్టు సాయంతో చైనా బ్రహ్మపుత్ర నదిలో జల ప్రవాహాన్ని నియంత్రించగలుగుతుంది. అంతేకాక భారీ మోతాదులో వరద నీటిని భారత భూభాగంపైకి వదిలి విధ్వంసం సృష్టించగలుగుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

## మహారాష్ట్రలో బిజెపి విజయానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం
### ఎన్‌సిపి (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ప్రశంస



**ముంబై, జనవరి 10:** ఎన్‌సిపి (ఎస్పీ) అధినేత శరద్‌పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఆయన ప్రశంసించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అనూహ్య విజయానికి ఆ సంస్థ ప్రధాన కారణమని అన్నారు. ముంబైలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి శరద్‌పవార్ మాట్లాడారు. గత యేడాది నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు, హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలని తెలిపారు. అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బిజెపి 132 సీట్లు గెలుచుకున్నదని అన్నారు. కాగా , అంకిత భావంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బిజెపి విజయానికి ఒక ఉదాహరణ అని శరద్ పవార్ తెలిపారు. అట్టడుగుస్థాయి వరకు ఆ సంస్థ కీలకంగా పని చేసిందని ఆయన కొనియాడారు. 17కోట్ల కార్పొరేషన్లు ఏర్పాట్లు, ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) ఓటు బ్యాంకు విశ్వాసాన్ని బిజెపి తిరిగి పొందడం కూడా ఎన్డీయే విజయానికి కారణాలని అన్నారు.

# ఇళ్ల స్థలాలపై ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైంది?




## కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా అతీగతీ లేదు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జనవరి 10,** (ప్రభాతవార్త బ్యూరో)పేదోళ్లకు ఇళ్ల పట్టాలు ఇచ్చే విషయంలో ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఇళ్ల పట్టాలపై చర్చే జరుపలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే . రామకృష్ణ నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు శుక్రవారం స్థానిక సంగమేశ్వర సర్కిల్ నుండి నిరుపేద లబ్ధిదారులతో ర్యాలీ గా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ... పేదలకు అందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్, మండల స్థాయిలో ఎమ్మార్వో కార్యాలయాల్లో అర్జీలు ఇచ్చే కార్యక్రమాన్ని చేవట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు, నిర్మాణానికి నాలుగు లక్షల ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్న ఇంటి పేదోళ్ల ఇంటి పట్టాల విషయాలపై ఎటువంటి చర్చ జరగడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు 6 కోట్లు వస్తాయి పరిశ్రమలు, రోడ్లు, పై ఓవర్లు, తీసుకొస్తామని చెప్తున్నాడన్నారు. వైకుంఠ ఏకాదశి రోజు ప్రజలంతా పుణ్యం వస్తుందని దేవాలయాల్లో కూర్చుంటే పేదోడి ఇంటి కోసం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాల్లో కూర్చోడం జరుగుతోందన్నారు. నగరాల్లో గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు ఇంటి పట్టాలతో పాటు ఇండ్ల నిర్మాణం కోసం పోరాడిన పార్టీ ఏకైక సిపిఐ పార్టీ అని గర్వంగా చెప్పుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ వద్ద కలెక్టర్లకు దరఖాస్తులు ఇవ్వడమే కాకుండా అనంతరం వారు ఇచ్చిన జా బితాలను తీసుకొని ఎమ్మార్వో కి అందజేసే కార్యక్రమంలో నాయకులతో పాటు ప్రజలు పాల్గొనాలన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు పోరాడు తామన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, కేశవ రెడ్డి, రామకృష్ణ,నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శులు రమణ, అలిపిర,జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, పద్మావతమ్మ తలారి నారాయణస్వామి, సంతోష్ కుమార్, రాజేష్, చిరంజీవి, పెద్దయ్యఉన్నారు.



# నేటి నుంచి 20బోగీలతో వందేభారత్

**గుంతకల్లు రైల్వే,జనవరి 10,ప్రభాతవార్త** పస్తుతం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ ననుసరించి విశాఖపట్నం–సికింద్రాబాద్–విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 20833/34వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు అదనంగా మరో నాలుగు చైర్ కార్ బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ రైలు సర్వీసులను రెండేళ్ల క్రితం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రధానమంత్రి 2023జనవరి 15న విశాఖపట్నం–సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. 14చైర్ కార్ బోగీలతో పాటు మరో రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలను కలిపి 1,128 ప్రయాణికుల సామర్థ్యంతో సేవలందిస్తున్న ఈ రైళ్లకు ప్రయాణికుల డిమాండ్ మేరకు ఈ నెల 11నుంచి అదనంగా మరో నాలుగు బోగీలను పెంచి మొత్తం ఇరవై నాలుగు బోగీలలో 1,440మంది ప్రయాణికుల సామర్థ్యంతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. విశాఖపట్నం–సికింద్రాబాద్– విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 20833/34వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో నేటి నుంచి చైర్ కార్‌బోగీల సంఖ్య 14నుంచి 18బోగీలకు పెంచారు. చైర్‌కార్ బోగీలను పెంచిన రైల్వే శాఖ,ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీల పెంపు విషయంలో ఎలాంటి మార్పు తీసుకోలేదు.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

### - వైకుంఠద్వార దర్శనంలో వివిఐపిలు



**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో దేశంలోని ప్రజలతోబాటు తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ప్రముఖులు వేడుకున్నారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల్లో శుక్రవారం వేకువజామున 3.45గంటలకు తిరుమల ఆలయంలోనికి ప్రవేశించిన వివిఐపిలు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరూ సాంప్రదాయదుస్తులు ధరించి నుదుటిన తిరునామంతో గోవింద నామస్మరణ చేసుకుంటూ ఆలయంలో భక్తిని చాటుకున్నారు. సాక్షాత్తు వైకుంఠంలో శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా కొలువై భక్తులను కటాక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధనుర్మాసంలో ఎంతో మోక్షంకలిగించే వైకుంఠద్వారంలో దేవదేవుడిని దర్శించుకుని ప్రముఖులంతా భక్తిపారవశ్యంతో ఆనందం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికారులు చక్కగా దర్శనం ,వసతి సౌకర్యాలు కల్పించారని ప్రముఖులు అభినందించారు. వైకుంఠద్వారదర్శనంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జెకె మహేశ్వరి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణా హైకోర్టు సీజె జస్టిస్ అలోక్‌ఆరాధే, మహారాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ వెంకటరమణ, సినీనటులు రామకృష్ణ, వసుంధర, రాష్ట్రహైకోర్టు జడ్జి జస్టిస్ రామచంద్రప్రసాద్, జస్టిస్ రాజశేఖరరావు, తెలంగాణా హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవిదేవి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్‌రెడ్డి, హైకోర్టు జడ్జి జస్టిస్ శేషసాయి. జస్టిస్ ధనశేఖర్, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, తెలంగాణ స్పీకర్ గడ్డం శివ ప్రసాద్, తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ విప్ ప్రబాకర్, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దామోదర రాజ నర్సింహ, ఎంపిలు ఆర్.కృష్ణయ్య, శ్రీకృష్ణ దేవరాయులు, తెలంగాణ ఎంఎల్‌సి సత్యవతి రాథోడ్, ఎంఎల్‌ఎలు గంగుల కమలాకర్, వినోద్,కడియం శ్రీహరి, సినీనటులు సప్తగిరి. రాజేంద్రప్రసాద్, ఏపి మంత్రులు వంగలపూడి అనిత, పార్థసారథి, సవిత, రామనారాయణరెడ్డి, చాముండేశ్వరి నాథ్, పుల్లల గోపీచంద్ పలువురు ప్రముఖులు వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్నారు.

# అహంకారంతో ఐసియూలోకి జగన్

## - ఐసీయూ నిబంధనలు తెలియదా ? - ప్రభుత్వ వైఫల్యమని చెప్పమని ప్రోత్సహించడం సిగ్గుచేటు : ధ్వజమెత్తిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త-వైద్యం** తిరుపతి తొక్కిసలాటలో జరిగిన క్షతగాత్రులైన రోగులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించే సమయంలో డిప్యూటీ సీఎం లోపల ఉన్నారని ఆయన వచ్చిన తర్వాత లోపలికి వెళ్లాలని, ఐసీయూలోకి అందరూ వెళ్లకూడదని అధికారులు చెబుతున్నా వందల కొద్ది కార్యకర్తలతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అహంకారంతో మానవ మృగంలా ఐసీయూలోకి వెళ్లడం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని సంతపేటలో ఉన్న మంత్రి నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తికి ఐసీయూ నిబంధనలు తెలియదా అని సూటిగా ప్రశ్నించారు. ఐసీయూలో జగన్‌తో వచ్చిన వారి తోపులాటతో సెలైన్లు తోసివేసి తీసివేసే పరిస్థితి నెలకొన్నాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ఆలయాలు హిందూ హైందవ సంప్రదాయం పట్ల నమ్మకం, విశ్వాసం పట్ల జగన్‌కి గౌరవం లేదని రామనారాయణరెడ్డి ఆరోపించారు. సనాతన సాంప్రదాయాలకు అడ్డుకట్ట వేయడమే కాకుండా ఆగమ శాస్త్రాలను అంతం చేయడానికి జగన్ అండ్‌కో కుట్రలు చేస్తోందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం దేవాలయాల ధూపదీప నైవేద్యాలకు తిలోదకాలు పాడడమే ఆలయ నిబంధనలను



పూర్తిగా ఉల్లంఘించారన్నారు. చంద్రబాబు అధికారంలోకి రావడంతోనే ఆలయాల్లో జరిగే పూజాదికాలతో పాటు, ఆగమ పండితుల నిర్ణయాలకు అనుగుణంగా ఉండాలని, ప్రభుత్వ అధికారుల నిర్ణయంతో సంబంధం ఉండకూడదని సీఎం ఆదేశించాడన్నారు. ఘనంగా నిర్వహించాలని చంద్రబాబు తెలిపారని నవరాత్రి ఉత్సవాలను రాష్ట్రంలో విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైల క్షేత్రం, శ్రీకాళహస్తిలో కానీ, అన్ని అష్టాదశ పీఠాల్లో అత్యంత అద్భుతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆనాడు విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడమే కాకుండా వచ్చిన ప్రతి భక్తుడికి ఉచితంగా లడ్డు ప్రసాదాలు అందించామన్నారు. రాష్ట్రంలో ఆలయాల్లో ఎక్కడ వేద పండితులు కొరత ఉందో అక్కడ వేద పండితులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రాష్ట్రంలో ఆలయాల్లో వేదపండితులు లేని చోట త్వరలో 350 మంది వేద పండితులకు పరీక్షలు నిర్వహించి ఆ ఖాళీలను త్వరలో నే పూర్తి చేస్తామని ఆనం తెలిపారు. ఐదేళ్ల పాలనలో తిరుమలలోనే కాక, రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో కూడా కల్తీ నెయ్యిని వాడి ప్రసాదాలను భ్రష్టు పట్టించిన నీ మంత్రివర్గ సహచరులు, నీ దుష్టచతుష్టయంలోని వ్యక్తులు, కోట్లాది రూపాయలు దోపడికి పాల్పడిందే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని అయితే దాని గురించే ఆయన మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. దానిని నేడు పూర్తి స్థాయిలో సరిచేయడం జరిగిందన్నారు. తిరుమలలో దేవదేవుని ప్రసాదం, ఉదయం మధ్యాహ్నం సాయంత్రం భక్తులకు రెండు నెలల్లోనే నాణ్యమైన అందిస్తున్నామన్నారు.

# జగనన్న కాలనీల పేరు పిఎంఎవై ఎన్టీఆర్ నగర్‌లు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తపతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది. గత జగన్ ప్రభుత్వ హయాంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీల పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. అయితే ఆ కాలనీల పేరు మారుస్తూ ఏపీ ప్రభుత్వం శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఇకపై ఈ కాలనీలకు పీఎంఏవై ఎన్టీఆర్ నగర్‌గా పేరు మారుస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ హయంలోని పథకాలు మారుస్తూ వస్తున్నారు.. ఈ ఆరు నెలల్లో గత ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలపై పునరాలోచన చేసింది.

# తిరుపతి ఘటనపై సమగ్ర విచారణ

## ఈ ఘటనలో ప్రజల వద్ద వీడియోలు ఉంటే సమర్పించాలి

### - అనంతపురం డిఐజి షిమోషి



**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్లకోసం వచ్చి తిరుపతిలో ఆయా కేంద్రాల వద్ద తోపులాట,తొక్కిసలాట ఘటన జరగడం బాధాకరమని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని అనంతపురం రేంజి డిఐజి షిమోషి బాజ్‌పేయి తెలిపారు. టోకెన్లజారీకి ముందే తగిన జాగ్రత్తలు తీసుకుని గేట్లు తెరిచారా లేక విధుల్లో నిర్లక్ష్యంతో గేట్లుతీసి భక్తులను ఒక్కసారిగా వదిలారా అనేది నిశితంగా విచారణ చేస్తున్నామన్నారు. విచారణలో వాస్తవాలు వెలుగుచూస్తాయని ఆమె అన్నారు. తిరుమలలో శుక్రవారం డిఐజి షిమోషి మీడియాతో మాట్లాడారు. తిరుపతిలో ఘటనకు సంబంధించి సాంకేతికపరమైన అన్ని సాక్ష్యాలను కూడా సిసి కెమెరాల పుటేజీ, మొబైల్స్‌లో తీసిన వీడియో పుటేజీలు ,ఫోటోలు ఇతర అన్ని రకాల వివరాలను సేకరిస్తున్నామన్నారు. దీని ఆధారంగా ఈ ఘటన ఎలా జరిగిందనేది విశ్లేషించడం జరుగుతుందన్నారు. ప్రజలు కూడా తమ వద్ద ఏదేని ఆధారాలు,వీడియోలు ఉంటే దర్యాప్తు అధికారులకు సమర్పించవచ్చని డిఐజి కోరారు. వైకుంఠ ఏకాదశి బందోబస్తుకు సమగ్రమైన ప్రణాళికతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుప్పం బందోబస్తు ,వైకుంఠ ఏకాదశి బందోబస్తు వేర్వేరుగా ప్రత్యేకంగా పోలీసు బలగాలను నియమించడం జరిగిందన్నారు. కుప్పంకు పోలీసు బలగాలను మళ్ళించారనే ఆరోపణలు వాస్తవం కాదని ఆమె ఖండించారు. తిరుపతిలోనే 1,500మందికిపైగా పోలీసులను వైకుంఠ ఏకాదశిన టోకెన్ కేంద్రాల వద్ద భక్తుల భద్రత కోసం ఏర్పాటు చేయడం జరిగిందని డిఐజి వెల్లడించారు. తిరుపతి,తిరుమల ఆలయాలల్లో 2,424మంది పోలీసు బలగాలు విధుల్లో ఉన్నారన్నారు. తిరుమలలో భక్తుల భద్రతకు సంబంధించి పూర్తి భరోసా ఇస్తున్నామని, భక్తులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని షిమోషి కోరారు.

# కోడి పందాలు, జూదం కోసం ఏర్పాటుచేసిన పందెం బరులను ధ్వంసం చేసిన పోలీసులు

**జగ్గయ్యపేట, జనవరి 10, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు జూదరులు, పందాలు కాచే వ్యసనపరులు ఆసక్తిగా ఎదురుచూసే కోడి పందాలు, జూదాల నిర్వహణ వ్యవహారాలపై ఎన్‌టిఆర్ జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతూ కఠిన వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దు నియోజకవర్గమైన జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదిన మూడు రోజులపాటు కోడి పందాలు, రకరకాల జూదాలు, అక్కడే లిక్కర్ అమ్మకాలు కూడా జోరుగా నిర్వహించే దళారులకు ఈదఫా పోలీసులు గట్టిగా చెక్‌పెట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. జగ్గయ్యపేట పట్టణంతోపాటు మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల పరిధుల్లో పలు రియల్ ఎస్టేట్ ప్లాట్లు, పొలాల్లో పందెం బరులు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాక్టర్లు, జెసిబిలు పెట్టి బరుల భూములను దున్ని కందకాలు తవ్వుతూ హెచ్చరిక ఫ్లెక్సీలను కూడా ఏర్పాటుచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు ఆదేశాలతో డిసిపి కెఎం మహేశ్వరరావు పర్యవేక్షణలో నందిగామ ఏసిపి ఎబిజి తిలక్, జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు ప్రత్యక్ష కార్యాచరణకు శ్రీకారం



చుట్టారు. జగ్గయ్యపేట, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బందితో కలిసి పందెం బరులు ఏర్పాటుచేస్తున్న ప్రాంతాలకు వెళ్ళి దున్నించారు. కోడిపందాలు, గుండాట, అసభ్యకర నృత్యాలు, జూదాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ ఫ్లెక్సీలను కూడా ఆయా గ్రామాల శివార్లలో ఏర్పాటుచేశారు. సాధారణంగా పోలీస్‌శాఖ ప్రతి ఏడాది ఇలా అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేయటం భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులపాటు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ, రెండు కోడి పుంజులు, నలుగురు జూదరులను అదుపులోకి తీసుకుని అరెస్టులు చేస్తున్నాన్నారు.

# కేంద్ర మంత్రులు ఎస్ జైశంకర్, శోభాకరంద్లాజే తో సమావేశమైన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో రెండు రోజుల నిర్వహించిన ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో నేడు కేంద్ర మంత్రులు జైశంకర్, శోభకరంద్లాజే ని కలిసి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పెండింగ్ లో ఉన్న విజ్ఞప్తులను పరిష్కరించాలని కోరారు. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఆహ్వానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున యం యస్ యం ఈ, సెర్ప్, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండు రోజులు పాటు జరిగిన ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు గురువారం ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో నివసించే భారతీయ మూలాలున్న వారందరినీ ఏకం చేయడంతో పాటు ఆయా దేశాల్లో భారతీయ సంతతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో సమగ్రమైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా భువనేశ్వర్ లో కేంద్ర విదేశీ వ్యవహార శాఖ మంత్రి ఎస్ జయశంకర్ ను ఆయన విడిది కార్యాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పెండింగ్లో ఉన్న సమస్యలపై కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వలస వనరుల కేంద్రం మంజూరు కోసం విజ్ఞాపన చేయడంజరిగిందని, సత్వరమే రాష్ట్రంలో “వలస వనరుల కేంద్రం“ మరియు “విదేశీ భవన్“ మంజూరు చేయాలని మంత్రి శ్రీనివాస్ అభ్యర్థించారు. దీనిపై స్పందించిన కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో “వలస వనల కేంద్రాన్ని“ త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు, కార్మిక ఉపాధి కల్పన శాఖ సహాయ మంత్రి శోభాకరంద్లాజెతో సమావేశమయ్యారు. సూక్ష్మ చిన్న మద్యతరహా పరిశ్రమల శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అత్యధికంగా మంజూరు చేసి రాష్ట అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించాలని మంత్రి అభ్యర్థించారు. మంత్రి శ్రీనివాస్ విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి శోభాకరంద్లాజె రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



కేంద్రమంత్రి శోభకరంద్లాజేతో కొండపల్లి శ్రీనివాస్

# ఈ ఏడాది వినూత్నంగా వాహన మండపంలో ఉత్సవమూర్తుల దర్శనం

## - వైకుంఠ ఏకాదశిన స్వర్ణరథంపై మలయప్పస్వామి

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠంగా విరాజిల్లుతున్న సప్తగిరులపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ ఏకాదశి పర్వదినాన శుక్రవారం ఉదయం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరోహించి భక్తులను కటాక్షించాడు.శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులను విశేషాభరణాలంకృతుడ్ని చేసిన అర్చకులు బంగారు రథంపై అధిరోహింపజేశారు. ఉదయం 9గంటలకు ఆలయం ముందు నుండి భక్తుల గోవిందనామస్మరణల మధ్య బంగారురథం కదలగా మహిళా భక్తులు అశ్వాలుగా రథాన్ని లాగి పారవశ్యులయ్యారు. ఉదయం చక్కటి వాతావరణంలో చల్లటిగాలులు వీస్తుండగా భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన స్వర్ణరథం ఎక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారథి. ఈ రథంమీద పయనిస్తూన్న శ్రీమలయప్పస్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు



ఆలయం ముందు వాహనమండపం వద్ద ఉత్సవమూర్తులను వేంచేపుచేసి సామాన్యభక్తులందరికీ దర్శన భాగ్యం కల్పించారు. ఈ వాహనసేవలో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, అనంతపురం డిఐజి షిమోషిబాజ్‌పేయి,ఆలయ అధికారులు, మహిళ ఉద్యోగులు, బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

## మంత్రి లోకేష్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరుద్యోగసమస్య లేకుండా చేయాలన్నదే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ కీలక ఆశయమని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. ం




- మంత్రివర్గఉపసంఘం ఛైర్మన్ నారా లోకేష్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, సీఎస్ కే.విజయానంద్

కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయమని, సమన్వయ లోపం లేకుండా ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. లోకేష్ ఉండవల్లి నివాసంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటుచేసిన మంత్రుల ఉపసంఘం తొలి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రుల ఉపసంఘం ఛైర్మన్ నారా లోకేష్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, సీఎస్ కే.విజయానంద్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కలిసికట్టుగా మేనిఫెస్టోను రూపొందించడం జరిగింది. అందులో తొలి హామీ ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాల కల్పిన. దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా మేనిఫెస్టోలో ఒక నెంబర్ పెట్టి.. ఇన్ని ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పలేదు. మేం చెప్పాం. దానికి కారణం నేను యువగళం పాదయాత్రలో భాగంగా గంగాధర నెల్లూరుకు వెళ్లినప్పుడు ఓ తల్లితో మాట్లాడటం జరిగింది.

# రాష్ట్రంలో త్వరలో అందుబాటులోకి వాట్సాప్ గవర్నెన్స్

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మెరుగుపరచుకోవడానికి వీలుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)కి సాంకేతిక సహకారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఈ సంస్థ పనిచేసి మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఆర్టీజీ శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్‌లు సీఎస్ కు స్వాగతం పలికి ఆర్టీజీఎస్ చేపడుతున్న కార్యకలాపాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ సాంకేతిక యుగంలో, ప్రభుత్వ శాఖలో మెరగైన ఫలితాలు రాబట్టడానికి అవకాశాలు అపారంగా ఉన్నాయని తెలిపారు. ఆర్టీజీఎస్ ను ప్రభుత్వంలో సాంకేతికపరంగా ఒక కటింగ్ ఎడ్జ్ గా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. తానుకూడా ఇకపైన ఆర్టీజీఎస్ కార్యకాలాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని చెప్పారు. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్‌పౌరులకు ప్రభుత్వ సేవలను, పాలనను మరింత చేరువు చేయాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకురావాలని సంకల్పించారని విజయానంద్ తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను సంబంధించి పనులు ఎంతమేరకు వచ్చాయని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# సామాన్యుడికి ‘వైకుంఠ’దర్శనం నిరాశే!

## - నేరుగా కొండకు వస్తే ఆలయంలోనికి నో “వే”!?

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలోపల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం ఎలాంటి టోకెన్లు, టిక్కెట్లు లేని సామాన్యభక్తులకు నిరాశే కలిగిస్తోంది. రోజువారీగా సాధారణ సర్వదర్శనం కల్పించే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ పదిరోజులు ఆ దర్శనాలను పూర్తిగా రద్దుచేయడంతో ఇప్పటికీ తెలుగురాష్ట్రాలనుండేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. ఈ భక్తులకు ఎటువంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు గానీ అందుబాటులో లేకపోవడంతో ఆలయంలోపలకు వెళ్ళే అవకాశం లేకపోయింది. దీంతో చాలామంది శుక్రవారం ఉదయం నుండి ఆలయం ముందు ఉంటూ ప్రత్యేక ఏర్పాట్లు, అలంకరణలను వీక్షిస్తున్నారు. ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకుని ,తిరుమలలో విశేషాలంకరణలతో ఏర్పాటుచేసిన రంగనాథస్వామి ఆలయం దర్శించుకుని తిరుగుప్రయాణమవుతున్నారు. తొలిరోజే రోజుకు 70వేల మంది వరకు ఆన్‌లైన్‌లోటిక్కెట్లు, ప్రొటోకాల్ విఐపిలు, సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకున్న భక్తులే ఆలయంలోపలకు చేరుకుని మోక్షమార్గం వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకోగలిగారు. టోకెన్లులేని భక్తులు రెండువేలమందివరకు నిరాశతో తిరుమలలోనే ఉండి వెనుదిరిగారు.

# సంక్రాంతి కానుకగా భూభారతి అమలు చేయండి

## విఆర్ఎ, విఆర్ఒ వ్యవస్థ రద్దుతో గ్రామాల్లో కనుమరుగైన సర్కారు : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రైతుల పండుగ సంక్రాంతి కానుకగా భూ భారతి అమలులోకి తేవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిఎల్పీ మీడియాహాలులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాను ఏవిధంగా గౌరవించాలో కెటిఆర్ నేర్చుకోవాలని హితవు చెప్పారు. బండి సంజయ్ కేంద్ర హోం సహాయమంత్రి హోదాలో ఉండి ఇన్వెస్ట్‌గేట్ ఏజెన్సీని అవమానిస్తున్నారని, అదేవిధంగా సిఎం రేవంత్‌రెడ్డిని అవమానించడం కరెక్ట్ కాదని అన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన ధరణిలోని సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చారని తెలిపారు. భూభారతి చట్టాన్ని ఆమోదించినందుకు గవర్నర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో విఆర్ఎ, విఆర్ఒ వ్యవస్థ లేకుండా పోయిందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ విఆర్ఎ విఆర్‌వో వ్యవస్థ వస్తుందన్నారు. బీఆర్ఎస్ హాయంలో గ్రామాల్లో ప్రభుత్వం లేకుండా పోయింది. భూభారతి చట్టం తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని. గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలి ఆయన అన్నారు. కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

# ఆరోగ్యశ్రీలో అత్యవసర సేవలనే కొనసాగిస్తున్నాం

## మిగిలిన అన్నింటినీ నిలిపివేశాం

## ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోనూ ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసినట్టు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్(టీఏఎన్‌హెచ్‌ఎ) ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం అత్యవసర సేవలను మాత్రమే కొనసాగిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వద్దిరాజు రాకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్యశ్రీ సీఈవోతో గురువారం చర్చలు జరిపినప్పటికీ తమ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవల్సి వచ్చిందని తెలిపారు. తాము ఆరోగ్యశ్రీ సేవలను బంద్ చేస్తామని ప్రకటించినప్పుడు మాత్రమే చర్చలకు పిలిసి తూతూ మంత్రంగా కొంత పెండింగ్ బకాయిలను విడుదల చేస్తున్నారని.. అదేమాదిరిగా గురువారం కూడా రూ. 100 కోట్ల టోకెన్ నిధులను విడుదల చేస్తామని చెప్పారని తెలిపారు.

అలా కాకుండా తాము ప్రభుత్వానికి సమర్పించిన సమస్యలపై స్పష్టమైన హామీ ఇస్తేనే తాము తిరిగి ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగిస్తామని డాక్టర్ రాకేష్ స్పష్టం చేశారు. ఇటీవల మా సేవలను నిలిపివేస్తున్నట్లు మేము నోటీసు ఇచ్చిన నేపథ్యంలో చర్చలకు మమ్మల్ని ఆహ్వానించినందుకు ఆరోగ్యశ్రీ సీఈవోకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. అవగాహన ఒప్పందాన్ని తిరిగి రూపొందించాలని, శాస్త్రీయ విధానం ప్రకారం ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జెహెచ్ఎస్‌ల ప్యాకేజీని సవరించాలన్నారు. రెగ్యులర్‌గా చెల్లింపులను చేపట్టాలన్నారు. బకాయి ఉన్న రూ. 1200 కోట్లను వెంటనే చెల్లించాలి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని.. తమ సమస్యలను పరిష్కరించే వరకు ఆరోగ్యశ్రీతోపాటు ఈహెచ్ఎస్, జెహెచ్ఎస్ లబ్ధిదారులకు సేవలను నిలిపివేయవలసి వస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాకేష్ స్పష్టం చేశారు.

# తెలంగాణ బిజెపి టీచర్స్, గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికల వేళ తెలంగాణ బిజెపి అధిష్టానం దూకుడు పెంచింది. అన్ని పార్టీల కంటే ముందే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి జాబితా విడుదల చేశారు.

నల్గొండ – ఖమ్మం – వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తంరెడ్డి, కరీంనగర్ – మెదక్ – ఆదిలాబాద్ – నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమురయ్య, కరీంనగర్ – మెదక్ – ఆదిలాబాద్ – నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేర్లు ఖరారు అయ్యాయి. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు కిషన్‌రెడ్డి అభ్యర్థులను ప్రకటించారు. ఈ యేడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బీజేపి అధిష్ఠానం అప్రమత్తమైంది. మరోవైపు 12 జిల్లాల నుంచి ఓటు హక్కు కోసం 28వేల మందికి పైగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు దరఖాస్తు చేసుకోగా పరిశీలన అనంతరం మొత్తం 22,554 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశారు.

# ట్రిబ్ వెబ్‌సైట్‌లో మ్యూజిక్ టీచర్ల ప్రొవిజనల్ ఎంపిక జాబితా

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో మ్యూజిక్ టీచర్లుగా ఎంపికైన వారి సెలక్షన్ లిస్టును తెలంగాణ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ట్రిబ్) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన సెలక్షన్ లిస్టును తమ అధికారిక ట్రిబ్ వెబ్‌సైట్‌లో పొందు పరిచినట్టు ట్రిబ్ ఛైర్మన్ బడుగు సైదులు తెలిపారు. వివిధ గురుకులాల్లో మ్యూజిక్ టీచర్ల భర్తీ ప్రక్రియలో భాగంగా మ్యూజిక్ టీచర్ల ప్రొవిజనల్ సెలక్షన్ లిస్టను ట్రిబ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని ట్రిబ్ ఛైర్మన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన 96 మంది అభ్యర్థులకు ఆయా సొసైటీలు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తాయని తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన తరువాత వారికి నియామక పత్రాలు అందిస్తారని ఆయన స్పష్టం చేశారు.



ప్రజావాణిలో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న డా. చిన్నారెడ్డి, దివ్య

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 3,348

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 10, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3348దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ గ్రామీ ణాభివృద్ధి శాఖకు సంబంధించి 147దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 130 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 55 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 145దరఖాస్తులు,ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 2871 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# అధికార రాజసం లేదని కెటిఆర్‌లో నైరాశ్యం

## విచక్షణ కోల్పోయిన బండి సంజయ్‌కుమార్

## ఎఐసిసి సెక్రటరీ సంపత్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** అధికార రాజసం లేదని.. అవినీతి సంపాదన దూరం అయ్యిందని నైరాశ్యంతో కేటీఆర్ మాట్లాడు తున్నారని ఎఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్ ఎద్దేవా చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడి యాతో మాట్లాడుతూ కేటీఆర్ మాటలు రాజకీయాలకే తలవంపుగా ఉందని అన్నారు. తెలంగాణ రాజకీయాలు ఇంత నీచంగా ఉంటాయా అని దేశం మాట్లాడు కుంటున్నదని ఆయన ఆవేదన చెందారు. ఎవరు లుచ్చగాళ్లలో బేరీజు వేసుకోవాలని ఆయన సూచించారు. ఫార్ములా ఈ రేస్, డ్రగ్ కేసు, జన్వాడ ఫాం హౌస్, ఫోన్ ట్యాపింగ్, ధరణి, ఔటర్ రింగ్ రోడ్ అమ్ముకోవడం లుచ్చా పనా..? మెస్ చార్జీలు పెంచడం, రైతు రుణమాఫీ చేయడం ఏది లుచ్చా పనో చెప్పాలని కెటిఆర్‌ను ఆయన నిలదీశారు. ఇష్ట వచ్చినట్లు మాట్లాడితే తాట తీస్తా అని హెచ్చరిం చారు. అరెస్టు కాకుండా వచ్చాడు అని మంగళ హారతులు ఇస్తున్నారు అని అన్నారు. దేశ సేవ చేశావా దేవుని సేవ చేశావా అని అన్నారు. అలా ఐతే నన్నుపదేళ్లలో 12 కేసులలో ఇరికించారని 52 సార్లు హౌస్ అరెస్టులు చేశారని గుర్తుచేసుకున్నారు. సీఎం ఒక్క సైగ చేస్తే కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహానికి మాసిపోతావ్ అని హెచ్చరించారు. కార్యకర్తల ఆగ్రహం కట్టలు తెంచుకొనివ్వకు జాగ్రత్త అని హితవుచెప్పారు. ఆ పరిస్తితి వస్తే ఇంట్లో నుంచి బయటకు వెళ్ళలేవు అని జోస్యంచెప్పారు. కేటీఆర్‌కు ఇదే చివరి హెచ్చరిక అని అన్నారు. బండి సంజయ్ మెంటల్ కృష్ణ అని విమర్శించారు. బిజెపి మాదిరి కక్ష సాధింపు రాజకీయం కాంగ్రెస్ చేయదని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని చెప్పారు. కేటీఆర్‌ను ఎప్పుడు లోపల వేస్తారని హరీశ్‌రావు ఎదురుచూస్తున్నాడని ఆయన వివరించారు.




శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్

# మహిళా పోరాటాలతోనే బిజెపి మతతత్వ ధోరణికి కట్టడి

## మోడీ, అమిత్‌షా పాలనలో పెరుగుతున్న అసమానతలు

## పిసిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు

**హైదరబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** మహిళా పోరాటలతోనే బిజెపి మతతత్వధోరణిని కట్టడి చేయగలమని ప్రజల్లో లౌకికల విలువలు పెంచి ద్వేషం తగ్గించేందుకు కృషిచేయాల్సిన అవసరం ఉందని టిపిసిఇ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు పిలుపునిచ్చారు. ఇందిరా భవన్ లో శుక్రవారం మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. టిపిసిసి మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శుల నియామక పత్రాలన అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబా ఆదేశాల మేరకు ఏఐసీసీ పిలుపు ఇచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సునీత రావ్ సూచించారు. మూడేళ్ల నుంచి టీపీసీసీ మహిళ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేసిందని అన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అమిత్‌షా పాలన విధానలతో అసమానతలు పెరుగుతున్నాయని ఆవేదన చెందారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంవత్సరంలోనే ప్రభుత్వశాఖలలో 63వేల ఉద్యోగాలు యువతకు ఇచ్చారని ఆమెతెలిపారు. 500 సభ్యత్వాలు చేసిన వారికి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించామని అందులో 17 జిల్లాలకు ఈరోజు లేఖలు ఇచ్చామని అన్నారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 11 మంది, ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి, 18 మందికి కార్యదర్శులుగా లేఖలు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా నారీ న్యాయ్ సమ్మేళనం కిట్స్ పంపిణీ చేశారు.

# ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎల్‌ఆర్ఎస్ పథకం కింద ప్రజలు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం మధ్యతరగతి పేద ప్రజలు లక్షల సంఖ్యలో ఎల్‌ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్నారని, ఏళ్ల తరబడి అవి పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఆ దరఖాస్తులను పరిష్కరిస్తే ప్రజలకు ఊరట కలగడమే కాకుండా .. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరుతుందన్నారు.

ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకున్న వాటిని కాకుండా.. న్యాయబద్ధంగా ఉన్న ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించాలని, అలాగే వ్యవసాయ భూములను రైతులు విక్రయించగా వాటిని ప్లాట్లుగా చేసిన స్థలాలను కూడా క్రమబద్ధీకరించాలని కూనంనేని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎల్‌ఆర్ఎస్ కింద దరఖాస్తులు చేసుకొని ఐదారు సంవత్సరాలు దాటిందని ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరితగతిన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, అవినీతికి అవకాశం లేకుండా వాటిని పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. లక్షల సంఖ్యలో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు.

# నాలుగు నెలల్లో 'ఎఫ్‌టిఎల్' వివాదానికి తెర

## దుర్గంచెరువు పరిసరవాసులతో హైడ్రా కమిషనర్ సమావేశం

## అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** దుర్గంచెరువు ఎఫ్‌టిఎల్ విషయంలో వివా దాలకు ఆస్కారం లేకుండా 4 నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మెన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. ఎఫ్‌టీఎల్ నిర్ధా రణలో సంబంధిత ప్రభుత్వ శాఖలతోపాటు ఐఐటీ, బిట్స్‌పిలానీ, జేఎన్‌టీయూ వంటి విద్యా సంస్థల ఇంజినీర్లను కూడా దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణలో భాగస్వామ్యం చేస్తామన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ ఎస్సీ), సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, హెచ్ఎండీఏ ఇలా అన్ని శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసి సమస్యకు పరి ష్కారం చూపుతామని తెలిపారు. ఎన్ఆర్ఎస్సీ శాటిలైట్ ఇమేజీలను, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేసిన తర్వాత తుది నివేదికను రూపొందిస్తామన్నారు. దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి గతంలో హెచ్ఎండీఏ ఇచ్చిన ప్రిలిమనరీ నోటిఫికేషన్‌పై పరిసర ప్రాంతాల నివాసితుల అభ్యంతరాలను హైకోర్టు ఆదేశాలమేరకు రంగనాథ్ శుక్రవారం హైడ్రా కార్యాలయంలో స్వీకరించారు. వారి వాదనలను రికార్డు చేశారు. ఈ కార్య క్రమంలో మొత్తం 6 కాలనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని వారి వద్ద ఉన్న సమాచారాన్ని అందజేసి ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి అభ్యంత రాలను విని పించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబం ధించి 25 యేళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కా రం చూపాలని కోరారు. కొన్ని మీడియా సంస్థలు తమను కబ్జా దారులుగా చూపె డుతున్నారని దీంతో అక్కడ ఖాళీగా ఉన్న స్థలాల్లో ఇల్లు కట్టుకోలేకపోతున్నారని, అలాగే అవసరాలకు తమ ఇంటిని అమ్మ లేకపోతు న్నామని పలువు రు ఫిర్యాదు చేశారు. 2000లో భారీ వర్షాలకు చెరువు నిండి.. చుట్టు పరిసర ప్రాంతాల్లో వరద నిలిస్తే దానిని ఎఫ్‌టీఎల్ అంటున్నారని.. అప్పటి నుంచి ఈ వివాదం నెలకొందన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారించినప్పుడు తమ వాదనలను పరిగణలోకి తీసుకోవాలని సూచిం చారు. అందరి వాదనలను విన్న కమిషనర్ రంగనాథ్ శాస్త్రీయ పద్ధతులు పాటించి ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ధారిస్తామని రంగనాథ్ అన్నారు.



దుర్గంచెరువు పరిసర ప్రాంత వాసులతో సమావేశమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్

# జబర్దస్త్ షో తలపిస్తోన్న కెటిఆర్ ఎసిబి విచారణ

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** కేటీఆర్ తీరు జబర్దస్త్ కమిటీ షో లా కనిపిస్తుందని పరిగి ఎమ్మెల్యే డా. రామ్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం అసెంబ్లీలో సిఎల్పి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ ఏసీబీ విచారణకు వెళ్తూ కెటిఆర్ భయంగా నటించాడు. విచారణ తర్వాత బయటకు వచ్చిన కేటీఆర్ ను స్వతంత్ర సమర యోధుడు అయినట్లు పార్టీ శ్రేణులు స్వాగతం పలికారని అన్నారు.

కనకపు సింహ సనము సీఎం కుర్చీ మీద ఒక్కరోజులో రేవంత్ రెడ్డి కూర్చోలేదు, అంచలంచెలుగా ఎదిగి అధి ష్ఠానం నిర్ణయంతో సీఎం అయ్యారని ఆయన వివరించారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం అని స్వోత్కర్షలు చెప్పుకున్నారు.

ధనిక రాష్ట్రాన్ని టీఆర్ఎస్ కి మేము ఇచ్చాం, కానీ ఇచ్చిన హామిలు కూడా అమలు చేయలేదు అప్పుల రాష్ట్రంగా మిగిల్చారు. 2 లక్షల రైతు రుణమాఫీ నీ ఆరునెలల్లో మా ప్రభుత్వం చేసింది అని అన్నారు. మీ హాయంలో అప్పులు మాఫీ కాదు వడ్డీకూడా మాఫీ కాలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు కూడా త్వరలో వేయబోతున్నాం అని ఆయన అన్నారు. పారిశుధ్య కార్మికులకు గ్రీన్ ఛానెల్ ద్వారా జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి 12వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం అని అన్నారు.

ఆ కార్డు ప్రతి పథకానికి ఉపయోగపడనుంది అని తెలిపారు. పేద ప్రజల కష్టార్జితం 55కోట్లు విదేశ కంపనీ కి అప్పగించి లుచ్చా పని చేసింది కేటీఆర్ అని ఆయన అన్నారు..

అబద్దాల హరీశ్ రావు ను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా కేటీఆర్ మాట్లాడవద్దని హెచ్చరించారు.

కేటీఆర్ జైలుకు వెళ్లడం చిప్ప కుడు తినడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఒకసారి విచారణకు పిలిచి అరెస్టు చేయరు. కవిత విచారణలో కూడా అదే జరిగింది. విచారణ లో ప్రభుత్వం తలదుర్చదు.. చట్టం తనపని తాను చేసుకుంటుందని అన్నారు.

# బిసి రిజర్వేషన్‌లు పెంచకుండా ఎన్నికలకు వెళితే సహించం

## కులగణన సర్వేను వందశాతం పూర్తి చేయాలి

## బిసి మేధావుల సమావేశంలో అఖిలపక్ష పార్టీల నేతలు

**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 10. ప్రభాతవార్త:** ఎట్టిపరిస్థితుల్లోనూ బీసీ రిజర్వేషన్‌లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామంటే బీసీలు చూస్తూ ఊరుకోరని, బీసీ రిజర్వేషన్‌లను పెంచిన తర్వాతనే గ్రామ పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని అఖిలపక్ష పార్టీలు, బీసీ మేధావులు, బీసీ సంఘాలు సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శుక్రవారం విశ్వేశ్వరయ్య భవన్‌లో అఖిల భారత బీసీ ఫెడరేషన్, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణలో సమగ్ర కులగణన నిర్వహణ.. జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్‌ల పెంపుపై బీసీ మేధావుల సమాలోచన సమావేశం జరిగింది.

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీసీ కమీషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, బండ ప్రకాష్, మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్, బూర నర్సయ్య, ఈరావత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జస్టిస్ వంగల ఈశ్వరయ్య రూపొందించిన 42 శాతం బీసీ రిజర్వేషన్‌లు సాధ్యమే అని దానిపైన ఒక ఒక బీసీ యాక్ట్ ముసాయిదాను రూపొందించి సమావేశంలో పీపీటి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఏవిధంగానైతే మొత్తం రిజర్వేషన్‌లు 69 శాతం పెంచుతూ ఆ రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేసి దానిని అమలు చేయాలని అఖిలపక్షంతో ఢిల్లీకి కలసి వెళ్ళి ఒత్తిడి తేవడం జరిగిందన్నారు. జాజుల శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ సంపూర్ణ కులగణన జరగాలంటే మరో వారంరోజులు ప్రత్యేకంగా సమగ్ర కులగణనను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతల బండ ప్రకాశ్, శ్రీనివాసగౌడ్‌లు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్‌లపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలు పార్టీల నేతలు, మేధావులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో అలసత్వం కూడదు

## క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రాధాన్యతనివ్వండి

## ఇంజినీర్లకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హితవు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖలో పనిచేసే ఇంజినీర్లు విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హితవు పలికారు. హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్‌కు ఘనమైన చరిత్ర ఉందని ఆ వారసత్వాన్ని నేటి తరం కొన సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ రూపొందించిన 2025 డైరీని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇఎన్‌సిలు అనిల్‌కుమార్, విజయ భాస్కర్ రెడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ రాపోలు రవిందర్, ప్రధాన కార్యదర్శి చక్రధర్, గౌరవ అధ్యక్షుడు ధర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నెక్‌నాంపూర్ పెద్దచెరువు ఎఫ్‌టిఎల్‌లో వెలిసిన విల్లాలను కూల్చివేస్తున్న హైడ్రా, మణికొండ టౌన్‌ప్లానింగ్ అధికారుల దృశ్యం

# నెక్‌నాంపూర్ పెద్దచెరువు ఎఫ్‌టిఎల్‌లోని భారీ నిర్మాణాలు నేలమట్టం

## యేడాదిలో రెండుమార్లు కూల్చిన అధికారులు

**హైదరాబాద్ (నార్సింగి), జనవరి 10, ప్రభాతవార్త :** మణికొండ మున్సిపల్ పరిధిలోని నెక్‌నాంపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో వెలిసిన నాలుగు భారీ నిర్మాణాలను శుక్రవారం ఉదయం హైడ్రా, మణికొండ టౌన్‌ప్లానింగ్ అధికారులు జేసీబీల సహాయాంతో నేలమట్టం చేశారు. ఇదే ప్రాంతంలో ఇప్పటి వరకు మూడు మార్లు కూల్చివేతలు చేపట్టారు. ఏడాది కాలంలోనే ఇక్కడ కూల్చివేతలు చేయడం రెండోమారు. అధికారులు అక్రమ నిర్మాణలంటూ కూల్చివేసి వెళ్లిన రెండు, మూడు నెలల తరువాత మళ్లీ సదరు వ్యక్తులు కోట్ల రూపాయలు పెట్టి భారీ నిర్మాణాలు చేపడుతారు. స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు మళ్లీ ఇవి అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఎఫ్‌టిఎల్ పరిధి అని కచ్చితంగా గుర్తించి, కూల్చి వేతలు చేపట్టిన అధికారులు ఎందుకు అక్కడ ఫెన్సింగ్ వేయడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు చెరువు ఎఫ్‌టిఎల్‌ను కాపాడలన్న చిత్తశుద్ధి ఉంటే పునాది వద్దనే నిర్మాణాలను ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.

**అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతాం : టిపిఒ**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మొపుతు న్నామని టిపిఒ సంతోష్‌సింగ్ పేర్కొన్నారు. పట్టణ టౌన్‌ప్లానింగ్ నిబందనలకు విరుద్ధంగా ఏ భవనం నిర్మించినా వెంటనే కూల్చివేతలు చేపడు తున్నామన్నారు. జి+4 అనుమతితో జి+5,6 వేసిన అనేక నిర్మాణాల శ్లాబులు పూర్తిగా తొలగించామని, డొమస్టిక్ అనుమతి పొంది కమర్షియల్‌గా షెటర్లు వేసినా కూల్చివేతలు చేపడుతున్నామని వివరించారు.

# రిసార్ట్‌లో ప్రేమ జంట ఆత్మహత్య

**మునిపల్లి, జనవరి 10, ప్రభాతవార్త:** బూసారెడ్డిపల్లి శివారులోని హరిత రిసార్ట్‌లో ప్రేమ జంట ఆత్మహత్య చేసుకుంది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజక వర్గంలోని నిజాంపేటకు చెందిన ఉదయ్ (21), మంగలి రోహిత (20) కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. వివాహానికి కుటుంబసభ్యులు కాదన డంతో మనస్తాపానికి గురైన ప్రేమ జంట గురువారం హరిత రెసార్ట్‌లో గదిని అద్దెకు తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో హౌస్ కీపింగ్ వర్కర్ నాగనోళ్ల వీరేశం గదిని తలుపులు తట్టినా గదిలోని వారు తలుపులు తీయకపోవడంతో అనుమానంవచ్చి కిటికీ తెరిచి చూడగా ఉదయ్, రోహిత నూల్ దారంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. రిసార్ట్ గదిలోనే పుసుపు, కుంకుమ, దారంతో పెళ్లి చేసుకుని గదిలోని ఫ్యాన్‌కు ఇరువురు ఉరిపెట్టుకుని మృతి చెందారన్నారు. రిసార్ట్ మేనేజర్ వేసంగి సాంబశివరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ, ఎస్ఐలు పేర్కొన్నారు.



బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న జిఎం అరుణ్‌కుమార్ జైన్

# భద్రతా విధానాలపై సిబ్బందికి కౌన్సెలింగ్ ఇవ్వాలి

## ట్రాక్ మెయింటెనెన్స్‌పై ఆకస్మిక తనిఖీలు అవసరం

## రైళ్ల కార్యకలాపాలపై జిఎం అరుణ్‌కుమార్ జైన్ సమీక్ష

**హైదరాబార్ (తార్నాక), జనవరి 10, ప్రభాతవార్త :** దక్షిణ మధ్యరైల్వే మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని సికిందరాబాద్‌లోని రైల్ నిలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు సికిందరాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూర, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డిఆర్ఎంలు) విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమా వేశంలో జోన్‌లో రైలు కార్యకలాపాల భద్రతపై జనరల్ మేనేజర్ సమీక్షించారు. ట్రాక్ మెయింటెనెన్స్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, భద్రతా విధానాలపై సిబ్బందికి కౌన్సెలింగ్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. రైళ్ల సమయ పాలనను కచ్చితంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జోన్ అంతటా నిర్మాణంలో ఉన్న స్థలాల్లో సరైన లైటింగ్, సైన్ బోర్డులు తదితర అన్ని భద్రతా మార్గదర్శకాలను పాటించాలని జనరల్ మేనేజర్ ఆదేశించారు. క్రాసింగ్‌లు, ట్రాక్‌లపై ఉన్న పాయింట్ల వద్ద అనుసరించాల్సిన భద్రతాపరమైన జాగ్రత్తలపై చర్చించారు. భద్రతకు సంబంధించిన సిబ్బంది అందరినీ ఈ భద్రతా డ్రైవ్‌లో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. షంటింగ్ చేసేటప్పుడు యార్డుల వద్ద చిన్న చిన్న సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఏసీ కోచ్‌లలో పొగను గుర్తించే పరికరాలు, అగ్నిమాపక యంత్రాలు మరియు ట్రాక్ మెయింటెయినర్లకు సంబందించి రైలు అప్రోచ్ హెచ్చరిక పరికరాలు, ఎస్. టి పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల లభ్యత గురించి అధికారులు వివరించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి అన్ని భద్రతకు సంబంధించి అవసరమైన పరికరాలను తగినంత నిల్వలను ఉంచడానికి చురుకైన కార్యాచరణ ప్రణాళికలను కలిగి ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జీఎం పయనీరింగ్ ప్రోగ్రెస్ – ఇన్నోవేషన్స్‌పై బుక్‌లెట్‌ను విడుదల చేశారు. జోన్‌లోని వివిధ శాఖలు, డివిజన్లు రూపొందించి అమలు చేసిన ఆవిష్కరణలను ఈ బుక్‌లెట్ హైలైట్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నో అవార్డులు, మరెన్నో రివార్డులు
## సాయి కుమార్ 50 యేళ్ల ప్రస్థానం

సాయి కుమార్ అంటే అందరికీ నాలుగు సింహాల డైలాగ్ గుర్తుకు వస్తుంది. పోలీస్ స్టోరీ సినిమాతో ఇండియన్ సినిమా హిస్టరీలో సాయి కుమార్ చెరగని ముద్ర వేసుకున్నారు. 1961 జులై 27న సాయి కుమార్ జన్మించారు. తండ్రి పి.జె.శర్మ, తల్లి కృష్ణ జ్యోతి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు సాయి కుమార్. తల్లి కృష్ణ జ్యోతి ఒకప్పుడు కన్నడ చిత్ర రంగంలో నటిగా సుప్రసిద్ధురాలు. అలా సాయి కుమార్‌కు కన్నడ మాతృ భాష అయింది. కానీ సాయి



కుమార్ మాత్రం సౌత్ ఇండస్ట్రీపై తన మార్క్ వేశారు. సినిమాల్లోకి రాక ముందు అంటే.. సరిగ్గా 1972 అక్టోబర్ 20న తొలిసారి ముఖానికి రంగేసుకున్నారు. మయసభ నాటకంలో దుర్యోధనుడి పాత్రలో నటించారు. ఆ తర్వాత నటుడిగా వెనుదిరిగి చూసుకోలేదు. బాలనటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి'తో తెరంగేట్రం చేశారు. ఆ సినిమా రిలీజ్ అయి నేటికి యాభై ఏళ్లు పూర్తయ్యాయి. ఆ తరువాత బాపు దర్శకత్వం వహించిన స్నేహం సినిమాలో మంచి నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి కుమార్ కెరీర్‌లో ఎన్నో మరుపు రాని హిట్ చిత్రాలున్నాయి. కన్నడ, తెలుగులో ఎన్నో ఎవర్‌గ్రీన్ చిత్రాల్లో ఆయన నటించారు. కన్నడలో పోలీస్ స్టోరీ తరువాత అగ్ని ఐపీఎస్, కుంకుమ భాగ్య, పోలీస్ స్టోరీ 2, లాకప్ డెత్, సర్కిల్ ఇన్స్పెక్టర్, సెంట్రల్ జైల్, మనే మనే రామాయణ తదితర చిత్రాలు బాక్సాఫీస్‌ని కొల్లగొట్టాయి. ఇక తెలుగులో అమ్మ రాజీనామా, కర్తవ్యం, అంతఃపురం, ఈశ్వర్ అల్లా, జగద్గురు ఆది శంకర, ఎవడు, పటాస్, పండుగ చేస్కో, భలే మంచి రోజు, సరైనోడు, సుప్రీం, చుట్టాలబ్బాయి, జనతా గారేజ్, మనలో ఒకడు, ఓం నమో వెంకటేశాయ, జైలవకుశ, రాజాది గ్రేట్, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా, మహర్షి, ఎస్ ఆర్ కళ్యాణమండపం, దసరా, సార్, ఇలా ఎన్నెన్నో చిత్రాల్లో నటించి మంచి పేరుని సంపాదించుకున్నారు. 2006లో సామాన్యుడు చిత్రంలోని పాత్రకు ఉత్తమ విలన్‌గా నంది అవార్డు అందుకున్నారు. 2010లో ప్రస్థానం చిత్రంలో ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు సాధించారు. సామాన్యుడు, ప్రస్థానం, రంగ్ తరంగ్ చిత్రాలలో నటనకుగాను ఫిలిం ఫేర్ అవార్డులు కైవసం చేసుకున్నారు. ప్రస్థానం సినిమాకు టీఎస్సార్‌టీవీ 9అవార్డును అందుకున్నారు. ఇక వెండితెరపైనే కాకుండా మాంచి కిక్కిచ్చే గేమ్ షో అంటూ బుల్లితెరపై 'వావ్' అనిపించుకున్నారు సాయి కుమార్. ప్రస్తుతం సాయికుమార్ ఓ సినిమాలో నటిస్తే అది బ్లాక్ బస్టర్ ఖాయం అన్నట్టుగా మారిపోయింది. గత ఏడాది సాయి కుమార్ నటించిన కమిటీ కుర్రోళ్లు, సరిపోదా శనివారం, లక్కీ భాస్కర్ వంటి చిత్రాలు బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి. ఇప్పుడు సాయి కుమార్ ఇండస్ట్రీలో అందరికీ లక్కీ హ్యాండ్ అని అనిపించు కుంటున్నారు. ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉన్న ఆర్టిస్టుల్లో సాయి కుమార్ ముందుంటారు. నటుడిగా యాభై ఏళ్లు పూర్తి అయినా కూడా లెక్కకు మించిన ప్రాజెక్టుల్లో భాగం అవుతూ బిజీగా ఉండటం ఒక్క సాయి కుమార్‌కే చెందింది.

# 'డాకు మహారాజ్' అద్భుతంగా ఉంటుంది

వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ఈ సంక్రాంతికి డాకు మహారాజ్ చిత్రంతో అలరించనున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న డాకు మహారాజ్ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలలో మరింత జోరును పెంచింది చిత్ర బృందం. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక ప్రగ్యా జైస్వాల్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**మీ సినీ ప్రయాణం ఎలా సాగుతోంది?** 2015లో తెలుగులో నాసినీ ప్రయాణం మొదలైంది. ఈ ప్రయాణంలో ఎందరో ప్రముఖ నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో కలిసి పని చేసి, సినిమా గురించి ఎన్నో విషయా లు నేర్చుకున్నాను. పలు మంచి సినిమాల్లో భాగమయ్యాను. మరిన్ని మంచి సినిమాలతో అలరించడానికి ప్రయత్నిస్తున్నాను.

**అఖండ, డాకు మహారాజ్, అఖండ2.. బాలకృష్ణతో వరుస సినిమాలు చేయడం ఎలా ఉంది?** బాలకృష్ణతో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నాను. కోవిడ్ సమయంలో ఎవరూ పెద్దగా సినిమా చేయలేదు. అలాంటి సమయంలో బోయపాటి శ్రీను అఖండ కథ చెప్పి, అంత గొప్ప సినిమాలో నన్ను భాగం చేశారు. ఆ సినిమా ఘన విజయం సాధించి, నా సినీ కెరీర్‌ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు డాకు మహారాజ్ లాంటి మరో మంచి సినిమాలో బాలకృష్ణ గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. డాకు మహారాజ్ కూడా ఘన విజయం సాధిస్తుందని, ఈ చిత్రంలోని నా పాత్రను ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను.


కథానాయిక ప్రగ్యా జైస్వాల్

**డాకు మహారాజ్‌లో మీ పాత్ర ఎలా ఉంటుంది?** ఇందులో నేను కావేరి పాత్ర పోషించాను. నటనకు ఆస్కారమున్న మంచి పాత్ర ఇది. డీ గ్లామ రస్ రోల్ చేశాను. నేను ఇప్పటివరకు పోషించిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది. కావేరి పాత్ర ను బాబీ డిజైన్ చేసిన తీరు బాగుంది. ఈ పాత్ర నాకు నటిగా ఛాలెంజింగ్‌గా అనిపించింది. కావేరి పాత్రతో పాటు ఈ సినిమాలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది.

**దర్శకుడు బాబీ గురించి?** బాబీ నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం ఇంత కాలానికి వచ్చింది. బాబీ అద్భుతమైన దర్శకుడు. మంచి మనిషి. సెట్స్‌లో చాలా కూల్‌గా ఉంటారు. నటీనటులను ఒత్తిడికి గురి చేయకుండా, వారి పనిని తేలిక చేసి, మంచి నటనను రాబట్టుకుంటారు. బాబీ కథ చెప్పినప్పుడే ఇది మంచి చిత్రం అవుతుందని నమ్మాను. నేను ఊహించిన దానికంటే గొప్పగా ఈ చిత్రాన్ని రూపొందించారు. బాలకృష్ణని సినిమాలో చాలా కొత్తగా చూపించారు. విజువల్స్ కూడా అద్భుతంగా ఉంటాయి.

**బాలకృష్ణ గురించి?** బాలకృష్ణకి సినీ పరిశ్రమలో ఎంతో అనుభవం ఉన్నప్పటికీ, ఇంకా కొత్తగా నేర్చుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. తనలో తాను స్ఫూర్తి నింపుకోవడమే కాకుండా, ఇతరులలోనూ ఆ స్ఫూర్తి నింపుతూ ఉంటారు. సెట్స్‌లో బాలకృష్ణ అందరితో ఎంతో సరదాగా ఉంటారు. సినిమాకి సంబంధించిన ఎన్నో విషయాలు ఆయన నుంచి నేర్చుకోవచ్చు. ఒక్కసారి కెమెరా ముందుకు వచ్చారంటే, నటుడిగా దర్శకుడికి ఏం కావాలంటే అది నూటికి నూరు శాతం ఇస్తారు.

**సితార ఎంటర్టైన్మెంట్స్ గురించి?** తెలుగులో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో నటించే అవకాశం రావడం ఆనందంగా ఉంది. సితారలో ప్రతిఒక్కరూ సినిమాపట్ల ఎంతోపాషన్‌తో ఉంటారు. దర్శకులను, టీంని ఎంతో నమ్ముతారు. అందరినిస్వేచ్ఛగా పని చేసుకోనిస్తారు. వంశీ తక్కువ మాట్లాడతారు.. కానీ ఎప్పుడూ మంచి సినిమాలను అందించడానికి తపిస్తూ ఉంటారు.

**తమన్ సంగీతం గురించి?** మన సినీ పరిశ్రమలో ఉన్న గొప్ప సంగీత దర్శ కులలో తమన్ ఒకరు. ముఖ్యంగా బాలకృష్ణ సినిమాల్లో ఆయన సంగీతం గొప్పగాఉంటుంది.

# 'బ్రహ్మా ఆనందం' నుంచి లవ్ లిరికల్ సాంగ్

మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో 100% సక్సెస్ రేటుని సాధించి అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న బ్యానర్ స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మా ఆనందం'. హాస్య బ్రహ్మ పద్మశ్రీ అవార్డ్ గ్రహీత బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్ నటించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పకులుగా డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూనిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది. 'బ్రహ్మా ఆనందం' మేకర్స్ ప్రమోషన్స్‌లో జోరు పెంచారు. అందులో భాగంగా ఈ సినిమా నుంచి 'ఆనందమాయే..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. శాండిల్య పీసపాటి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ పాటను శ్రీసాయి కిరణ్ రాయగా, మనీషా ఈరబత్తిని, యశ్వంత్ నాగ్ ఆలపించారు. పాటను గమనిస్తే.. ఇది క్యూట్ లవ్ సాంగ్. ఇందులో హీరోపై తన ప్రేమను హీరోయిన్ అందంగా వివరిస్తుంటే, హీరో మాత్రం తనకు డబ్బు మీదున్న ప్రేమ, అవసరాన్నిపాటగా పాడుకుంటున్నారు. ఇద్దరు భిన్నమైన మనస్తత్వాలున్న వ్యక్తులుగా హీరో, హీరోయిన్ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు డైరెక్టర్ నిఖిల్. చక్కటి పదాలు, వినసొంపైన ట్యూన్‌తో



పాట హృద్యంగా హత్తుకునేలా ఉంది. వెన్నెల కిషోర్ ఫుల్ లెంగ్త్ రోల్ పోషిస్తుండగా, సంపత్, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి శాండిల్య పిసాపాటి మ్యూజిక్ అందిస్తున్నారు. మితేష్ పర్వతనేని డీవోపీగా, ప్రణీత్ కుమార్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. నటీనటులు: రాజా గౌతమ్, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, ప్రియా వడ్లమాని. ఐశ్వర్య హోలక్కల్, సంపత్, రాజీవ్ కనకాల తదితరులు. సాంకేతిక వర్గం:బ్యానర్: స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాత: రాహుల్ యాదవ్ నక్కా, రచన, దర్శకత్వం: ఆర్.వి.ఎస్ నిఖిల్, సమర్పణ: శ్రీమతి. సావిత్రి, శ్రీ ఉమేష్ యాదవ్ దీవీశి: మితేష్ పర్వతనేని, సంగీతం: శాండిల్య పీసపాటి, ఎడిటర్: ప్రణీత్ కుమార్.

# మహిళా దర్శకురాలుగా బి.జయకు గుడ్ నేమ్!

సినిమా రంగంలోని సాంకేతిక విభాగాలలో మహిళలు రాణించడం అనేది తక్కువగా చూస్తుంటాం. అందులోనూ దర్శకత్వ శాఖలో తమ ప్రతిభను చాటుకున్న వారిని వేళ్ళ మీద లెక్కించవచ్చు. అలాంటి వారిలో మొదటగా భానుమతి, విజయనిర్మల వంటి వారి పేర్లు వినిపిస్తాయి. వీరి తర్వాత దర్శకురాలిగా ప్రేక్షకుల్ని మెప్పించి, విజయవంతమైన సినిమాలు రూపొందించిన వారిలో బి.జయ పేరును ప్రముఖంగా చెప్పుకోవాలి. జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ని ప్రారంభించి, కొన్ని సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేసిన తర్వాత సూపర్ హిట్ ఫిల్మ్ వీక్లీని స్థాపించి పత్రికారంగంలో కూడా విశేష పేరు ప్రఖ్యాతులు సాధించారు. ఆ తర్వాత దర్శకురాలిగా తన ప్రయాణం మొదలుపెట్టి అద్భుతమైన విజయాలు అందుకున్నారు. జర్నలిస్ట్ నుంచి దర్శకురాలిగా ఎదిగిన బి.జయ జయంతి జనవరి 11. ఈ సందర్భంగా ఆమె జీవిత విశేషాల గురించి, తన కెరీర్‌లో సాధించిన విజయాల గురించి తెలుసుకుందాం. 1964 జనవరి 11న తూర్పుగోదావరి జిల్లా



రావులపాలెంలో జన్మించారు బి.జయ. చెన్నయ్ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ.(ఇంగ్లీష్ లిటరేచర్), జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేశారు. అంతేకాదు, అన్నామలై విశ్వవిదాలయంలో ఎం.ఎ.(సైకాలజీ) అభ్యసించారు. చదువు పూర్తి కాగానే ఆంధ్రజ్యోతి దినపత్రికలో సినిమా జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ని ప్రారంభించారు. ఆ తర్వాత ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో కూడా పనిచేశారు. ఆరోజుల్లోనే సినిమా జర్నలిస్ట్‌లలో డైనమిక్ లేడీగా పేరు తెచ్చుకున్నారు. ఏ విషయాన్నయినా నిర్మొహమాటంగా చెప్పడం ఆమెకు మొదటి నుంచీ అలవాటు. పత్రికలలో ఆమె రాసే ఆర్టికల్స్ కూడా అలాగే ఉండేవి. దాంతో అందరి దృష్టినీ ఆకర్షించారు జయ. పత్రికా రంగంలో కొన్నేళ్లపాటు కొనసాగిన తర్వాత సినిమారంగంపై ఉన్న మక్కువతో దర్శకత్వ శాఖలో చేరి కొన్ని సినిమాలకు సహాయ దర్శకురాలిగా పనిచేశారు. అదే సమయంలో ఫిల్మ్ జర్నలిస్ట్‌గా, పి.ఆర్.ఓ.గా సినిమారంగంలో మంచి పేరు తెచ్చుకుంటున్న బి.ఎ.రాజును వివాహం చేసుకున్నారు. ఈ ఇద్దరూ పూర్తిఅంకితభావంతో తమ బాధ్యతలను నిర్వర్తించేవారు. అప్పటివరకు తమకు ఉన్న అనుభవంతో 1994లో సూపర్‌హిట్ ఫిల్మ్ వీక్లీని సొంతంగా ప్రారంభించారు. తొలి సంచికతోనే సంచల నం సృష్టించి ఆరోజుల్లో ప్రముఖంగా వున్న సినీ వారపత్రికలకు పోటీగా సూపర్‌హిట్ ఫిల్మ్ వీక్లీని నిలబెట్టారు బి.ఎ.రాజు, బి.జయ దంపతులు. ఆరోజు మొదలుకొని చివరి రోజుల వరకు ఒక్క వారం కూడా పత్రిక ఆలస్యం అవకుండా మార్కెట్‌లోకి తీసుకొచ్చిన ఘనత ఆ దంపతులకు దక్కుతుంది. సినిమా రంగంతో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న అనుబంధం, దర్శకత్వంపై తనకు ఉన్న ప్యాషన్ కారణంగా దర్శకత్వం వైపు జయ దృష్టిసారించారు. దానికి భర్త బి.ఎ.రాజు కూడా పూర్తి సహకారం అందించడంతో సూపర్‌హిట్ ఫ్రెండ్స్ పేరుతో చిత్ర నిర్మాణ సంస్థను ప్రారంభించి మొదటి ప్రయత్నంగా 'ప్రేమలో పావని కళ్యాణ్' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి బి.జయ దర్శకత్వ పర్యవేక్షణ చేశారు. ఆ తర్వాత 'చంటిగాడు' చిత్రంతో దర్శకురాలిగా ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. మొదటి సినిమాతోనే ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు జయ. ఈసినిమా 25 కేంద్రాల్లో శత దినోత్సవం జరుపుకుంది. ఆ తర్వాత ప్రేమికులు, గుండమ్మ మనవడు, సవాల్, లవ్‌లీ, వైశాఖం వంటి సినిమాలను రూపొందించి భానుమతి, విజయ నిర్మల తర్వాత అంతటి సక్సెస్‌ఫుల్ డెరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు బి.జయ. బి.ఎ.రాజు, బి.జయ దంపతులకు సినిమా రంగంతో విశేష అనుబంధం ఉండేది. హీరోలు, దర్శకులు, నిర్మాతలు, టెక్నీషియన్స్ అందరికీ వీరంటే ప్రత్యేక అభిమానం. ఇక తోటి జర్నలిస్టులతో ఈ దంపతులకు ఉన్న అనుబంధం ఎంతో గొప్పది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ ఎంతో గౌరవించేవారు.

# 'బాపు' నుంచి మెలోడీ సాంగ్ రిలీజ్

వెర్సటైల్ యాక్టర్‌బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్‌కామెడీ డ్రామా బాపు. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడ క్షన్స్ బ్యానర్స్‌పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ బాపు మ్యూజికల్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. యంగ్ హీరో ఆనంద్ దేవర కొండ అల్లో నేరేడల్లో పిల్లా సాంగ్‌ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హీరో ఆనంద్ దేవర కొండ మాట్లాడుతూ, అల్లో నేరేడల్లో పిల్లా సాంగ్ కంపోజిషన్ బ్యూటీఫుల్ అండ్ క్యాచిగా వుంది. రామన్న వాయిస్ ఈ సాంగ్‌కి పర్ఫెక్ట్. లిరిక్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. మణి లుక్ చాలా బావుంది. ఈ సినిమా మరో బలగం కావాలని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధృవన్ ఈ పాటని సోల్ ఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సెన్సేషనల్ సింగర్ రామ్ మిర్యాల తన ఎనర్జిటిక్ వోకల్స్ తో కట్టిపడేశారు. రఘురాం రాసిన లిరిక్స్ క్యాచిగా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. ఈ సాంగ్ ఇన్స్ంట్ హిట్‌గా నిలిచింది. బాపు నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఓ వ్యవసాయ కుటుంబం ఎమోషనల్ జర్నీగా వుంటుంది. ఓ కుటుంబ సభ్యుడు ఇతరుల మనుగడ కోసం తమ జీవితాన్ని త్యాగం చేయవలసి వచ్చినప్పుడు



ఫ్యామిలీ డైనమిక్స్ ఎలా మారుతుందో డార్క్ కామెడీ, హ్యూమర్, ఎమోషనల్‌గా హత్తుకునే నెరేటివ్‌తో సినిమా ఉండబోతోంది.

# వేధిస్తున్న వ్యక్తిపై సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్

సోషల్ మీడియా ద్వారా తనను వేధిస్తున్న వ్యక్తిపై సైబర్‌క్రైమ్‌లో కంప్లైంట్ చేసింది హీరోయిన్ నిధి అగర్వాల్. సదరు వ్యక్తి తనను చంపేస్తానంటూ సోషల్‌మీడియాలో కామెంట్స్ పంపిస్తున్నాడని కంప్లైంట్‌లో నిధిపేర్కొంది. ఈ వ్యక్తి తనతో పాటు తనకు ఇష్టమైన వారిని టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు నిధి అగర్వాల్ సైబర్ క్రైమ్ పోలీసులకు తెలిపింది. ఈ వ్యక్తి బెదిరింపుల వల్ల తాను మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నానని, సదరు నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిధి అగర్వాల్ తన ఫిర్యాదులో కోరింది. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పోలీసులు నిధి అగర్వాల్ కంప్లైంట్ తీసుకుని, విచారణ చేపట్టారు కెరీర్ పరంగా నిధి అగర్వాల్‌కు ఈ ఏడాది ఎంతో ప్రత్యేకమైనదిగా చెప్పుకోవచ్చు. ఆమె రెబెల్ స్టార్ ప్రభాస్ సరసన రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో కలిసి హరి హర వీరమల్లు సినిమాల్లో నటిస్తోంది. ఈ రెండు చిత్రాలు త్వరలో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.


హీరోయిన్ నిధి అగర్వాల్

# సూపర్ హిట్ సాంగ్స్‌తో సంతృప్తికరంగా నా కెరీర్

గీత రచయితగా తన ప్రస్థానం చాలా సంతృప్తికరంగా సాగుతోందని అన్నారు ప్రముఖ లిరిసిస్ట్ కేకే(కృష్ణకాంత్). గతేడాది రాసిన పాటలన్నీ చాట్ బస్టర్స్ కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ డబ్బింగ్ మూవీస్‌కు మ్యూజిక్ లవర్స్ ను మెప్పించే పాటలు రాసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. రీసెంట్ ఇంటర్వ్యూలో లిరిసిస్ట్‌గా తన అనుభవాలను పాత్రికేయులతో పంచుకున్నారు కేకే. గీత రచయితగా చాలా సంతృప్తిగా ఉన్నాను. గతేడాది నాకు అద్భుతంగా గడిచింది. మంచి పాటలు రాసే అవకాశం వచ్చింది. నేను ఉద్యోగం వదులుకుని పాటల రచయితగా పేరు తెచ్చుకోవాలని వచ్చిన లక్ష్యం నెరవేరిందనే సంతృప్తి కలుగుతోంది. నేను లాస్ట్ ఇయర్ రాసిన పాటలు, డబ్బింగ్ సినిమా పాటలతో సహా ఛాట్ బస్టర్స్ అయ్యాయి. మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుని వైరల్‌గా మారాయి. ఇటీవల పాన్ ఇండియా మూవీస్‌కు ఎక్కువగా పాటలు రాస్తున్నాను. పాన్ ఇండియా మూవీస్‌కు పాటలు రాయడం నాపై ఒత్తిడి పెంచడం లేదు. సలార్, రాధే శ్యామ్ లాంటి పాన్ ఇండియా మూవీస్‌కు పాటలు రాసినప్పుడు తెలుగులో రాసిన పాటను, ఇంగ్లీష్ లోకి ట్రాన్స్ లేట్ చేసి దాన్ని ఇతర భాషల లిరిక్ రైటర్స్‌కు పంపాలి. వాళ్లు అది చూసి వాళ్ల వెర్షన్‌లో రాస్తారు. పాన్‌ఇండియా మూవీస్‌వల్ల ఇదొక్కటే అదనపు వర్క్ అవుతోంది. ఒక సినిమాకు పాటలు రాయడానికి కథ మొత్తం తెలిస్తే రైటర్ కు అడ్వాంటేజ్ ఉంటుంది. నేను సింగిల్ కార్డ్ రాసిన సినిమాలు పడి పడి లేచె మనసు, సీతారామం(ఐదు పాటలు), సలార్, రాధే శ్యామ్ పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. సింగిల్ కార్డ్ రాసిన చిత్రాలన్నీ నాకు లిరిక్ రైటర్‌గా మంచి సంతృప్తిని అందించాయి. కేవలం పాట సందర్భం మాత్రమే కాకుండా కథ మొత్తం తెలియడం వల్ల ముందు పాటలో రాసిన పదాలను అవాయిడ్ చేసే అవకాశం లభిస్తుంది. గతేడాది నేను రాసిన పాటల్లో హాయ్ నాన్న మూవీలోని అడిగా పాట బాగా సంతృప్తిని ఇచ్చింది. సినిమాతో పాటు వివిధ మ్యూజిక్ కన్సర్ట్స్ ద్వారా ఈ పాట శ్రోతలకు బాగా చేరువయ్యింది. ఓం బీమ్ భుష్‌లోని అణువణువు పాట బాగా వైరల్ అయ్యింది. అలాగే డబ్బింగ్ మూవీ ఏఆర్‌ఎంలోని అంబరాల వీధిలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. జనక అయితే గనక సినిమాలో నా ఫేవరేట్టు నా పెళ్లామే పాట కూడా బాగా హిట్టయ్యింది. ఇలా నేను రాసిన పాటల్లో 90శాతం సక్సెస్ అవుతుండటం సంతోషంగా ఉంది.


ప్రముఖ గీత రచయిత కెకె


డింపుల్ హయాతి న్యూ లుక్

# ప్రత్యర్థి బౌలర్లకు దడ పుట్టిస్తూ..



చదువులో టాపర్.. బాస్కెట్ బాల్ ఆటలో గోల్డ్ మెడలిస్ట్.. ఇంకేముంది? పెద్దయ్యాక మంచి ఉద్యోగమైనా చేస్తుంది.. లేదంటే బాస్కెట్ బాల్ క్రీడాకారిణి అవుతుందమకున్నారంతా. కానీ అంచనాల్ని తలకిందులు వేస్తూ.. పదేళ్లకే క్రికెట్ బ్యాట్ అందుకుంది. ఈ ఆటనే శ్వాసగా భావించి దేశవాళీ పోటీలలో పరుగుల వరద పారింది.. సెలక్టర్ల దృష్టిలో పడి ఇటీవలే భారత జట్టుకు ఎంపికైంది. ఆరంగేట్ర సిరీస్‌లోనే కీలక ఆటలు ఆడి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది. ఢిల్లీకి చెందిన ప్రతీకా రావల్, ప్రస్తుతం ఓపెనర్గా రాణిస్తోన్న ఈ యంగ్ ఎ భారత జట్టులో తన పదిలపరచుకుంది. బలమైన ఫుట్వర్క్, కచ్చితత్వం, భారీ షాట్లతో అలరిస్తోన్న ఈ కొత్తమ్మాయి ఎవరంటూ.. అభిమానులు నెట్టింట తెగ వెతికేస్తున్నారు. మరి, ప్రత్యర్థి బౌలర్లకు దడ పుట్టిస్తున్న ప్రతీక గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందామా..:

**దేశవాళీ పోటీలలో రాణించి..** పెద్దయ్యాక ఫలానా ఉద్యోగం చేయాలి? ఫలానా రంగంలో స్థిరపడాలి.. అని భవిష్యత్తు గురించి ఎన్నో కలలు కంటాం. ఆ కలల్ని నిజం చేసుకునేందుకు అహర్నిశలూ శ్రమిస్తాం. ఢిల్లీకి చెందిన ప్రతీకా రావల్ కూడా ఇలాగే తన భవిష్యత్తు గురించి గొప్పగా ఊహించుకుంది. పదేళ్లకే క్రికెట్ బ్యాట్ పట్టిన ఈ అమ్మాయి.. అంతర్జాతీయ టోర్నీల్లో దేశం తరపున ఆడాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే. తీవ్రమైన మార్గం పోటీని తట్టుకొని సెలెక్టర్ల దృష్టిలో పదాలంటే దేశవాళీ పోటీలలో రాణించడమొక్కటే. అందుకే పలు దేశవాళీ టోర్నీల్లో తన బ్యాటింగ్ విన్యాసాలతో అందర్నీ అబ్బురపరిచింది యంగ్ టాలెంట్. తన సొంత రాష్ట్రానికి ఆడడమే కాకుండా.. పలు మ్యాచుల్లో ఢిల్లీ రాష్ట్ర జట్టు కెప్టెన్‌గానూ వ్యవహరించింది. 'అండర్ 23 టీ20 ప్రపంచకప్'లో తమ జట్టు ఫైనల్‌కు చేర్చడంలో కీలక భూమిక పోషించింది. అంతేకాదు సీనియర్ విమెన్స్ వన్ కేప్‌లో అత్యధిక పరుగులు సాధించిన ప్రతీకకు సెలెక్టర్ల నుంచి పిలుపొచ్చింది. అంతే... తన కల సాకారమైన సంతోషంలో ఎగిరి గంతేసినంత పనిచేసి యువ క్రికెటర్, ఇటీవలే స్వదేశంలో వెసి డీస్‌తో జరిగిన సిరీస్‌కు ఎంపికైన ఆమె భారత మహిళల జట్టు తరపున 15వ ప్లేయర్‌గా అరంగేట్రం చేసింది. వైస్ కెప్టెన్ స్మృతి మందాన చేతుల మీదుగా డెబ్యూ క్యాప్ అందుకొని మురిసిపోయింది ఆల్రౌండర్.

**షఫాలీని మరిపిస్తూ..** ఈ అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించినట్లనిపిస్తోంది. ఈ టోర్నీ విజయంతో నా కెరీర్‌ను ఘనంగా ప్రారంభించాలనుకుంటున్నా. జట్టు నాకిచ్చిన ఈ అంశాలను నిలబెట్టుకుంటా.. అంటూ తొలి వేదికపై భారీ అంచనాల మధ్య మైదానంలోకి అడుగు పెట్టింది. కానీ, అంతర్జాతీయ మ్యాచ్ కదా?.. అదీ ఓపెనింగ్.. తడబడుతుందేమో? అనుకున్నారంతా! కానీ లేడీ సెహ్వాగ్ పేరొందిన షఫాలీ వర్మ స్థానంలోనే బరిలోకి దిగిన ఆమె.. షఫాలీని మరిపించేలా తొలి మ్యాచ్‌లోనే తన




మాయాజాలాన్ని ప్రదర్శించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో తన అరంగేట్రాన్ని ఘనంగా చాటింది ఢిల్లీ బ్యాట్స్‌మన్.

**మెరుపు బ్యాటింగ్ తో..!** సాధారణంగా మొదటి మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యారు చాలామంది. కానీ ప్రతీక అలా కాదు.. తన అద్భుత పెర్ఫార్మెన్స్ ఎన్నో మ్యాచ్‌లు ఆడిన అనుభవజ్ఞురాలిని తలపించింది. వెస్టిండీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్మృతితో కలిసి గొప్ప ఇన్నింగ్స్ ఆడింది ఓపెనర్. తొలి మ్యాచ్‌లో 40 పరుగులతో తొలి తృటిలో అర్ధ శతకం చేజార్చుకున్నా.. రెండో మ్యాచ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగి అర్ధ సెంచరీ చేసింది. ఇక స్పిన్ బౌలర్గానూ సత్తా చాటి ఒక వికెట్ తీసింది. ఇలా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్. వరుసగా రెండు మ్యాచుల్లోనూ కీలక పాత్ర పోషించిన ఈ యువ ప్రతిభను మాజీ క్రికెటర్లు అభినందిస్తున్నారు. 'మహిళల క్రికెట్‌లో కొత్త స్టార్ పుట్టుకొచ్చిందం'టూ కితాబిస్తున్నారు. సాధారణంగా మొదటి మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యారు చాలామంది. కానీ ప్రతీక అలా కాదు.. తన అద్భుత పెర్ఫార్మెన్స్ ఎన్నో మ్యాచ్‌లు ఆడిన అనుభవజ్ఞురాలిని తలపించింది. వెస్టిండీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్మృతితో కలిసి గొప్ప ఇన్నింగ్స్ ఆడింది ఓపెనర్. తొలి మ్యాచ్‌లో 40 పరుగులతో తొలి తృటిలో అర్ధ శతకం చేజార్చు కున్నా.. రెండో మ్యాచ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగి అర్ధ సెంచరీ చేసింది. ఇక స్పిన్ బౌలర్గానూ సత్తా చాటి ఒక వికెట్ తీసింది. ఇలా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్.

వరుసగా రెండు మ్యాచుల్లోనూ కీలక పాత్ర పోషించిన ఈ యువ ప్రతిభను మాజీ క్రికెటర్లు అభినందిస్తు న్నారు. 'మహిళల క్రికెట్‌లో కొత్త స్టార్ పుట్టుకొచ్చిం దం'టూ కితాబి స్తున్నారు. ప్రతీక క్రికెటర్ కావడానికి కారణం ఆమె తండ్రి ప్రదీప్ రావల్. ఆయన సర్టిఫైడ్ లెవెల్2 అంపైర్. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే మ్యాచ్‌లకు అంపైరింగ్ చేస్తారు. తన కూతురిని క్రికెటర్‌గా చూడాలని ఆశపడ్డారాయన. అందుకే చిన్న తనంలో ప్రతీకను తనతో పాటు స్టేడియానికి తీసు కెళ్లేవారు. అలా తనకు తెలియకుండానే ఆమెకు క్రికెట్పై ఇష్టం పెరిగింది. అప్పటివరకూ బాస్కెట్ బాల్ క్రీడాకారిణిగా రాణిస్తూ.. జాతీయ క్రీడల్లో బంగారు పతకం గెలుపొందిన ప్రతీకకు తన తండ్రి క్రికెట్ బ్యాట్ కొనిచ్చారు. క్రికెట్ కోచింగ్ అధిక ఖర్చుతో కూడుకున్న దని తెలిసినా వెనకాడలేదా యన. ఇలా తన తండ్రి ప్రోత్సా హంతో స్థానిక క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకున్న ప్రతీక.. తక్కువ సమ యంలోనే క్రికెట్ మెలకువలు ఒంటబట్టించుకుంది. తండ్రి కష్టాన్ని వృథా. చేయకూడదనే సంకల్పం ఆమె ఆటపై మరింత శ్రద్ధ పెట్టేలా చేసింది. ఇక శిక్షణలో భాగంగా అబ్బాయిలతో పోటీపడి మరీ బౌండరీలు కొడుతూ 'ది బెస్ట్ స్టూడెంట్' అనిపించుకుంది. ఇలా ఓవైపు క్రికెటర్‌గా రాటుదేలుతూనే.. మరోవైపు చదువు పైనా దృష్టి పెట్టింది ప్రతీక ఇంటర్‌లో 92.5 శాతం మార్కులు తెచ్చుకొన్న ఈ డ్యాషింగ్ ఓపెనర్.. ఢిల్లీ యూనిర్శిటీలో సైకాలజీ కోర్సు పూర్తి చేసింది. □

## తిరుప్పావై

### 28వ పాశురము



కఱవైగళ్ పిన్ షెస్టు కానమ్
శేరుండోమ్,
అఱివొంఱుమిల్లాత ఆయ్కులత్తు,
ఉన్తన్నై,
ప్పిఱ పెఱున్దనై పుణ్ణియమ్
యాముడై యోమ్,
కుఱైవొన్ఱు మిల్లాద గోవిందా!
ఉన్దన్నోడు
ఉఱవేల్ నమక్కు ఇంగు ఒళిక్క
ఒళియాదు,
అఱియాద పిళ్ళైగళోం
అన్బినాల్, ఉన్దన్నై
శిఱు పేరళైత్తనవుమ్ శీఱి
యరుళాదే,
ఇఱైవా నీ తారాయ్ పఱై యేలో
రెమ్బావాయ్

పశువులను అడవిలోనికి తీసుకెళ్ళి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకులములో పుట్టినవారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము పోగొట్టుకో జాలము. ఓ గోవిందా అని స్వామియని ప్రేమతో నిన్ను చిన్నచిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోపగించుకోకు, లోక మర్యాద తెలియని పిల్లలము. 'పర' యను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణుణ్ణి అడుగుతున్నారు. ఫలం: అరిషడ్ వర్గాలను నాశనం చేయడం"

## చాడీలు వద్దు !



ఎంత ప్రాణ స్నేహితులైనా.. అప్పుడప్పుడూ వారి మధ్యా చిన్న చిన్న అపార్థాలు చోటుచేసు కుంటాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది ఈ గొడవలు గురించి ఇతర స్నేహితులతో పంచు కోవడం, వారి గురించి నెగెటివ్‌గా చెప్పడం, లేనిపోని చాడీలు చెప్పడం.. వంటివి చేస్తుంటారు. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవడమంటే ఇదే అంటున్నారు నిపుణులు. దీనివల్ల మీ గురించి, మీ స్నేహం గురించి అవతలి వారికి నెగెటివ్ అభిప్రాయం ఏర్పడుతుంది. అలాగే మీ ప్రాణ స్నేహితురాలికీ మీపై ఉన్న సదభిప్రాయం దెబ్బతింటుంది. ఫలితంగా గొడవలు మరింత పెద్దవవుతాయి. మీ మధ్య స్నేహబంధమూ సన్నగిల్లుతుంది. ఇన్ని సమస్యలు కొనితెచ్చు కోవడం కంటే ఓపికతో మీరిద్దరే గొడవల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా మీ స్నేహబంధమూ మరింత దృఢమవుతుందని చెబుతున్నారు. □

## శారీనే స్టైయిల్ మారింది !

ఇదీ శారీనే కొంచెం స్టయిల్ మారిందంతే . సౌకర్యంగా ఉండే ఫ్యాషనబుల్ డ్రెస్సుల కోసం నవతరం ఎప్పుడూ వెతుకుతుంటుంది. అలాగని సంప్రదాయాన్ని వదిలిపెట్టదు. ఈ విషయాలపై స్పష్టత ఉన్న డిజైనర్లు చీరను ఎన్ని హంగులుగా తీర్చిదిద్దుతున్నారో చూడాల్సిందే! డ్రెస్‌ను పోలి ఉండేలా.. శారీ అనిపించేలా ఇండోవెస్ట్రన్ లుక్‌తో ఆకట్టుకునేలా యంగ్‌స్టర్స్ ఆలోచనలకు తగినట్టుగా డిజైన్ చేస్తున్నారు. అన్ని రకాల ఫ్యాబ్రిక్.. కాటన్, సిల్క్, చందేరీ.. ఏ ఫ్యాషన్ శారీ అయినా ఈ డిజైన్‌కు వాడచ్చు. పల్లూను కుర్తా స్టైల్ ధరించి, నడుము భాగంలో బెల్ట్‌సెట్ చేస్తే మరో శారీ స్టైల్ మీ సొంతం అవుతుంది.









## ఆరోగ్య భాగ్యం

## ప్రోస్టేట్ టి.బి -2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

వ్యాధి నిర్ధారణ : ఛాతీ ఎక్స్ రే, మూత్రపరీక్ష, కల్చర్ టెస్ట్, చర్మ పరీక్ష,కిడ్నీటెస్ట్, ఇంట్రావీనస్‌న యూరోగ్రామ్, ట్రాన్స్ రెక్టల్ ఆల్ట్రాసోనోగ్రామ్, ప్రోస్టేట్ బయాప్సీ, యురెత్రోస్కోపీ వంటి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

**జాగ్రత్తలు :** స్త్రీలలో జననేంద్రియాల టి.బి. సర్విసైటిస్ యూరత్రైటిస్ వున్నప్పుడు వారిని కలిసిన మగవాళ్లల్లో యురెత్రల్ టి.బి. వస్తుంది. వీరి వీర్యంలో టి.బి. బాసిల్లై ఉంటుంది. కిడ్నీ, బ్లాడర్ డామేజ్ అయిన తర్వాత అల్సర్ తయారై ఫిస్టులా స్ట్రిక్చర్ తయారవుతుంది.కాబట్టి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పడుకునే ముందు నద్రపదార్థాల్ని తక్కువగా తీసుకోవాలి. కాఫీ, టీ, ఆల్కహాల్ తీసుకోవడం తగ్గించాలి. క్రొవ్వు తక్కువున్న ఆహారాని తీసుకోవాలి. ఆహారంలో భాగంగా క్యాబేజి, కాలీఫవర్, బ్రకోలీ వంటి కూరగాయల్ని తీసుకోవడం స్ట్రాబెర్రస్, బ్లాక్ బెర్రీస్, టమోటాలు, ఆరెంజెస్, ఎండు ద్రాక్ష దానిమ్మ, నిమ్మ, నారింజ, గుమ్మడి వంటి ఆంటీ ఆక్సిడెంట్స్ ఉన్న పండ్లని తీసుకోవాలి. ఇవేగాకుండా బ్రౌన్‌రైస్, ఓట్స్, క్వినోవా, బీన్స్, వాల్‌నట్స్ వంటివి తీసుకోవాలి. పాల ఉత్పత్తులు, రెడ్‌మీట్ తక్కువగా తీసుకోవాలి. విటమిన్ డి ఉన్న ఆహార పదార్థాల్ని తీసుకోవాలి. ఆంటీ ట్యూబర్క్యులార్ చికిత్స 18–24 నెలలపాటు తీసుకోవాల్సి ఉంటుంది. అవసరమైతే శస్త్రచికిత్స చేసుకోవాల్సి ఉంటుంది. కాంప్లికేషన్స్ ఏర్పడకుండా సకాలంలో వ్యాధిని గుర్తించి తగిన .జాగ్రత్తలు చికిత్స తీసుకోవాలి.

హోమియో చికిత్స, ఆర్స్ **ఆల్బ్ :** మూత్రంలో రక్తం, చీము పోవడం, మూత్రం కొద్దిగా, మంటతో అప్రయత్నంగా పోతుంది మూత్ర విసర్జనానంతరం పొట్టలో నీరసంగా ఉండే వారికిది మంచి మందు.

**లైకోపోడియం :** మూత్రం కొద్దిగా చుక్కలు చుక్కలుగా బాధతో పోవడం నడుంనొప్పి, నపుంసకత్వం, ప్రోస్టేట్ గ్రంథి వాచి పెద్దదవడం, మూత్రంలో రక్తం పోవడం, మూత్రకోశంలో వాపు రావడం వంటి లక్షణాలున్న వారికిది మంచి మందు.

**తూజా :** గజ్జల్లో లింప్ గ్రంథులు వాయడం, మూత్ర నాళంలో మంట దురద ఉండడం, ప్రోస్టేట్ గ్రంథి నుంచి స్రావం రావడం నపుంస కత్వం దగ్గు, ఉబ్బసం ఉండే వారికిది మంచి మందు సెబాల్ సెర్యులేటా ప్రోస్టేట్ టి.బి.కిది మంచి మందు దీన్ని మదర్ టించర్ రూపంలో వాడుకోవచ్చు. ఇవేగాక స్టాఫిశాగ్రియా కోనియం, క్లెమటిస్, ఛిమఫిలా మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో వాడుకోవచ్చు. □



## చర్మ సంరక్షణ జాగ్రత్తలు !




చర్మ సంరక్షణ విషయం లో మనం ఓ రకంగా అదృష్టవంతులమే అని చెప్పు కోవాలి. ఎందుకంటే ఫుడ్ అలర్జీకి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు ఇక్కడి వారిలో ఉండవు. అయితే కొద్దిమందికి మాత్రమే ఈ సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమయంలో చర్మంలో కూడా చాలా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలో చర్మం రఫ్‌గా తయారవుతున్నా.. డల్‌గా కనిపిస్తున్నా ఓ సారి వైద్య నిపుణులను సంప్రదించి అలర్జీ టెస్ట్ చేయించుకోవడం అవసరం. దీంతో పాటు చర్మం సంరక్షణకు సంబంధించి కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ✪. మన శరీరానికి సరిపడే ఆహారం మాత్రమే తీసుకోవాలి. అదే మన ఆరోగ్య నికి మంచిది. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్ డెయిరీ ప్రొడక్ట్స్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజుకు కనీసం 2 లీటర్ల నీళ్ల తాగడం తప్పనిసరి. ✪ ఏ కాలమైనా సరే – బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి. ✪ అదే విధంగా అవసరాన్ని బట్టి డెర్మటాలజిస్ట్ సలహా మేరకు సి-విటమిన్ అధికంగా లభించే సీరంను రోజూ చర్మానికి రాసుకోవాలి. ఇది చర్మ సంరక్షణకు ఎంతగానో ఉపకరిస్తుంది. ✪. చర్మంలో తేమ స్థాయిలు తగ్గకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ప్రత్యేకించి మెడ భాగంలో, కళ్ల కింద మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవాలి. ✪ రోజుకు రెండుసార్లు శుభ్రమైన నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలి. ముఖం కడుక్కునేటప్పుడు చేతులతో మరీ గట్టిగా రుద్దకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే చర్మం పొడిబారిపోయే ప్రమాదముంది. ✪. మచ్చలు, మొటిమలు ఏర్పడితే వాటిని గిల్లకూడదు. అలా చేస్తే ఆ ప్రాంతం మరింత అందవిహీనంగా తయారవుతుంది. □



- టి.య్. దమయంతి
సనత్‌నగర్

## రంగ వల్లిక







- సుధారాణి
మలకపేట

17 చుక్కలు 3 వరుసలు ఇటు అటు వదిలి 3 వరకు

24 చుక్కలు
8 వచ్చేవరకు
సరిచుక్కలు







ఎం.సాయిజయంతిరెడ్డి
శ్రీపురం నెల్లూరుజిల్లా

15 చుక్కలు 3 వరుసలు, 3 వచ్చేవరకు సరిచుక్కలు

# బలహీనంగా టీమిండియా

## వేధిస్తున్న బౌలర్ల కొరత

## ఎడమ చేతి పేసర్ లేకపోవడం, స్పిన్ విభాగంలోనూ లోటు



**న్యూఢిల్లీ:** భారత జట్టు ఇటీవల కాలంలో ఎప్పుడూ లేనంతగా బలహీనంగా కనబడుతోంది. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో పాటు, పదేండ్ల తర్వాత బోర్డర్ గవా స్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియాకు అప్పగించిన సిరీస్‌లలో ఓటములకు బ్యాటింగ్ వైఫల్యమే అని చెబుతున్నప్పటికీ, బుమ్రాను మినహాయిస్తే ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించిన, కనీసం భయపెట్టిన బౌలర్ లేకపోవడంవిశేషం. ఆసీస్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇది కొట్టొచ్చినట్టు కనిపించింది. బ్యాటింగ్‌లో ఎంతోమంది మెరికల్లాంటి ఆటగాళ్లు వస్తున్నా, బౌలింగ్‌లో మాత్రం ఆలోటు స్పష్టంగా కనిపిస్తోంది. గత దశాబ్ద కాలంలో బుమ్రా, షమీ వంటి బౌలర్ల పుణ్యమా అని ఆ వేదన కాస్త తగ్గినా వీరిలో ఎవరు లేకపోయినా ఫలితాలు జట్టుకు అనుకూలంగా రావడం లేదు. ఆసీస్‌తో బుమ్రా ఒక్కడే ఐదు మ్యాచ్‌లలో 32 వికెట్లు తీస్తే, సిరాజ్, ప్రసిధ్, ఆకాశ్, హర్షిత్ కలిసి తీసింది 35 వికెట్లు. జట్టుకు అవసరమున్న ప్రతిసారీ బుమ్రా వికెట్లు పడగొట్టి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. అయితే అతడికి సహకారం అందించే బౌలర్లే కరువయ్యారు. గత రెండు సిరీస్‌లలో బుమ్రాకు అండగా షమీ కంగారూలను బెంబేలెత్తించాడు. ఇప్పటి వరకూ 36 మ్యాచ్‌లాడిన సిరాజ్, ఇప్పటికీ గేమ్ ఛేంజర్ కాలేకపోతున్నాడు. బుమ్రా లేకుంటే అతడి మీద ఆధారపడొచ్చన్న నమ్మకాన్ని జట్టుకు ఇవ్వలేకపోతున్నాడు. సిడ్నీ టెస్టులో ఆడిన ప్రసిధ్, తరుచూ గాయాలబారిన పడుతూ జట్టులోకి వస్తూ పోతున్నా ఇప్పటికీ అతడు నిలకడగా రాణించలేక పోతున్నాడు. ఆకాశ్, ముకేశ్, హర్షిత్ వంటి బౌలర్లకు అంతర్జాతీయ అనుభవం తక్కువ.

అలాగే చాలాకాలంగా భారత్‌ను వేధిస్తున్న మరో సమస్య ఎడమ చేతి వాటం పేసర్ లేకపోవడం. అర్ష్‌దీప్ సింగ్ రూపంలో టీ20లలో ఆ కొరత కాస్త తీరినప్పటికీ అతడు ఇంకా వన్డే, టెస్టులలో నిరూపించుకోలేదు. టెస్టులలో అరంగేట్రమే చేయలేదు. యశ్ దయాల్ రూపంలో ఓ ఆప్షన్ ఉన్నప్పటికీ దేశవాళీలో అతడి ప్రదర్శన అద్భుతం అనిపించేంత గానైతే లేదు. ఐపిఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున అదరగొట్టి బంతిని విసరడంలో కొత్త రికార్డులు నెలకొల్పిన మయాంక్ యాదవ్ ఆశలు కల్పిస్తున్నాడు. కానీ అతడు ఏ మేరకు ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటాడనేది వేచి చూడాలి. అవేశ్ ఖాన్, ముఖేష్ చౌదరి, మోహ్సిన్ ఖాన్, ఉమ్రాన్ మాలిక్ వంటి యువ బౌలర్లను సానబెట్టి వారికి తరుచుగా అవకాశాలు ఇవ్వాలి.

ఎవరో ఒకరి మీద ఆధారపడకుండా బెంచ్‌ను పటిష్టంగా తయారుచేసుకుంటే విదేశీ పిచ్‌లపై ప్రధాన బౌలర్లు లేనప్పటికీ సిరీస్‌లు గెలవడం పెద్ద కష్టమేం కాదు. పేస్‌తో పాటు భారత్ బౌలింగ్‌కు ప్రధాన ఆయుధమైన స్పిన్ విభాగంలోనూ లోటు కనిపిస్తోంది. అశ్విన్ రిటైర్మెంట్‌తో ఆ స్థాయిలో ప్రత్యర్థులను తిప్పలుపెట్టే స్పిన్నర్ భారత్‌కు కరువయ్యాడు. రవీంద్ర జడేజా సైతం కెరీర్ చరమాంకంలోనే ఉన్నాడు. వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ రూపంలో స్పిన్ ఆల్‌రౌండర్లు కనిపిస్తుండటం సానుకూలాంశం అయినప్పటికీ దేశవాళీల్లో రాణిస్తున్న తనుష్ కొటియాన్ వంటి స్పిన్నర్లను తీర్చిదిద్దడం ఆవశ్యకం.

## వరల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీలో..

## సాత్విక్, చిరాగ్ జోడీ జోరు

**న్యూఢిల్లీ:** మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీకి కొత్త సీజన్‌లో శుభారంభం లభించింది. ఈ టోర్నమెంట్‌లో ఈ భారత్ ద్వయం తమ జోరును కొనసాగిస్తోంది. కౌలాలంపూర్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో గత ఏడాది రన్నరప్ సాత్విక్-చిరాగ్ ద్వయం 21-15, 21-15తో మలేసియాకు చెందిన నూర్ మొహమ్మద్ అజ్రియాన్-టాన్ వీ కియోంగ్ జోడీపై గెలిచింది. 43 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రెండు గేముల్లో భారత జంట స్పష్టమైన ఆధిపత్యం కనబరిచింది.

ఇక మహిళల డబుల్స్‌లో భారత కథముగిసింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-15, 19-21, 19-21తో చైనాకు చెందిన జియా యీ ఫాన్-జాంగ్ షు జియాన్ జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట 13-21, 20-22తో చైనాకు చెందిన చెంగ్ జింగ్-జాంగ్ చి ద్వయం చేతిలో, మరో భారత్‌కుచెందినజంట సతీశ్ కరుణాకరన్-ఆద్యా వరియత్ 10-21, 17-21తో మలేసియాకు చెందిన సూన్ హువార్ గో-షెవోన్ జెమీలాయ్ జోడీ చేతిలో పరాజయం చవిచూశాయి. కాగా సింగిల్స్ విభాగంలోనూ భారత పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రణయ్ 8-21, 21-15, 21-23తో చైనాకు చెందిన లీ షి ఫెంగ్ చేతిలో ఓటమి పాలయ్యాడు.

## తొలి మ్యాచ్‌లో సన్ రైజర్స్ చిత్తు

### 97 పరుగుల తేడాతో ఎంఐ కేఫ్ టౌన్ గెలుపు



**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టి20 లీగ్-2025ను డిఫెండింగ్ ఛాంపియన్స్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఘోర ఓటమితో ఆరంభించింది. సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఎంఐ కేప్ టౌన్‌తో జరిగిన మ్యాచ్‌లో 97 పరుగుల తేడాతో సన్ రైజర్స్ పరాజయం పాలైంది. 175 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ ఈస్టర్న్ కేఫ్ ఎంఐ బౌలర్ల ధాటికి 15 ఓవర్లలో కేవలం 77 పరుగులకే కుప్పకూలింది. ఎంఐ ఆల్ రౌండర్ డెలానో పోట్‌గిటర్ 5 వికెట్లతో ఈస్టర్న్ కేప్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ చేసిన పోట్‌గిటర్ కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడితో పాటు ట్రెంట్ బౌల్ట్ రెండు, లిండే, ఒమర్జాయ్ తలా వికెట్ సాధించారు. సన్ రైజర్స్ బ్యాటర్లలో కెప్టెన్ ఐడైన్ మార్‌క్రమ్ 19 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగితా బ్యాటర్లంతా పూర్తిగా తేలిపోయారు. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ కేప్టౌన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. మొదటి ఓవర్లోనే సన్ రైజర్స్ పేసర్ మార్కో జానెసన్, రీజా హెండ్రిక్స్‌ను ఔట్ చేసిన కేప్‌టౌన్ జట్టుకు బిగ్ షాకిచ్చాడు. ఆ తర్వాత రాస్సీ వాన్ డెర్ డస్సెన్ 16 పరుగులు, కానర్ ఎస్టెరీహాజెన్ 22 పరుగులు చేసి ఎంఐ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే వీరిద్దరూ వరుస క్రమంలో ఔట్ కావడంతో కేప్టౌన్ జట్టు మళ్లీ కష్టాల్లో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన యువ ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసం సృష్టించాడు. సన్ రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మైదానం నలుమూలల బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 29 బంతులు మాత్రమే ఎదుర్కొన్న జూనియర్ ఏబీడీ 2 ఫోర్లు, 6 సిక్సర్లతో 57 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు, పోట్‌గిటర్ ఆఖరిలో 12 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్‌తో 25 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సన్ రైజర్స్ బౌలర్లలో మార్కో జానెసన్, గ్లీసన్ తలా రెండు వికెట్లు సాధించగా, బేయర్స్ స్వాన్‌పోయెల్, లైమ్ డాసన్, హర్మర్ తలా వికెట్ సాధించారు.



## మహిళల తొలి వన్డేలో..

# టీమిండియా గెలుపు

### 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల తొలి వన్డేలో ఐర్లాండ్‌పై భారత్ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక వన్డే సిరీస్ కోసం ఐర్లాండ్ మహిళా జట్టు తొలిసారి భారత్‌లో పర్యటిస్తోంది. సిరీస్‌లో భాగంగా రాజ్‌కోట్ వేదికగా శుక్రవారం తొలి వన్డే జరిగింది. ఈ మ్యాచ్లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. ఓపెనర్ (కెప్టెన్) గాబీ లెవిస్ 129 బంతుల్లో 92 పరుగులు, 15 ఫోర్లు రొటికట ఎనిమిది పరుగుల తేడాతో సెంచరీ మిస్ చేసుకోగా, మిడిలార్డర్ బ్యాటర్ లియా పాల్ 73 బంతుల్లో 59 పరుగులు, 7 ఫోర్లు చేసి అర్ధ సెంచరీతో రాణించింది. ఆఖర్లో అర్లీన్ కెల్లీ 25 బంతుల్లో 28 పరుగులు, 4 ఫోర్లుతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో ఐర్లాండ్ గౌరవప్రదప్రమైన స్కోర్ చేయగలిగింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో వీరు మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. వికెట్ కీపర్ కౌల్టర్ రెయిలీ 15 పరుగులతో అజేయంగా నిలువగా, సారా ఫోర్బ్స్ 9 పరుగులు, ఉనారేమండ్ హోయ్ 5 పరుగులు, ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 9 పరుగులు, లారా డెలానీ 0తో విఫలమయ్యారు. భారత బౌలర్లల్లో ప్రియా మిశ్రా రెండు వికెట్లు పడగొట్టగా, దీప్తి శర్మ, సయానీ సత్‌ఘరే, టిటాస్ సాధు తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక 239 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్, 34.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఆడుతూ పాడుతూ విజయం సాధించింది. ఓపెనర్ స్మృతి మంధన 29 బంతుల్లో 41 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియా గెలుపుకు పునాదివేసింది. మరో ఓపెనర్ ప్రతీక రావల్ 96 బంతుల్లో 89 పరుగులు, 10 ఫోర్లు, ఒక సిక్స్ చేసి టీమిండియాను లక్ష్యానికి దగ్గర చేసింది. ఆఖర్లో తేజల్ హసబ్నిస్ 46 బంతుల్లో 9 ఫోర్ల సహాయంతో 53 పరుగులు చేసి అజేయంగా మెరుపు అర్థ శతకం సాధించి టీమిండియాను విజయతీరాలకు చేర్చింది. భారత్ ఇన్నింగ్స్‌లో హార్లీన్ డియోల్ 32 బంతుల్లో 20 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్ 6 బంతుల్లో 9 పరుగులు, రీచా ఘోష్ 2 బంతుల్లో 8 పరుగులో నాటౌట్‌గా భారత్ విజయంలో తమ వంతు పాత్ర పోషించారు. ఐర్లాండ్ బౌలర్లలో అమీ మగూర్ 3 వికెట్లు పడగొట్టగా, ప్రియ సర్జంట్ ఓ వికెట్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ ప్లేయర్ ఓర్లా ఫ్రెండర్‌గాస్ట్ మూడు క్యాచ్‌లు పట్టింది. ఈ గెలుపుతో భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

## ఖోఖో వరల్డ్ కప్‌కు భారత్ జట్లు ఖరారు

**న్యూఢిల్లీ:** తొలిసారిగా నిర్వహిస్తున్న ప్రపంచ కప్ ఖోఖో టోర్నమెంట్‌కు భారత్ జట్లను ఎంపిక చేశారు. ప్రపంచ కప్‌లో పాల్గొనే మహిళా, పురుష జట్లకు సంబంధించి క్రీడాకారులను ఖరారు చేస్తూ భారత్ ఖోఖో సమాఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వీటికి సంబంధించి ఖోఖో సమాఖ్య మహిళ, పురుష జట్ల వివరాలను ప్రకటించింది. ఖోఖో భారత్ మహిళా జట్టుకు ప్రియాంక ఇంగ్లే కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, పురుషుల జట్టుకు ప్రతీక వాయకర్ నాయకత్వం వహించనున్నాడు. ప్రియాంక బృందానికి సుమిత్ భాటియా, ప్రతీక్ జట్టుకు అశ్వని కుమార్ ప్రధాన కోచ్‌లుగా మార్గదర్శనం చేస్తారు. కాగా ప్రపంచ కప్‌లో పాల్గొనే భారత పురుషుల జట్టులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోతిరెడ్డిశివారెడ్డికి అవకాశం లభించింది. ప్రకాశం జిల్లా ఈదర గ్రామానికిచెందిన 26 ఏళ్ల శివారెడ్డి అల్టిమేట్ ఖోఖో లీగ్‌లో ముంబై ఖిలాడీస్, గుజరాత్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇక ఖోఖో ప్రపంచ కప్ మ్యాచ్‌లను ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో, గ్రేటర్ నోయిడా స్టేడియంలో ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.